తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ : fb.com/vaartha Digital
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
16-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 315 పేజీలు: 10+4 వెల: 6.50




సోమవారం కన్హా తపోవనాన్ని సందర్శించిన ఎపి సిఎం చంద్రబాబు

# భూలోకంలో స్వర్గధామం.. కన్హా తపోవనం

## ఆరోగ్యం, విద్య ,పోటీ ప్రపంచం వైపు మళ్లించే వేదిక

## కన్హాశాంతి వనాన్ని సందర్శించిన ఎపి సిఎం చంద్రబాబు

**నందిగామ, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** భూలోకంలో స్వర్గధామం కన్హ తపోవనమని, యువతీ యువకులలో పోటీ తత్వాన్ని పెంపొందించడమే కాకుండా.. గొప్ప నాయకులను తయారు చేసే ఔషధమని,పోటీ ప్రపంచం వైపు మార్గ నిర్దేశం చేస్తున్న కణః శాంతివనం అధ్యక్షులు దాజీ సేవలు అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. సోమవారం నందిగామ మండలం కణహ శాంతివనం సందర్శించారు. కన్హ శాంతి వనంలోని హార్ట్ ఫుల్ నెస్ సంస్థ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై హార్ట్ ఫుల్ నేస్ గ్లోబల్ అధ్యక్షుడు పద్మ భూషణ్ అవార్డు గ్రహీత కమలేష్ డి పటేల్ తో సమావేశమయ్యారు. శాంతి వనంలో ఉన్న ఇంటర్నేషనల్ పాఠశాల, గోపీచంద్ బ్యాడ్మింటన్ క్రీడా మైదానాన్ని, బయోచార్ కేంద్రాన్ని, రైన్ ప్రాజెక్ట్ ప్రాజెక్ట్, తపోవనంలో ఉద్యానవనంలో సుమారు 5 గంటల పాటు గడిపారు. ధ్యాన కేంద్రం ద్వార మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆరోగ్యం, పర్యావరణ సంరక్షణ అద్భుతం అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం దేశానికి తలమానికమన్నారు.

# గ్రూప్-1 నోటిఫికేషన్!

>> సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. అయితే జనవరి చివరి వారం లో ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఎన్నికలు నిర్వహిస్తే గ్రూప్-1 నోటిఫికేషన్ జారీకి ఆటంకాలు ఎదురవుతాయా? లేకపోతే సాధారణంగా నిరంతరా యంగా జరిగే ప్రక్రియ కాబట్టి యధావిధిగా కొనసాగుతుందా? అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ కంటే ముందే టిజిపిఎస్‌సి గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేస్తే ప్రక్రియ సాఫీగా సాగుతుందని నిపుణులు చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మరోసారి గ్రూప్-1 నోటిఫికేషన్ ఇవ్వడానికి సిద్ధమవుతున్న తరుణంలో రాష్ట్రంలోని నిరుద్యోగుల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో గ్రూప్-1, 2, 4 నియామకాలు పూర్తికాగా.. గ్రూప్-3 నియామకాల ప్రక్రియ కొనసాగుతోంది. ఇప్పటికే గ్రూప్-3కి ఎంపికైన అభ్యర్థులకు సబ్బంధించిన సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి కాగా.. వారికి మెడికల్ టెస్టులు కూడా ముగించింది. త్వరలోనే వారి నియామకా లను పూర్తి చేయనున్నారు.

# ఇక పూర్తిగా సైలెన్స్

>> రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్‌లో కాంగ్రెస్ దుమ్మురేపింది. మొత్తం 4,333 స్థానాల్లో సగాని కంటే ఎక్కువ గెలిచి ఆధిక్యాన్ని చాటారు. సిద్దిపేట, కుమురం భీం, జనగామ, నిర్మల్ జిల్లాల మినహా మిగిలిన అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ బలపరిచిన వారే మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నారు. తొలి విడత మాదిరిగానే రెండో విడతలోనూ ప్రతిపక్ష బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచింది. బీజేపీ మద్దతుదారులకు నిర్మల్ జిల్లాలో మెజారిటీ స్థానాలు వచ్చాయి. ఇదిలా ఉండగా ఇప్పటి వరకు రెండు విడతల్లో రాష్ట్ర వ్యాప్తంగా 8,566 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. మొత్తం ఈ రెండు విడతల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ ఆధిక్యంతో ముందంజలో ఉంది, ఈమేరకు 5275 సర్పంచ్ స్థానాలలో కాంగ్రెస్ మద్దతు కూడిన అభ్యర్థులు గెలిచారు. ఈ మేరకు కాంగ్రెస్‌కు 61.58శాతం ఓట్లు వచ్చాయి. రెండు విడతల ఎన్నికలల్లో బిఆర్ఎస్ రెండో స్థానంలో ఉంది. 2,330 సర్పంచ్ స్థానాల్లో బిఆర్ఎస్ మద్దతు ఇచ్చిన అభ్యర్థులు గెలిచారు. ఈ మేరకు బిఆర్ఎస్‌కు 27.20 శాతం ఓట్లు వచ్చాయి. గెలిచాయి. మొత్తం రెండు విడతల ఎన్నికల్లో బిజెపి మూడో స్థానంలో నిలిచింది. 453 సర్పంచ్ స్థానాలను గెలుచుకుంది. ఈ మేరకు బిజెపికి 5.29శాతం ఓట్లు వచ్చాయి. రెండు విడతల ఎన్నికలల్లో స్వతంత్రులు, కమ్యూనిస్టులు,ఇతరులు 483 సర్పంచ్ స్థానాల్లో గెలిచారు. వారికి మొత్తం 5.64శాతం ఓట్లు లభించాయి.

# రిపబ్లిక్‌డేకు ఇద్దరు అతిథులు

>> నిదర్శనంగా భారత్ ఈనిర్ణయం తీసుకుంది.ఐరోపాకూటమితో స్వేఛ్ఛాయుత వాణిజ్య ఒప్పందం సంప్రదింపులు జరుగుతున్నవేళ వీరి రాక మరింతప్రాధాన్యతను సంతరించుకుంది. భారత్ ఐరోపాలమధ్య ధృఢమైన ఆర్థిక, వ్యూహాత్మక మైత్రీబంధం, భాగసామ్యం కొనసాగుతున్నాయని బాహ్యప్రపంచానికి తేటతెల్లంచేసేందుకే వీరిరువురినీ గణతంత్ర వేడుకల విశిష్ట అతిథులుగా ఆహ్వానించాలని నిర్ణయించారు. కాగా ఈఏడాది గణతంత్ర దినోత్సవ వేడుకల విశిష్ట అతిథిగా ఇండోనేసియా అధనయక్షుడు ప్రోబోవో సుబియాంటో హాజరయిన సంగతి తెలిసిందే.ఐరోపా కూటమితో భారత్ స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందంకోసం ఇటీవలే చర్చలు వేగవంతం అయ్యాయి. ఈయూ ట్రేడ్‌కమిషనర్ మారోస్ సెఫ్కోవిక్ ఈనెల రెండోవారంలోనే భారత్‌లోపర్యటించనున్నారు. ఐరోపాలోని చౌకబారు వ్యవసాయ సంబంధిత ఉత్పత్తులు భారత్‌లోకి వస్తే స్వదేశీ ఉత్పత్తులకు విఘాతం కలుగుతుందని అంచనావేస్తోంది. ఈకారణంగానే కొంతమేర చర్చల్లో జాప్యం జరిగింది. అయితే ఇపుడు మళ్లీ వేగం పుంజుకున్నాయి. డెయిరీ ఉత్పత్తులు, ఆటోమొబైల్ రంగానికి సంబంధించి కార్బన్ ట్యాక్స్ వంటివి కొన్ని అడ్డంకులుగా మారుతున్నాయి. ఇపుడు వీరిద్దరు విశిష్ట అతిథులుగా హాజరయితే స్వేఛ్ఛా వాణిజ్య ఒప్పందం మరింత వేగంగా ఖరారవుతుందని ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు. ప్రతిఏటా నిర్వహించే గణతంత్ర వేడుకలకు విశిష్ట అతిథులుగా విభిన్న దేశాధినేతలను ఆహ్వానించడం సాంప్రదాయంగా వస్తోంది. 2018లో అయితే ఆగ్నేయాసియా దేశాధినేతలందరినీ ముఖ్య అతిథులుగా భారత్ ఆహ్వానించింది.

# పరిమితి ఇక వద్దు

>> పార్టీ అండగా నిలబడిందని, కానీ కాంగ్రెస్ చిత్తశుద్ధితో ప్రయత్నించకుండా వ్యవహరిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షంతో ఢిల్లీకి వచ్చి ప్రధానిని కలవాలని డిమాండ్ చేసి కలవడం లేదన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ బిసి బిల్లు పై పార్లమెంట్లో కొట్లాడుతున్న బిజెపి స్పందించడం లేదఅన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంతరావు మాట్లాడుతూ బీసీ ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నప్పటికీ బీసీలకు న్యాయం జరగకపోవడం దురదృష్టకరమన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని గల్లీ నుండి ఢిల్లీ వరకు ఉధృతం చేస్తున్నామని, అయినప్పటికీ బిజెపి, కాంగ్రెస్ పార్టీలు స్పందించకుండా బీసీలకు అన్యాయం చేస్తున్నాయని మండిపడానడరు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల సందర్భంగా ఇప్పటికీ రెండుసార్లు రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన చేపట్టిన అఖిలపక్షంతో ఎందుకు ప్రధాని కలవడం లేదని ప్రశ్నించారు. బిజెపి బీసీలకు బద్ధ శత్రువుగా మారిందని, నాటి మండల్ నుండి నేటి బీసీ రిజర్వేషన్ల వరకు బీసీలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయని బిజెపిని, ఒత్తిడి పెంచనీ కాంగ్రెస్ పార్టీ లను బీసీలు విశ్వసించరని వారికి తగిన బుద్ధి చెబుతామని జాజుల హెచ్చరించారు. ఈ మహా ధర్నాను బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ సమన్వయం చేయగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, మహిళా సంఘం అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, పెరిక సురేష్,ప్రొఫెసర్ సంఘని మల్లేశ్వర్, కే వీరస్వామి, పిట్ల శ్రీధర్, కౌల జగన్నాథం, నాగ మల్లేశ్వరరావు, నందగోపాల్, జాజుల లింగం గౌడ్, వేముల రామకృష్ణ, మడత వెంకట్ గౌడ్, గూడూరు భాస్కర్, స్వర్ణ, గౌతమి, ఉదయనేత, శివమ్మ, శివకుమార్, సుమన్ , బిక్షం గౌడ్, అశోక్ పాల్గొన్నారు.

## మామ ఓటుతో గెలుపు?

>> సాధించారు. కోడలు సర్పంచ్ బరిలో ఉన్నారని తెలుసుకొని సరిగ్గా ఓటు వేసే సమయానికి ఆమె మామ అమెరికా నుండి ఇంటికి వచ్చాడు. ఆమె మామ అయిన ఇంద్రకరణ్ రెడ్డి 2 నెలల కిందట అమెరికాలో ఉన్న కుమార్తె వద్దకు వెళ్లాడు. కోడలు ఎన్నికల్లో నిలబడిందని, ఎన్నికల్లో పోటీ తీవ్రత ఉందని తెలుసుకొని వెంటనే పోలింగ్ కు 4 రోజుల ముందు ఉటా కొట్టిన ఇంటికి తిరిగి వచ్చాడు. ఆయన వేసిన ఓటు తన కోడలి గెలుపుకు కారణమయ్యింది. గ్రామంలో మొత్తం 426 ఓట్లకు 378 ఓట్లు పోలయ్యాయి. ముత్యాల శ్రీ వేదకు 189 ఓట్లు రాగా... ఆమె ప్రత్యర్థి హర్షస్వాతికి 188 ఓట్లు వచ్చాయి. అమెరికా నుంచి వచ్చి మామ వేసిన ఒక్క ఓటే ఆమె విజయాన్ని నిర్ణయించింది. అయితే అదే కుటుంబం నుండి 1972లో ఒకరు, 2013లో ఒకరు, తాజాగా శ్రీ వేద విజయం సాధించడంతో కుటుంబ సభ్యుల ఆనందం తారాస్థాయికి చేరింది.

## వారం - వర్జ్యం

16-12-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
ద్వాదశి రా.11.57
స్వాతి మ.2.09, మూల కార్తె
వర్జ్యం : రా.8.27-10.16
దు.ఉ.8.43-9.28, 2) రా.10.05-10.50
శుభసమయం : లేదు
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** వచ్చిన ఒక సదవకాశమును సద్వినియోగ పరుచుకోగలిగితే మేలు జరుగుతుంది.మిత్రుల కలయిక.

**వృషభం:** విధుల నిర్వహణలో గానీ, వ్యాపారము లలో గానీ, మంచి మార్పులు చోటుచేసు కుంటాయి. ప్రయాణాలు లాభిస్తాయి.

**మిథునం:** రాజకీయములు, సంఘములు, యూనియన్లు మొదలగు కార్యములకు అనుకూలం.కాంట్రాక్టులు లభిస్తాయి.

**కర్కాటకం :** బంధువులతో కుటుంబ సభ్యులతో కలిసి దేవాలయ సందర్శన చేస్తారు. ఆర్థికంగా మెరుగుపడుతుంది.

**సింహం:**మీరు చేపట్టే కార్యక్రమములకు చిన్న, చిన్న ఆటంకములు, ఎదురు అవుతాయి. వాహనయోగం కలదు.

**కన్య :** మీ అభిప్రాయములను కొన్ని సలహాలను ఉన్నతాధికారులు సైతం పాటించడం మీకు సంతృప్తిని కలిగిస్తుంది.

**తుల :**గతములో మీరు పోగొట్టుకున్న ఉద్యోగమును తిరిగి పొందగలుగుతారు. ఆస్తి విషయంలో ఒప్పందాలు కుదురుతాయి.

**వృశ్చికం:**మీ అధికార పరిధి, ఆర్థిక స్థితిగతులు మంచి ఫలితములనిస్తాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** చిన్ననాటి స్నేహితులను, తండ్రి సమకాలికులను కలుసుకోనుట జరుగు తుంది.స్వల్ప ధనలాభం పొందుతారు.

**మకరం:**అవకాశము ఉండీ సమాచారము అందని లోపమువలన ఆత్మీయులకు సాయపడలేనందుకు విచారిస్తారు.

**కుంభం:** సహోదర వర్గముతో ఏకత్వమును సాధించు యత్నములు ఓ దశకు చేరుకుంటాయి. రాజకీయరంగాలలోని వారికి విదేశీ పర్యటనలు.

**మీనం :** ముఖ్యమైన కార్యక్రమముల చర్చలు, అమలు చేయు పనులు వాయిదా పడతాయి. సోదరుల కలయిక.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


సోమవారం అమ్మాన్‌లో ప్రధాని మోడీకి ఘన స్వాగతం పలుకుతున్న దశ్యం

# బంధం పటిష్టం

>> మోడీకి సాదరస్వాగతం పలికారు. భారత్‌జోర్డాన్‌ల మధ్య దౌత్యసంబంధాలు 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న తరుణంలో ప్రధానిమోడీపర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. 75 వసంతాల రెండుదేశాల దౌత్య బంధం మరింత బలపడుతుందని, వ్యూహాత్మక భాగస్వామ్యంతోపాటు ఇరుదేశాలమధ్య వాణిజ్యం మరింత పెరుగుతుందనే తాను విశ్వసిస్తున్నట్లు ప్రధాని ఈసందర్భంగాపేర్కొన్నారు. జోర్డాన్‌రాజు కింగ్ అబ్దుల్లా ఇబిన్ అల్‌హుస్సేన్ ఆహ్వానంమేరకు జోర్డాన్‌లో పర్యటిస్తున్న ప్రధానిమోడీ సోమవారం జోర్డాన్ రాజును కూడా మర్యాదపూర్వకంగా కలిసారు. భారతీయ సంతతికి చెందిన కుటుంబాలు ప్రధానికి ఘనస్వాగతం పలికారు. ప్రధాని బసచేసిన హోటల్‌వద్దకు చేరిన వీరంతా భారత పతాకాలను చేతబట్టి మోడీ మోడీ అంటూ నినాదాలు చేసారు. భారత్‌మాతాకీ జై అంటూ హోటల్‌పరిసరాల్లో ప్రవాసభారతీయుల నినాదాలు మిన్నంటాయి. భారత్‌జోర్డాన్‌లమధ్య దౌత్యసాంస్కృతిక సంబంధాలను బలపడటానికి ప్రవాసభారతీయులే మూలం అని జోర్డాన్ పర్యటనలో వారు చూపించిన అభిమానం మరువలేనిదని ప్రధాని సోషల్‌మీడియాలోపోస్టుచేసారు. భారత్‌జోర్డాన్ సంబందాలను మరింత ముందుకు తీసుకెళ్లడంలో ప్రవాసభారతీయులు కూడా కీలకభూమిక పోషిస్తారన్నారు. రెండుదేశాలమధ్య నెలకొన్న ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని జాఫర్ హాసన్; దేశ రాజు కింగ్ అబ్దుల్లా2 ఇబిన్ అల్‌హుస్సేనీలతో కూడా చర్చలు జరిపి సమీక్షిస్తారు. ప్రవాసభారతీయ కుటుంబాలనుద్దేశించి కూడా మాట్లాడతారు. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రాంతం పేట్రాను కూడా ప్రధాని సందర్శిచారు.జోర్డాన్ పర్యటన ముగించుకున్న తర్వాత ఇథియోపియా, ఆ తర్వాత ఒమన్ దేశాలను కూడా పర్యటించే మోడీ తన పర్యటనలో మధ్యప్రాచ్యం, ఆఫ్రికా కూటమి దేశాలతో భారత్ దౌత్య,ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా ఉంటాయని విదేశాంగశాఖప్రకటించింది. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక బంధం అనేది 1947 నుంచే కొనసాగుతోంది.

పూర్తిస్థాయిలో సంబంధాలుమాత్రం 1950 నుంచి కొనసాగుతున్నాయి. మొట్టమొదటి పరస్పర సహకార ఒప్పందం 1947లోనే రెండుదేశాలమధ్య జరిగింది. 2018లో జోర్డాన్‌రాజు కింగ్ అబ్దుల్లా భారత్‌లోపర్యటించారు. 2015లో రాష్ట్రపతిహోదాలో ప్రణబ్‌ముఖర్జీ జోర్డాన్‌లోపర్యటించారు. 2018లో కూడా ప్రధానిమోడీ ఒకపర్యాయం ప్రకటించారు. తర్వాత 2020లో జాతీయభద్రతా సలహాదారు అజిత్‌దోవల్ కూడా పర్యటనకువెళ్లారు. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2.875 బిలియన్ డాలర్లుగా ఉంది. భారత్ జోర్డాన్‌కు అతిపెద్ద వాణిజ్యభాగస్వామిగా నిలుస్తోంది. భారత్ ఎగుమతులు ఈ దేశానికి 1.465 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇఫ్కో జోర్డాన్ ఫాస్ఫేట్‌మైన్స్ కంపెనీ ప్రాజెక్టు జాయింట్ వెంచర్‌లో నడుస్తోంది. ఇండోజోర్డాన్ కెమికల్‌కంపెనీ, ట్రేడ్ సంస్థాగత యంత్రాంగాలు కూడా రెండుదేశాలు పరస్పరం గౌరవించుకుంటున్నాయి.

# అంగుళం నేల పోనివ్వం

>> కాకపోవడంతో షాపు యజమానుల నుంచి హౌసింగ్ బోర్డుకు కోట్లాది రూపాయిలు రావలసి ఉందని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.దీనిపై మంత్రిగారు స్పందిస్తూ ప్రస్తుతం షాపులు నిర్వహిస్తున్నవారు ఆ షాపులను కొనుగోలు చేయడానికి ముందుకువస్తే మార్కెట్ ధర ప్రకారం విక్రయించడానికి అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. అలాగే షాపు నిర్వహణకు అనువుగా లేకపోతే ఆ స్థలాన్ని వేలంలో విక్రయించాలని సూచించారు. కోర్టు కేసులలో ఉన్న భూములు హౌసింగ్ బోర్డుకు చెందేలా పటిష్టమైన వాదన వినిపించేలా ప్రత్యేకంగా అడ్వకేట్‌ను నియమించుకోవాలని సూచించారు. హౌసింగ్ బోర్డు గతంలో కేటాయించిన ఇండ్లకు పక్కనే ఉన్న వంద గజాల లోపు స్థలాలను ఆ ఇంటి యజమానికి ఆసక్తి ఉంటే విక్రయించాలని అలాగే గతంలో ఇంటి కోసం హౌసింగ్ బోర్డు కేటాయించిన స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోనివారికి ఇప్పుడు రిజిస్ట్రేషన్ అవకాశం కల్పించాలని, పక్కనే ఉన్న వంద గజాల లోపు స్థలాన్ని కూడా కొనుగోలు చేసుకుంటే మొత్తం స్థలానికి రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం కల్పించాలని సూచించారు. మార్కెట్ ధర, సబ్ రిజిస్ట్రార్ మార్కెట్ కార్డు విలువ వంద గజాల లోపు స్థలాల వివరాలు, రిజిస్ట్రేషన్ కాని ప్లాట్ల వివరాలు, రిజిస్ట్రేషన్ చేసుకొని పక్కనే ఉన్న వంద గజాలలోపు స్థలాన్ని అడుగుతున్నవారి వివరాలు తదితర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక తయారుచేయాలని అధికారులకు సూచించారు. వీటన్నింటిపై క్యాబినెట్‌లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటా మన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్‌బోర్డు ఎండీ విపిగౌతమ్, సీఈ వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పహల్గాం దాడికేసు: ఎన్ఐఎ ఛార్జిషీట్

>> హ్యాండ్లర్‌పేరును కూడా ప్రస్తావించింది. ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదులు ఫైజల్ జాట్, అలియాస్ సులేమాన్‌షా, హబీబహ తాహిర్ అలియాస్ జిబ్రాన్ హంజా ఆఫ్ఘనీలు ఆపరేషన్ మహాదేవ్‌లో హతమైనట్లు తెలిపింది. ఉగ్రదాడులకు ఆశ్రయం కల్పించిన ఫర్వేజ్ అహ్మద్ బషీర్ అహ్మద్ జోథర్‌లపేర్లను పొందుపరిచింది. సుమారు ఎనిమిదినెలలపాటు సమగ్ర శాస్త్రీయ దర్యాప్తునిర్వహించిన ఎన్ఐఎ ఈ కేసులో పాక్‌ప్రమేయం ఉందని వెల్లడించింది. ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న ఉగ్రవాదులను ఆపరేషన్ మహాదేవ్‌లో అంతంచేసిన సంగతి తెలిసిందే. గుజ్జర్, బక్కర్‌వాల్ సామాజికవర్గాలనుంచి ఉగ్రవాదులకు పక్కా సమాచారం అందుతుండేదని ఈస్థానికులే ఉగ్రవాదులకు తాత్కాలిక ఆశ్రయం కల్పించారని రవాణా సదుపాయం, క్షేత్రస్థాయిలో మార్గనిర్దేశనంచేసినట్లు కోర్టుకు సమర్పించిన అభియోగపత్రంలో వివరించింది.

# దేవుడికి విశ్రాంతి ఇవ్వరా?

>> ఉన్నతస్థాయి ఆలయ నిర్వహణ కమిటీని నియమించింది. బాంకీ బిహారీజీ ఆలయ దర్శనవేళల్లోనే కాకుండా మతపరమైన పూజా విధానాల్లోనూ మార్పులుచేసారని పిటిషనర్ల న్యాయవాది శ్యామ్ దివాన్ న్యాయవాది తన్వి దూబే సుప్రీం ధర్మాసనానికి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న సాంప్రదాయం కొనసాగించాలని, దేవుడికి విశ్రాంతి వేళలు ఉంటాయని కానీ ఆసమయంలోనూ ప్రత్యేక పూజలు కొనసాగిస్తున్నారని వారు ఆరోపించారు. విచారణజరిపిన చీఫ్‌జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేసింది. దేవతలకు విశ్రాంతినివ్వకుండాప్రత్యేక పూజలుచేయాల్సి అవసరం ఏమిటని చీఫ్‌జస్టిస్ దర్మాసనం ప్రశ్నించింది. ఆలయ నియమాలు, సాంప్రదాయాలు, వేళలను కచ్చితంగా పాటించాల్సిందేనని ఆలయ అధికారులను ఆదేశించింది. ఆలయ నిర్వణ కమిటీతో సహా సంబంధిత పార్టీలకు నోటీసులు ఇవ్వాలని దర్యాప్తుకమిటీని సుప్రీం బెంచ్ ఆదేశాలు జారీచేసింది. ఆలయ నిర్వహణ ఖమిటీ యుపి ప్రభుత్వానికి కూడా సుప్రీం నోటీసులు జారీచేసి వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

# ఉపాధి హామీ పథకాన్ని చంపేందుకు కుట్ర

>> దురుద్దేశంతోనే కేంద్రం ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటోందని మంత్రి సీతక్క మండిపడ్డారు. గతంలో వంద శాతం నిధులు వెచ్చిస్తూ పథకాన్ని అమలు చేసిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమన్నారు. ఇలా చేయడంతో రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఇది కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. పథకం పేరులో నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందన్నారు. మొదటి నుంచీ ఈ పథకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే దశలవారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతోందని మంత్రఇ విమర్శించారు. గత ఏడాది రాష్ట్రంలో 12.5 కోట్ల పని దినాలు కల్పించగా, ఈ ఏడాది కేవలం 7.5 కోట్ల పని దినాలకే పరిమితం చేశారని వెల్లడించారు. రాష్ట్రాలకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన న్యాయమైన నిధుల వాటాను కేంద్ర ప్రభుత్వం సెస్‌లు, సర్‌చార్జీల పేరుతో కబళిస్తూ, ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తోందని మంత్రి సీతక్క ఆరోపించారు. ఇదే సమయంలో ఉపాధి హామీ పథకంలోనూ 40 శాతం భారం రాష్ట్రాలపై మోపడం పూర్తిగా అన్యాయమని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ పేదల ఉపాధి హక్కును కాపాడాలంటే కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి నిధులతో, బాధ్యతాయుతంగా కేంద్ర ప్రభుత్వమే అమలు చేయాలని మంత్రి కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ బెదరింపులకు భయపడొద్దు

>> సిరిసిల్ల జిల్లా నుండి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.ప్రతి జిల్లాలో సర్పంచుల కోసం లీగల్ సెల్ ఏర్పాటుసర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బిఆర్ఎస్ మద్దతుదారులు కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. “మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం“ అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా గ్రామాలకు రావాల్సిన ఫైనాన్స్ కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకకేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బిఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెసును కాపాడలేకపోయారని కేటీఆర్ అన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు బెదరకుండా భయపడకుండా ప్రజలు మా పార్టీ నేతలు నిలబడ్డారని..అందుకే అత్యధిక స్థానాల్లో ప్రతిపక్షంలో ఉన్న మా పార్టీని గెలిపించారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల నెలకొన్న తీవ్రమైన అసంతృప్తికి వ్యతిరేకతకు పంచాయతీరాజ్ ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు. పదవి ముఖ్యం కాదు.. పనే ముఖ్యంసర్పంచులు కేవలం పదవులను అలంకారప్రాయంగా కాకుండా, గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కేటీఆర్ సూచించారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో నాలుగవ రోజుకు చేరిన ప్రభాకర్ రావు విచారణ

## చెప్పిన అంశాలే చెబుతుండడం, పొంతనలేని సమాధానాలు ఇస్తుండడంతో లై డిటెక్టర్ టెస్టుకు మొగ్గు చూపుతున్న పోలీసులు

**హైదరాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసు కస్టడీలో వున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభా కర్ రావు విచారణ సోమవారం నాడు నాలుగవ రోజుకు చేరింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం నాడు ప్రభాకర్ రావు ఈ కేసును విచా రిస్తున్న సిట్ అధిపతి జూబ్లీహిల్స్ ఏసిపి వెంకటగిరి ఎదుట లొంగిపోవడం తెలిసిందే. అప్పటి నుంచి ఆయనను సిట్ బృందం విచారిస్తుండడం వి దితమే. నాలుగవ రోజు కూడా ఆయనను ఆరు గంటల పాటు విచారించిన పోలీసులు అనేక అంశాలపై వివరాలు సేకరించారు. అయితే పోలీసుల విచారణకు ప్రభాకర్ రావు పూర్తిగా సహకరించడం లేదని, చెప్పిన విషయాలనే పదే పదే చెబుతున్నారని, పొంతనలేని సమాధానాలు ఇస్తున్నారని తెలిసింది. ఫోన్ ట్యాపింగ్ అంతా చట్ట ప్రకారమే జరిగిందని, అప్పట్లో తన పై అధికారులుగా వున్న వారి ఆదేశాల మేరకే ఇదంతా జరిగిందని, ఈ విషయాలు అందరికి తెలిసిందేనని ప్రభాకర్ రావు చెబుతున్నారని తెలిసింది. అయితే ఫోన్ ట్యాపింగ్‌లో అక్రమాలు జరిగినట్లు లభించిన ఆధారాల ను ఆయన ముందు వుంచినా కూడా దానికి సమాధానాలు చెప్పకుండా డొంక తిరుగుడుగా వివరాలు చెబుతున్నట్లు తెలిసింది. తన కింది అధికా రులకు ఫోన్ ట్యాపింగ్ చేయమన్న మాట వాస్తవమేనని ఒకసారి చెప్పలేదని మరోసారి చెబుతున్నట్లు తెలిసింది. ట్యాపింగ్‌కు సంబంధించి అరెస్టయి న నలుగురు అధికారుల వాంగ్మూలం ముందు వుంచినా కూడా ప్రభాకర్ రావు ఇదంతా కుట్రగా అభివర్ణిస్తున్నట్లు, సర్కారు కావాలని తనను ఇరికించిందని ఆయన వాపోతున్నట్లు తెలిసింది, వచ్చే గురువారం నాడు ప్రభాకర్ రావు కస్టడీ పూర్తవనుంది, అదే రోజున లేదా మరుసటి రోజున ఏడు రోజుల కస్టడీ విచారణకు సంబంధించి పోలీసు అధికారులు సుప్రీం కోర్టుకు నివేదిక అందజేయాల్సి వుంది, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సిట్ బృం దం ప్రభాకర్ రావును పోలీసు కస్టడీలో ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకుండా విచారణ చేస్తున్నా ఆయన నుంచి ఆశించిన స్థాయిలో సహకారం లభించక పోవడంతో లై డిటెక్టర్ పరీక్షలు (సత్య శోధన) నిర్వహించేందుకు పోలీసులు సిద్దమవుతున్నారు. ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు వివరించాలని పోలీసులు భావిస్తున్నట్లు తెలిసింది. ఫోన్ ట్యాపింగ్‌లో ప్రభాకర్ రావు పాత్రపై వున్న ఆధారాలతో పాటు కస్టడీ విచారణలో ఆయన చెప్పిన పొంతనలేని సమాధానాలను సుప్రీం కోర్టుకు నివేదించి ఆ తరువాత సత్య శోధన పరీక్షలకు అనుమతి కోరాలని పోలీసులు భావిస్తున్నట్లు తెలిసింది. ఒకవేళ సత్య శోధన పరీక్షలకు సుప్రీం కోర్టు అనుమతి ఇస్తే ఉమ్మడి ఎపి చరిత్రలో మాజీ ఐజి స్థాయి అధికారి ఒకరు ఈ పరీక్షలు ఎదుర్కొనడం ఇదే మొదటిసారిగా చెప్పాలి. ఇప్పటివరకు ఐజి లేదా మాజీ ఐజి ఆఖరుకు ఐపిఎస్ అధికారులెవరూ ఈ తరహా పరీక్షలను ఎదుర్కొనలేదు.


సోమవారం నాడు బోధ్ గయలోని 2025 కాగ్యు మోన్లామ్ ప్రార్థనల నేపథ్యంలో ముస్తాబైన మహాబోధి ఆలయం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్
: fb.com/vaartha Digital

మీ ఆర్థిక అవసరాల ఆశయసాధన
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
16-12-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 315 పేజీలు: 10+4 వెల: 6.50



## అమ్మాన్‌లో ప్రధాని మోడీకి ఘనస్వాగతం
### జోర్డాన్ రాజు అబ్దుల్లా హుస్సేన్‌తో భేటీ
# బంధం పటిష్టం

**అమ్మాన్, డిసెంబరు 15:** మూడుదేశాల పర్యటనకు బయలుదేరిన ప్రధాని నరేంద్రమోడీకి మొదటిపర్యటన జోర్డాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అపూర్వస్వాగతం లభించింది. అమ్మన్ ఎయిర్‌పోర్టులో జోర్డాన్ ప్రధాని జాఫర్ హసన్ >>2



# దేవుడికి విశ్రాంతి ఇవ్వరా?
### పూజలకు బ్రేక్ లేదా?
### 'సుప్రీం' ప్రశ్న

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ఉత్తరప్రదేశ్‌లోని బృందావన్ ప్రాంతంలో ఉన్న ఒక ఆలయంలోని దర్శన వేళల్లో మార్పుకేసు విచారణలో సుప్రీం కోర్టు సీరియస్ వ్యాఖ్యలుచేసింది. బాంకీ బిహారీజీ ఆలయంలో దర్శన వేళలు, పూజా విధానాల్లో మార్పులను సవాల్‌చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణజరిపిన న్యాయస్థానం భక్తులనుంచి డబ్బులు తీసుకుని ప్రత్యేక పూజలు చేయడంపై చీఫ్‌జస్టిస్ బెంచ్ అసహనం వ్యక్తంచేసింది. ఈ కేసులో దర్యాప్తునకు >>2

## సంక్రాంతి తర్వాత
# గ్రూప్-1 నోటిఫికేషన్!
### 270 పోస్టులకు అవకాశం
### కొనసాగనున్న గ్రూప్-3 నియామకాల ప్రక్రియ




**హైదరాబాద్, ప్రభాతవార్త, డిసెంబరు 15:** తెలంగాణ రాష్ట్రంలో మరోసారి గ్రూప్-1 నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉంది. గతంలో 563 పోస్టులకి గ్రూప్-1 నోటిఫికేషన్ జారీ చేసి ఇప్పటికే నియా మకాల ప్రక్రియను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిజిపిఎస్‌సి) పూర్తి చేసింది. తెలంగాణ రాష్ట్రంలో 2014, జూన్ 2న ఏర్పడిన నాటి నుంచి మొదటిసారిగా గ్రూప్-1 నోటిఫికేషన్‌ను ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైన 10 సంవత్సరాల తరువాత వెలువడింది. 2014 నుంచి 2023 నవంబర్ వరకు అధికారంలో ఉన్న బిఆర్‌ఎస్ గ్రూప్-1 పరీక్షను నిర్వహించ లేదు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం చివరి దశలో గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసినప్పటికీ 2023 డిసెంబర్ 9న అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలోనే గ్రూప్-1 నోటిఫికేషన్‌ను మరోసారి జారీ చేసి, ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలను నిర్వహించి ఫలితాలను విడుదల చేసి.. నియామకాలను పూర్తి చేసింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే సమయంలో ప్రతి ఏడాది ఉద్యోగాల నోటిఫికేషన్‌ను జారీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో.. వచ్చే ఏడాదిలో మరోసారి గ్రూప్-1 నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల నుంచి గ్రూప్-1 ఖాళీల వివరాలను టిజిపిఎస్‌సి తెప్పించుకున్నట్టు తెలిసింది. కొద్దిరోజుల క్రితమే టిజిపిఎస్‌సి కార్యదర్శి వివిధ శాఖ కార్యదర్శులకు లేఖలు రాసి భర్తీ చేయాల్సిన గ్రూప్-1 పోస్టుల వివరాలను ఇవ్వాలని కోరారు. దీంతో ప్రభుత్వం నుంచి టిజిపిఎస్‌సికి గ్రూప్-1 పోస్టుల ఖాళీల వివరాలు అందినట్టు తెలుస్తోంది. వాటిలో సుమారు 270 వరకు గ్రూప్-1 పోస్టులు ఉన్నట్టు తెలిసింది. ఈ పోస్టుల భర్తీకివచ్చే ఏడాది సంక్రాంతి తరువాత గ్రూప్-1 నోటిఫికేషన్‌ను ఇవ్వడానికి టిజిపిఎస్‌సి >>2

# ఇక పూర్తిగా సైలెన్స్



## మూడో విడతకు ముగిసిన ప్రచారం

### రేపు 3752 సర్పంచ్, 28,406 వార్డుల్లో పోలింగ్
### రెండు విడతలలో కాంగ్రెస్‌కు 5,275 సర్పంచ్‌లు, బిఆర్‌ఎస్‌కు 2,329, బిజెపికి 500 మంది గెలుపు




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్15:** తెలంగాణ రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది. డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. తుది విడత ఎలక్షన్ డిసెంబర్ 17న జరగనుంది. ఈ మేరకు మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుం ప్రచారం సోమవారం సాయంత్రం ముగిసింది. ఇన్ని రోజులు గ్రామాల్లో హోరెత్తించిన మైకులు మూగబోయ్యాయి. డిసెంబర్ 17న 182 మండలాల్లో 3752 గ్రామ పంచాయతీలు, 28,406 వార్డుల్లో పోలింగ్ జరగనుంది. తుది విడతలో 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 53 లక్షల 6వేల 401మంది ఓటర్లు తమఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో 26 లక్షల 1861 పురుష ఓటర్లు, 27 లక్షల 4 వేల 394 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలాగే 146 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. తుది విడత పంచాయతీ ఎన్నికల కోసం 36 వేల 483 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి ఎల్లుండి సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. బుధవారం) ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తుది విడత గ్రామ పంచాయతీ పోలింగ్ జరగనుంది. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల కౌంటింగ్ ప్రారంభమై ఫలితాలువెల్లడి కానున్నాయి. గ్రామాలు, 112 వార్డులకు నామినేషన్లు దాఖలు కాలేదు. కాగా, ఆదివారం జరిగిన ఇక >>2

### అమెరికా మామ ఓటుతో
# గెలుపు!
### ఒక్క ఓటు ఆధిక్యంతో గెలిచిన బాగాపూర్ సర్పంచ్


గెలుపొందిన సర్పంచ్ (ఫైల్)

**నిర్మల్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** ఒక్క ఓటు ఎంత విలువైనదో ఎన్నో సందర్భాలలో చూసాము. అలాంటి సందర్భం నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం బాగాపూర్ లో చోటుచేసుకుంది. రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఒక్క ఓటుతో శ్రీ వేద అని అభ్యర్థి విజయం >>2

## పహల్గాం దాడికేసు:
# ఎన్‌ఐఎ ఛార్జిషీట్
### 1597 పేజీల అభియోగపత్రం దాఖలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** పహల్గాం ఉగ్రదాడికేసును దర్యాప్తుచేస్తున్న జాతీయ దర్యాప్తుసంస్థ ఎన్‌ఐఎ ఛార్జిషీటును దాఖలుచేసింది. గత ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంవ్‌ను సందర్శించిన పర్యాటకులపై ముష్కరులు కర్కశంగా జరిపిన కాల్పుల్లో 26మందికిపైగా చనిపోయిన సంగతి తెలిసిందే. ఈకేసులో 1597 పేజీల అభియోగ పత్రాన్ని దాఖలుచేసింది. ఈ దాడి వెనుక పాకిస్థాన్ కుట్ర, నిందితుల పాత్రలు సాక్ష్యాలను ఎన్‌ఐఎ తన అభియోగపత్రంలో వెల్లడించింది. పాక్ లష్కరేతోయిబా అనుబంధ సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ఈ దాడికి కుట్రపన్ని అమలుచేసాయని ఎన్‌ఐఎ వెల్లడించింది.పాక్‌లోని సాజిద్‌జాట్ అనే >>2


సోమవారం రవీంద్రభారతి వద్ద ఆవిష్కరించిన ఎస్‌పి బాలసుబ్రహ్మణ్యం విగ్రహం


## రవీంద్రభారతిలో 'గానగంధర్వు'ని విగ్రహావిష్కరణ
### తెలుగు పాటను సుసంపన్నం చేసిన ఎస్పీ: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు
6

# 50% పరిమితి ఇక వద్దు


సోమవారం ఢిల్లీలో బిసి ధర్నాలో పాల్గొన్న మహేష్, నారాయణ, శ్రీనివాసరెడ్డి తదితరులు

### 40% బిసి రిజర్వేషన్ల బిల్లు కేంద్రం ఆమోదించాలి
### బిసిలను అణచివేయాలని చూస్తే తిరుగుబాటు తథ్యం
### ఢిల్లీ ధర్నాలో అఖిలపక్ష నేతలు

**హైదరాబాద్, ప్రభాతవార్త, డిసెంబరు 15:** రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తేయాలని ఢిల్లీలోజరిగిన బీసీల ధర్నాలో అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తివేసి జనాభా దామాష ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని, లేనిపక్షంలో దేశంలో సామాజిక తిరుగుబాటు తప్పదని అఖిలపక్ష పార్టీల నేతలు బిసి జేఏసీ నేతలు కేంద్రాన్ని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ఇచ్చిన చలో ఢిల్లీ పిలుపు మేరకు సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీల మహాధర్నా నిర్వహించారు. ధర్నాలో టీపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, సిపిఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ టిఆర్‌ఎస్ ఎంపి వద్దిరాజు రవిచంద్ర, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, మాజీ పార్లమెంట్ సభ్యులు వి హనుమంతరావు, రాపోలు ఆనంద భాస్కర్,ఏఐసిసి ప్రధాన కార్యదర్శి కుంతియా, ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు, మహారాష్ట్ర అధ్యక్షులు సచిన్ రాజోలుకర్ హాజరయ్యారు బీసీ రిజర్వేషన్ల పెంపు పై కాంగ్రెస్ వెనుకడుగు వేయదనీ, స్థానిక పరిస్థితుల దృష్ట్యా గ్రామ పంచాయతీల ఎన్నికలు నిర్వహించామే తప్ప, బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ వైదొలగలేదని, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేతో ఇప్పటికే చర్చించామని, త్వరలోనే కేంద్రంపై పోరాడడానికి తమ రాజకీయ కార్యచరణ ప్రకటిస్తామని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా బిజెపి అడుగడుగునా అడ్డుపడుతుందని, రాజ్యాంగబద్ధ సంస్థలను తమ చేతిలో పెట్టుకుని బిసి రిజర్వేషన్లు అమలు కాకుండా కుట్రలు చేస్తుందని విమర్శించారు. తెలంగాణ నుండి ఎన్నికైన ఎనిమిదిమంది బిజెపి ఎంపీలు రాజీనామా చేస్తే కేంద్రం దెబ్బకు దిగి వస్తుందన్నారు. బిఆర్‌ఎస్ నాయకులు, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లు మాట్లాడుతూ.. కామారెడ్డి డిక్లరేషన్ నుండి కాంగ్రెస్ పార్టీరాజకీయ డ్రామాలు ఆడుతుందని, అసెంబ్లీలో బిల్లు పెట్టిన, చట్టం చేసిన బిఆర్‌ఎస్ >>2



## రిపబ్లిక్‌డేకు ఇద్దరు అతిథులు
### ఇయు కమిషన్ చైర్మన్, యూరోపియన్ కౌన్సిల్ చైర్మన్ రాక

**న్యూఢిల్లీ డిసెంబరు 15:** వచ్చే ఏడాది గణతంత్ర వేడుకలకు విశిష్ట అతిథులుగా యూరోపియన్ యూనియన్ ప్రతినిధులను ఎన్డీయే ప్రభుత్వం ఎంపికచేసింది. యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాండర్‌లేయెన్, యూరోపియన్ మండలి అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాలను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. భారత్ గణతంత్ర వేడుకలకు తొలిసారిగా యూరోపియన్ యూనియన్‌కు చెందిన ఇద్దరునేతలు హాజరవుతున్నారు. భారత్ ఐరోపాకూటమి మధ్య బలపడుతున్న వ్యూహాత్మక బంధాలకు >>2

# ఉపాధి హామీ పథకాన్ని చంపేందుకు కుట్ర



### పేదలను శిక్షించడానికే కేంద్రం కొత్త బిల్లు: మంత్రి సీతక్క

**హైదరాబాద్, ప్రభాతవార్త, డిసెంబరు 15:** దేశంలో అమలవుతున్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని చంపే కుట్రకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని రాష్ట్ర పంచాయ తీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క విమర్శించారు. పేదల పొట్టకొట్టేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని.. కేంద్రం తన నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని మంత్రి డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరునే కాకుండా, దాని ఆత్మను, అమలు విధానాన్నీ మార్చేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని మంత్రి విమర్శించారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలనే మహాత్మా గాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా ఉన్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర విధానం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆక్షేపించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్) విబి-జి ఆర్‌ఏఎంగా మార్చే బిల్లును కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన నేపథ్యంలో.. ఆబిల్లును మంత్రి సీతక్క తీవ్రంగా తప్పుబట్టారు. గ్రామీణ పేదలకు జీవనోపాధి భద్రత కల్పించడం, వలసలను తగ్గించడం, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధిని సాధించడం వంటి గొప్ప లక్ష్యాలతో నాటి యూపీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ చారిత్రక పథకాన్ని నిర్వీర్యం చేయాలనే >>2

# అంగుళం నేల పోనివ్వం



### హౌసింగ్ బోర్డు భూముల పరిరక్షణకు చర్యలు
### లీజు భూములు, షాపుల రెగ్యులరైజేషన్‌కు అవకాశం
### ఇంటి పక్కనే ఉన్నవంద గజాల్లోపు స్థలాల విక్రయాలకు గ్రీన్‌సిగ్నల్
### హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్15:** హౌసింగ్ బోర్డు భూములు పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, అంగుళం భూమి కూడా అన్యాక్రాంతం కావడానికి వీల్లేదని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.హౌసింగ్ బోర్డు భూములపై సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. హౌసింగ్ బోర్డు భూముల లీజు, అగ్రిమెంట్లు, కోర్టు కేసులు, అద్దెలు తదతర అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు.ఒకవైపు భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటూనే మరోవైపు లీజు, కమర్షియల్, అద్దెలు,రెగ్యులరైజేషన్ తదితర అంశాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. నిజాం కాలం నుంచి 115 సంస్థలకు హౌసింగ్ బోర్డు భూములను లీజుకు ఇవ్వడం జరిగిందని, ఇందులో ప్రధానంగా ఇనిస్ట్యూషన్స్,రెసిడెన్షియల్, కమర్షియల్, స్కూల్స్, టెంపుల్స్ తదితరాలు ఉన్నాయని, ఏడు స్థలాలకు సంబంధించి కోర్టు కేసులు, అలాగే అద్దెబకాయిలు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు.లీజు అగ్రిమెంట్ పునరుద్దరణ చేసుకోని సంస్థలకు హౌసింగ్ బోర్డు తరపున లేఖలు రాసి వాటి రెగ్యులరైజేషన్‌కు అవకాశం ఇవ్వాలని అధికారులకు సూచించారు.రాష్ట్రంలో హౌసింగ్ బోర్డుకు వివిధ ప్రాంతాల్లో 301 కమర్షియల్ షాపులు ఉండగా 2007లో అప్పటి ప్రభుత్వం ఇచ్చిన అవకాశం మేరకు 14 మంది షాపులు కొనుగోలు చేయగా మిగిలిన 287 షాపులకు గాను 62 షాపులు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయని, హౌసింగ్ బోర్డు నిబంధనల ప్రకారం ప్రతి షాపు యజమాని ప్రతి ఏడాది 10శాతం అద్దెను పెంచుతూ షాపును రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుందని అయితే ఈ నిబంధన అమలు >>2


సోమవారం సిరిసిల్లలో మాట్లాడుతున్న కెటిఆర్

## కాంగ్రెస్ బెదిరింపులకు
# భయపడొద్దు
### న్యాయపరంగా అండగా ఉంటాం: కొత్త సర్పంచ్‌లతో కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బిఆర్‌ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక న్యాయ విభాగాన్ని (లీగల్ సెల్) ఏర్పాటు చేస్తున్నామని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సోమవారం సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న >>2

వార్త

ఒక మంచి పని చేసి ఊరుకో!
దాని బాగోగుల గురించి చర్చించుకోవలసింది
ఇతరులు నీవు కాదు.

-పైథాగరస్

# విశ్వ 'దీపావళి'!


భారతీయుల సంస్కృతి, జీవన విధానంలో వేలాది సంవత్సరాలుగా దీపావళి వెలుగులు నింపుతోంది. తాజాగా అంతర్జాతీయంగా యునెస్కో వారసత్వ సంపద జాబితాలెక్కి మరింత ప్రపంచవ్యాప్త సొబగులందుకుంటోంది. యునెస్కో ఇన్‌టాంజిబుల్ కల్చరల్ హెరిటేజ్ జాబితాలో ఈ పండుగను చేర్చారు. ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో యునెస్కో తన నిర్ణయాన్ని ప్రకటించింది. దీపావళి అనగానే నరకాసుర వధ అనంతరం జనం కేరింతలతో ఆనందమైఉత్సాహంతో ఇంటింటా దీపాలను వెలిగించి చేసుకున్న సంబరం గుర్తొస్తుంది. పురాణ కథలు వింటుంటే అలనాడు త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడు 'దీపావళి'ని జరుపుకున్నట్లు పౌరాణిక కథకులు చెప్తుంటారు. అమావాస్య నాటి చీకట్లను తొలగించుకుని జిలుగువెలుగులు విరజిమ్ముతూ జనాన్నిఆనంద డోలికల్లో ముంచెత్తేదే దీపావళి. ఇప్పటికే భారత్‌కు సంబంధించిన కళా సాంస్కృతిక వారసత్వ సంపదలో 10అంశాలకు యునెస్కో గుర్తింపు లభించింది. కోల్‌కతా దుర్గాపూజ, కుంభమేళా, యోగా, వేదపఠన సంప్రదాయం, గుజరాత్‌లోని గర్బా నృత్యం రామాయణ ఇతిహాసగాథను ప్రస్ఫుటింపచేసే రామ్‌లీలా సంప్రదాయ ప్రదర్శనలతోపాటు 16వ అంశంగా నవ్య దీపావళి స్థానం దక్కించుకుంది. ఈ సంప్రదాయాలన్నీ చిరకాలంభద్రంగా కాపాడుకోవాల్సిందే. తరతరాలకు అందించాల్సిందే. భారతీయత నుంచి విడ దీయలేని, విడదీయరాని పండుగ. భారత్‌లో తొలిసారి జరిగిన యునెస్కో ఇంటాంజిబుల్ కల్చరల్ హెరిటేజ్ సమావేశంలో 80 దేశాలు సమర్పించిన 67 నామినేషన్లను కమిటీ పరిశీలించింది. 'దీపావళి'ని ప్రస్తుతించిన ఈ సందర్భంలో ప్రధాని నరేంద్రమోడీ ఈ పండుగను,దానికి వచ్చిన విశేష గుర్తింపును భారతీయ సంస్కృతి, నైతిక విలువలకు దగ్గర సంబంధమున్న పండుగగా మరింత ప్రతిభావంతంగా జరుపుకునేవారసత్వ సంప్రదాయానికి వచ్చినట్లుగా కొనియాడారు. ఈ విధమైన గుర్తింపుతో ప్రపంచవ్యాప్తంగా ఈ పండుగ మరింత ప్రజాదరణ పెరుగుతుందని అభిలషించారు.కాగా ఈ విషయాన్ని ఈ వేడుకను ప్రపంచానికి బలంగా తెలియచేయడానికి ప్రత్యేక దీపావళి వేడుకలను నిర్వహించడానికి కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది.యునెస్కో గుర్తింపుతో 'దీపావళి' విశ్వవేడుకకు ఆలంబనగా మిరుమెట్లు గొలుపుతోంది. దీపాలు వెలిగించి 'తిమిరం మీద సమరానికి సన్నద్ధమైనట్లు వెలుగులు విరజిమ్మేదే ఈ పండుగ. ఈ పండుగను లక్ష్మీదేవి మన ముంగిట్లోకి నట్లుగా కూడా భావిస్తారు.అందుకే ఆ రోజున ప్రతి ఒక్కరూ ఉదయాన్నే తమ లోగిళ్లను శుభ్రపరుచుకొని రంగవల్లులు, ఫలపుష్పా లతో అలంకరించి దీపాలు వెలిగిస్తారు. మహిమాన్వితమైన లక్ష్మీ పూజ చేసి ఆ దేవతను ఆహ్వానిస్తారు. అలాంటి పండుగలు సంపద వృద్ధికి,వెలుగుల సంవృద్ధికి ప్రతీకలుగా విరాజిల్లుతుంటాయి. ఇంతటి ఆధ్యాత్మిక భావనలతో పాటు లౌకికంగా కూడా ప్రాశస్త్యమున్నఈ పండుగను ఇతర దేశాల్లో ఉన్న మన వాళ్లంతా ఆచరించి తరిస్తారు.ఇప్పుడు ఆ పండుగకు యునెస్కో గుర్తింపుతో విశ్వభావన మొదలౌతుంది. ప్రతి భారతీయుడికి, దీపావళి అనేది లోతైన భావోద్వేగం.ఇది తరతరాలుగా అనుభూతి చెందుతోంది. జీవిస్తోంది. ఆస్వాదిస్తోంది అంటూ దీపావళిని యునెస్కో గుర్తింపుకు స్వీకరించినవేళ కేంద్ర సాంస్కృతిక శాఖమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఎంతో భావోద్వేగంతో ప్రసంగించారు.ఈగుర్తింపు నేపథ్యంలో యునెస్కో పునరుద్ధరణ, శాంతి చెడుపై మంచి విజయం సాధించాలన్న మానసిక భావనను మానవాళి వాంఛను గౌరవిస్తోందని అన్నారు. దీపావళిని యునెస్కో వారసత్వం సంపద జాబితాలో చేర్చినందుకు పాకిస్థాన్ దౌత్యవేత్త షోయాజ్‌స ద్వారా భారత్‌ను అభినందించారు. ఇదే సమ యంలో బంగ్లాదేశ్ ప్రతిపాదన తంగైల్ సంప్రదాయ చీర నేత కళ, అఫ్గానిస్థాన్ నుంచి బెహజాద్ శైలిలో సూక్ష్మ చిత్రలేఖనాన్ని కూడా యునెస్కో జాబితాలో చేర్చారు. పురుషులు ప్రత్యేకించి చేసే అబా బిస్త్ తయారీ కళ. అభ్యాసాలను కూడా యునెస్కో స్వీకరించడం సర్వే సర్వత్రా అందరూ సంతోషించారు.ఇరాక్, జోర్డాన్, కువైట్ దేశాలకు చెందిన కొన్ని సాంస్కృతిక కళాంశాలకు కూడా భారత్‌వేదికగాయునెస్కో తన జాబితాలోకి తీసుకోవడం శోభస్కరమైన కార్యాచరణగా భావించారు.యునెస్కో అంతర ప్రభుత్వ కమిటీసమావేశానికి భారత్ ఆతిధ్యమివ్వడం అదే సభలో యునెస్కో నిర్ణయాలు ప్రకటించడం భారతీయ కళా జగతికి ప్రాణం పోసినట్లయింది. దీపావళిని యునెస్కో మానవజాతి అవ్యక్త సాంస్కృతిక వారసత్వ సంపదగా లిఖించడం సర్వమానవాళికి ప్రతిభావంతమైన శాసనంగా నిలిచింది. ఎంతోమంది వ్యాపారస్తులు కొత్తఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించే ధనలక్ష్మి పూజలకు పక్రమిస్తారు.నూతనవాణిజ్య దస్త్రాలను ప్రారంభిస్తారు. దీపావళి అనగానే మానవ కుటుంబ బంధాలను సామాజిక బంధాలను ఒకే వేదికపై తెచ్చే వేడుకగా భాసిల్లుతుంది. ఒక విధంగా ఆజ్ఞానాంధకారంలో మునిగిన ప్రపంచాన్ని దీపావళి శాసిస్తుందని వెలుగులు నింపుతుందని ఆశిస్తుంటారు. అందుకే టపాసుల వంటి బాణసంచాలతో దేశం యావత్తూ దేదీప్యమానంగా వెలిగిపోతుంటుంది. దీపావళి గుర్తుగా వరుసగా దీపాలను వెలిగిస్తారు.చెడుపై మంచిని సాధించిన విజయానికి గుర్తుగా 'దీపావళిని' జరుపుకుంటారు. 'తమసోమా జ్యోతిర్గమయ' అనేదేవాక్యం ఈ సందర్భంలో ప్రస్తావనార్హం. చీకటిలోంచి నన్ను వెలుగులోకి నడిపించు అనే ప్రగతి శీల దృక్పథాన్ని ప్రతిఫలించేదే దీపావళి.

అతి సామాన్యమైన జీవితం గడపడానికి ఆసక్తి, అధికమైన ఆలోచనా శక్తి గొప్పవారి జీవిత సూత్రాలు.



వి. జాన్సన్

ఒక వ్యక్తి గుణగణాలు పరీక్షించి చూడాలంటే అతనికి అధికారం ఇచ్చి చూడాలి.



అబ్రహాంలింకన్

# యాచక రహిత దేశంగా భారత్?

**పట్టణాలలో మెట్రోనగరాలలో యాచక వృత్తిలో వున్నవారిని గుర్తించి వారికి ఉపాధి,ఉద్యో గ అవకాశాల కల్పనకు దోహదపడే 'స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలలో' శిక్షణ ఇవ్వాలి.యాచక వృత్తిలో వున్న పెద్దలు పనుల్లో ఉండేట్లు యాచక వృత్తిలో వున్న బాలలు బడుల్లో ఉండేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం యాచక వృత్తిలో వున్నవారికి ఉచిత విద్య,వైద్యం అందించాలి. అలాగే బాలలకు విద్యా హక్కుచట్టం వర్తింప చెయ్యాలి. ఇంటర్మీడియేట్ వరకు ఉచిత విద్య, వృత్తి విద్య అందించాలి. వారి సామాజిక, ఆర్థిక సాంస్కృతిక,వికాసానికి దోహద పడే వృత్తి విద్యా కోర్సుల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రభుత్వం అధికారులు మున్సిపాలిటీల పరిధిలో నగరాలలో మెట్రోనగరాల్లో పోలీస్ అధికారులు యాచకులు ఎక్కువగా కేంద్రీకృతమైన ప్రదేశాలను గుర్తించి యాచక వృత్తి నిషేధచట్టాల అమలు, వారి పునరావాసం కోసం 'నోడాల్ అధికారిని' నియమించి యాచకులు బెడదను అరికట్టాలి.**

నేదునూరి కనకయ్య

సమాజంలో ఆడుక్కోవడం (యాచక వృత్తి) సంప్రదాయమైంది. నాటి రాజుల కాలం నుండి నేటి ప్రజాస్వామ్య వ్యవస్థ వరకు కొనసాగుతూనే వుంది. ఆనాడు ధర్మంకోసం ప్రజా రక్షణ కోసం ఉండేది కానీ నేడు యాచక వృత్తివిధానాలు మారాయి. నేటి ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులు ఎన్నికల వేళ డబ్బుల కొరకు'నోట్ దేవో వోట్ లేవో' నినాదంతో యాచక వృత్తి కొత్త రూపురేఖలు మార్చుకుంది.1956లో హైదరాబాద్ నగరం ఎ.పి. రాజధానిగా ఏర్పాటైన రోజుల్లో యాచక వృత్తి ప్రభుత్వం దృష్టికి వచ్చింది. యాచకరహిత నగరంగా ఏర్పడటానికి ప్రభుత్వం యాచకవృత్తి (బిక్షాటన)పై ఆధారపడి జీవిస్తున్న వారిపై సర్వే చేసింది. 1956లో ప్రభుత్వం హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలోయాచక వృత్తిపై ఆధారపడిన వారి సాంఘిక 'సామాజిక ఆర్థిక' ఆరోగ్య స్థితిగతులపై ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ సంస్థ చేత సర్వే చేయించింది.1956లో భిక్షాటన వృత్తిలో వున్న వారిసంఖ్య 5000మంది వుండగా 2016 నాటికి 25000కు పెరిగింది. గత 60ఏళ్ల హైదరాబాద్ జిహెచ్ఎమ్‌సి పరిధిలో యాచకుల సంఖ్యలో పెరుగుదల400 శాతం వుంటే ఇదే సమయంలో హైదరాబాద్ జనాభా వృదిరేటు 500 శాతం నమోదైంది. దాదాపు హైదరాబాద్లో పెరిగిన జనాభాతో సమానంగా భిక్షగాళ్ల(యాచకుల)సంఖ్య పెరిగింది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ సంస్థ చేసిన సర్వేలో పలు ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. వ్యక్తులు భిక్షాటనను వృత్తిగా ఎంపిక చేసుకోవడానికి గల కారణాలలో అంగవైకల్యం 'వృద్ధాప్యం' పేదరికం నిరుద్యోగం బతుకు తెరువు కోసం గ్రామాల నుండి వలస వచ్చిన వారు గ్రామాలలో వడ్డీ వ్యాపారుల ఆర్థిక ఒత్తిడి అప్పుల భాధలు తట్టుకోలేని వారు హైదరాబద్ వచ్చి భిక్షాటన వృత్తిని జీవనోపాధిగా ఎంచుకున్నారని తమ అధ్యయనంలో వెల్లడించింది. 2008లో హైదరాబాద్ కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ వెల్ఫేర్ స్వచ్ఛంధ సంస్థ జరిపిన సర్వే ప్రకారం హైదరాబాద్లో యాచకవృత్తిపై ఆధారపడినవారు 10466వరకు ఉన్నారని వారి వార్షికాదాయం రూ.15కోట్లవరకు ఉంటుందని అంచనా వేసింది. వీరి ఆదాయంలో ఎక్కువ భాగం ఆహారం,నివాసం, తాగుడు 'డ్రగ్స్' సినిమా మొన్నగువాటి మీద ఖర్చు చేస్తున్నారని సంస్థ జరిపిన సర్వేలో తేలింది. యాచకవృత్తిలో(భిక్షాటన వృత్తి) వున్న 82 శాతం సమాజంలోని ఎస్సీ,ఎస్టీ, బిసి వర్గాలకు చెందిన వారేనని స్వచ్ఛంధ సంస్థ జరిపిన సర్వేలో తేలింది.వాస్తవంగా యాచక వృత్తి లోవున్న వారు2 శాతం మాత్రమే మిగతా వారుఇతర వృత్తులు చేసుకునే శక్తి వుండి కూడా బద్ధకించో మాఫియాగా మారో ఈ వృత్తిపై స్థిరపడ్డారని సర్వేలో తేలింది. దేశం గణనీయమైన అభివృద్ధి జరిగిన యాచకవృత్తి ఒక సామాజిక సమస్యగా నిలిచింది. దేశంలో భిక్షాటన పేరు మీద పలు అక్రమ కార్యకలాపాలు చోటుచేసుకుంటున్నాయి. కొందరు అక్రమార్కులు భిక్షాటన చేస్తున్న పిల్లలకు మత్తు మందు ఇచ్చి అక్రమ రవాణా చేస్తున్నారని వారిపై నిషేధిత ఔషధాలు ప్రయోగిస్తున్నారని సామాజిక వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో ఉపాధి అవకాశం లేనివారు పొట్టకూటి కోసం భిక్షాటన చేస్తున్నారు.వర్ధమాన పేద దేశాలతో పాటు అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా యాచకుల సమస్య ఉంది. భిన్న సంస్కృతులు,ఆచారాలు,జీవన విధానాలు, తీవ్ర జీవవైవిధ్యం ఉండే భారత్ లాంటి దేశంలో యాచకులపై కఠిన చర్యలు తీసుకోవడం కుదరని పని. అయితే శారీరకంగా ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలు



లేని వారు భిక్షాటన చేయడాన్ని నేరంగా పరిగణించాలనీ భారత న్యాయస్థానాలు పలుమార్లు స్పష్టం చేశాయి. 1959లో బాంబే భిక్షాటన నిషేధిత చట్టం అమలుకునోచుకోలేదు. దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు,మసీదులు, చర్చిల వద్ద భిక్షగాళ్లు ఎక్కువ సంఖ్యలో ప్రత్యక్షమోతున్నారు. దేశంలో 2011జనాభా లెక్కల ప్రకారం4లక్షల మందికి పైగా యాచకులున్నారు.వీరిలో పురుషులు 2.21లక్షలు, మహిళలు1.91 లక్షలు వున్నారని తేలింది. వెస్ట్ బెంగాల్‌లో 81 వేల మంది భిక్షాటనలో ప్రథమ స్థానంలో ఉన్నారు. ఉత్తరప్రదేశ్,బీహార్ మధ్యప్రదేశ్, రాజస్థాన్ తర్వాత స్థానాల్లో ఉన్నాయి.భిక్షాటన ముసుగులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. పసి పిల్లలను ఎత్తుకువెళ్లి వారిని వికలాంగులను చేసి దేవాలయాలు, మసీదులు, చర్చిల వద్ద ప్రధాన కూడళ్లలో భిక్షాటన చేయిస్తున్న సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చాయి. ట్రాఫిక్ జంక్షన్లలో యాచకుల ద్వారా ఆక్సిడెంట్లు జరిగిన కేసులు కూడా నమోదైనాయి. పట్టణాలలో గంజాయి వర్తకులు భిక్షగాళ్లను ఉపయోగించి వారితో గంజాయిని మార్కెట్లో యధేచ్ఛగా విక్రయిస్తున్నారు. డ్రగ్స్,మాదకద్రవ్యాల అమ్మకందార్లు భిక్షగాళ్లను రక్షణ కవచంగా వాడుకొని వ్యాపారం చేస్తున్నారు. అలాంటి వారిని కట్టడిచేయాలని సుప్రీం కోర్టు ప్రభుత్వానికి సూచించింది. భిక్షాటనలో వున్నవారి సంఖ్యపై సర్వే చేయాలని, వారి పునరావాసానికి తీసుకునే చర్యల మీద అధ్యయనం చెయ్యాలని ప్రభుత్వానికి నిర్దేశించింది. దేశంలో వున్న పురపాలకసంఘాలు భిక్షాటనలో వున్నవారికి నివాసం,ఆహారం, ప్రాణరక్షణ మందులు ఉచితంగా అందించాలని అందుకు అవసరమయ్యే చర్యలు చేపట్టాలని సూచించింది.భిక్షగాళ్ల పునరావాసం సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం "స్మైల్" పేరిట పథకాన్ని ప్రవేశపెట్టింది. రాబోయే ఐదేళ్లలో20 వేల మంది భిక్షగాళ్లను భిక్షాటన వృత్తి నుండి విముక్తి కలిగించి గౌరవ ప్రదమైన జీవితాన్ని గడిపే విధంగా జీవనోపాధి అందించాలని నిర్ణయించింది. 'స్మైల్ పథకంలో హిజ్రాలను చేర్చారు.'హిజ్రాల పట్ల' సమాజంలో వున్న చిన్నచూపు పోగొట్టి వారికి జీవనోపాధి గౌరవ ప్రథమైన జీవితానికి భరోసా,భద్రత కల్పించాలని నిర్ణయించడమైంది.'యాచక వృత్తి' నిషేధిత చట్టాలు అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలేదే అయినప్పటికీ కొన్ని ప్రభుత్వాలు చట్టాల అమలులో ఉదాసీనత 'నిరక్ష్య వైఖరి' అవలంబిస్తున్నాయి. యాచకుల పునరావాసం, సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రాష్ట్రప్రభుత్వాలు వినియోగించకపోవడం లేదా వేరే కార్యక్రమాల కొరకు నిధులను మళ్లిస్తున్నాయి.కర్ణాటక రాష్ట్రప్రభుత్వం బెంగుళూర్‌లో భిక్షగాళ్లు ఎక్కువ వున్న 70 ప్రాంతాలను గుర్తించింది. భిక్షాటన చేస్తున్న101మంది పిల్లలను సంరక్షణ కేంద్రాలకు తరలించింది. బెంగుళూరులో 720 మంది భిక్షాటనలో వున్నట్లు లీగల్ సర్వీసెస్ అథారిటీ గుర్తించింది.భిక్షాటన చేస్తున్న పిల్లల రక్షణ కొరకు1098 టోల్ ఫ్రీనెంబర్ ఏర్పాటు చేసింది. బీహారులో కూడా భిక్షాటన వృత్తి నిర్మూలన చర్యలు చేపడుతున్నారు. అమెరికా మాజీ అధ్యక్షులు ట్రంప్ అతని కూతురు ఇవాంఖ ఢిల్లీకి వచ్చిన సందర్భంగా 'భారత్‌ను యాచక రహిత దేశంగా' చెయ్యాలన్న ప్రతిపాదన వచ్చింది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం' పైలెట్ ప్రాజెక్టుగా' రూ.100 కోట్లతో హైదరాబాద్‌ను ఎంపిక చేసింది.ఈనిధులను సద్వినియోగం చేసుకుంటే యాచకులను భిక్షాటన నుండి తప్పించవచ్చు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనా పథకాలను అమలుచేసి హరిజన,గిరిజన, బిసి,మహిళా మైనార్టీ వర్గాల సంక్షేమానికి యువత సాధికారిత సాధనకు పాటుపడాలి. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం యాచకులు వర్తింప చేసి వారికి ఉపాధి అవకాశాలు కల్పించి పేదరికం నుండి విముక్తి కలిపించాలి. పట్టణాలలో మెట్రోనగరాలలో యాచక వృత్తిలో వున్నవారిని గుర్తించి వారికి ఉపాధి,ఉద్యోగ అవకాశాల కల్పనకు దోహదపడే 'స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాలలో' శిక్షణ ఇవ్వాలి.యాచక వృత్తిలో వున్న పెద్దలు పనుల్లో ఉండేట్లు యాచక వృత్తిలో వున్న బాలలు బడుల్లో ఉండేట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వం యాచక వృత్తిలో వున్నవారికి ఉచిత విద్య,వైద్యం అందించాలి. అలాగే బాలలకు విద్యా హక్కుచట్టం వర్తింప చెయ్యాలి. ఇంటర్మీడియేట్ వరకు ఉచిత విద్య,వృత్తి విద్య అందించాలి.వారి సామాజిక,ఆర్థిక సాంస్కృతిక,వికాసానికి దోహద పడే వృత్తి విద్యా కోర్సులద్వారా ఉపాధి అవకాశాలు కల్పించాలి.ప్రభుత్వం అధికారులు మున్సిపాలిటీల పరిధిలోనగరాలలోమెట్రోనగరాల్లో పోలీస్ అధికారులు యాచకులు ఎక్కువగా కేంద్రీకృతమైన ప్రదేశాలను గుర్తించి యాచక వృత్తి నిషేధచట్టాల అమలు, వారి పునరావాసం కోసం 'నోడాల్అధికారిని' నియమించి యాచకులు బెడదను అరికట్టాలి.యాచకుల కొరకు షెల్టర్లు నెలకొల్పాలి.షెడ్స్‌ల్లో మౌలికసదుపాయాలుకల్పించాలి. యచకులకు గుర్తింపుకార్డులు రేషన్‌కార్డులు ఇవ్వాలి. ●

# రాజకీయ వారసత్వానికి చరమగీతం లేదా?

బుగ్గన మధుసూదనరెడ్డి

రాజకీయ వారసత్వం అనే ఈ అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతం పాడేలా ప్రజలంతాఉద్యమించాలి. ఎందుకంటే తమ వారసులను పెంచి పోషించడంతోనే, వారికి రాజకీయ తర్ఫీదు ఇవ్వడంలోనే కొంతమంది నాయకులకు, పాలకులకు పుణ్య కాలం కాస్త గడిచిపోతుంది. ఇక వీరికి ప్రజలకు సేవ చేయడానికి టైం ఎక్కడిది, తీరిక ఎక్కడి నుంచి వస్తుంది. కాబట్టి ప్రజలు వారసత్వ రాజకీయాలకు అవకాశం ఇవ్వకుండా వాటిని తిప్పి కొట్టాలి.అంటే ఎలక్షన్స్ సందర్భంలో అలా చేసేవారికి ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లో ఓటు వేయరాదు. అలాగే అలా వారసత్వాన్ని బలవంతంగా ప్రజలపై రుద్దాలనుకునే వారిని ప్రజలు ప్రశ్నించాలి, నిలదీయాలి. ఎందుకంటే ఇలా దేశవ్యాప్తంగా వారసత్వ రాజకీయాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లినంత కాలం ప్రజలకు ఒరిగేదేమి ఉండదు. మన నోట్లో మట్టి కొట్టడం తప్ప. అనాదిగా ఇలాంటి అనాగరిక వారసత్వ రాజకీయాల మూలాన ఇప్పటికే భారతదేశం అభివృద్ధికి నోచుకోకుండా సగం భ్రష్టు పట్టి పోయింది. ఉదాహరణకు కేంద్ర ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీయే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం. జవహర్ లాల్ నెహ్రూ మొదలు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వరకు కూడా ఇలాంటి వారసత్వ రాజకీయ మాయాజాలంలో మన భారతవని ఇరుక్కుపోయింది అనేది జగమెరిగిన సత్యం. వాటి నుంచి నేటికీ భారత మాత ప్రజలు బయట పడలేకపోవడం అనేది ఈ ప్రజాస్వామ్యానికి సంబంధించి ఒక పెద్ద బలహీనతగా మారిపోవడం మన ప్రజలు చేసుకున్న ఒక దౌర్భాగ్య స్థితిగా,ఒక దురదృష్టకరమైన పరిణామంగా చెప్పవచ్చు. కాబట్టి ఇప్పటికైనా ప్రజలలో జ్ఞానోదయం కలిగి ఈ రాజకీయ వారసత్వానికి తమ ఓటు ద్వారా చరమగీతం పాడకపోతే మాత్రం మనమంతా ఇంకా,మరింతగా వెసలుబాటుతనానికి గురి అయ్యి ముమ్ముందు భారీమూల్యం చెల్లించాల్సిన దారుణ పరిస్థితి మనకు ఉత్పన్నం అవ్వడం తథ్యం. కాబట్టి ఆలస్యం అమృతం విషం అంటారే ఆ విధంగా ఇప్పటికైనా అశేష ప్రజానీకం ఈ నిద్రాణావస్థ నుంచి మేల్కొని ఈ రాజకీయ వారసత్వానికి పాతర వేసేలా, సమాధి చేసేలా మనం చైతన్యమవ్వాలి. లేకపోతే మన పరిస్థితి చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకున్న చందలా తయారు అవుతుంది అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఏదిఏమైన సుదీర్ఘ కాలంగా భారతదేశాన్ని పట్టి పీడిస్తున్న ఈ రాజకీయ వారసత్వం అనే మహమ్మారిని, రుగ్మతను రూపుమాపకపోతే మాత్రం మన ప్రజానీకానికి ఇక భవిష్యత్ అనేది ఒక శూన్యంగా, ప్రశ్నార్థకంగా మారి పోవడం తథ్యం.ఏమైనా అలాంటి దయనీయ పరిస్థితి మన భారతదేశ ప్రజానీకానికి తలెత్తకుండా ఉండాలంటే మాత్రం యావత్ ప్రజానీకం ఒకే త్రాటిపై నిలిచి ముక్తకంఠంతో ఈ వారసత్వ రాజకీయాల వాసన కూడా తగలకుండా ప్రతిఘటించాలి.అందుకు అందరూ చెయ్యి చెయ్యి కలిపి ఈ వారసత్వ రాజకీయాలను తరిమితరిమి కొట్టి కనీసం నామరూపాలు లేకుండా చూడాల్సిన గురుతర బాధ్యతఅందరి భుజస్కంధాలపై ఎంతైనా వుంది.అప్పుడే మన ముందు తరాల ప్రజలకు ఒక మంచి భవిష్యత్‌ను ఇచ్చిన వారమవుతాము. కాబట్టి మన ప్రజలంతా ఈ రాజకీయ వారసత్వంపై కన్నెర్ర చేసి మరీ మన ఉనికిని కాపాడుకోవాల్సిన మంచి శుభ తరుణం ఇదే! ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి! రాజకీయ వారసత్వం అనే అనాగరిక పోకడకు తక్షణమే చరమగీతం పాడేలా ప్రజలంతా యుద్ధప్రాతిపదికన ఉద్యమించాలి! ●

# సంక్షోభం అంచున రైతులు

బొల్లిముంతసాంబశివరావు

నేడు ఆంధ్రప్రదే రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. సమస్యల వలయంలో కొట్టుకొట్టుమిట్టాడుతున్నారు. పంటలకు సరైన ధరలు లభించకపోవడం, పెట్టుబడికి తగినంత ఆదాయం రాకపోవడం, అప్పుల భారం, మార్కెట్ దోపిడీ, రుతుపవనాల మార్పు, కరువు,వరదలు, తెగుళ్లు, సరైన మౌలికసదుపాయాలు లేకపోవడం వంటి సమస్యలు ఆంధ్రప్రదే రైతులను ముట్టడించి ఉన్నాయి. రైతురోజువారి సంపాదన 27 రూపాయల కన్నా తక్కువ ఉందంటే రైతుల పరిస్థితి ఏమిటో తెలుస్తుంది. పంటల సేద్యపు ఖర్చులు పెరుగుతున్నా, పంటలకు న్యాయమైన ధరలు మాత్రం లభించడం లేదు. కేంద్రప్రభుత్వం ప్రకటిస్తున్న మద్దతు ధరలు రైతాంగ ప్రయోజనాలకు కాకుండా, బడావ్యాపారుల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటున్నాయి. అసలుకేంద్రం ప్రకటించే మద్దతు ధరల నిర్ణయమే రైతాంగ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉంది. సేద్యం ఖర్చు, కుటుంబ శ్రమ, కౌలుఖర్చు, అప్పులకు వడ్డీ తదితరాలు కలిపి పంటఖర్చును నిర్ణయించకుండా, పంటఖర్చు, కుటుంబ శ్రమను మాత్రమే లెక్కించి, దానిపై 50శాతం పెంచి మద్దతుధర ప్రకటించి స్వామినాథన్ సిఫార్సులు అమలు జరిపినట్లు కేంద్రప్రభుత్వం మోసంచేస్తున్నది. ఫలితంగా మద్దతుధర రైతుకు ప్రయోజనంగా ఉండడం లేదు. కేంద్రప్రభుత్వం మద్దతు ధరల ప్రకటన, ధాన్యం కొనుగోళ్ల నుంచి తప్పుకోవడానికి మూడు వ్యవసాయ చట్టాలనుచేసి, రైతాంగ తీవ్ర ప్రతిఘటన వల్ల వాటిని విరమించుకున్నట్లు ప్రకటించినా, దొడ్డిదారిన వాటిని అమలు జరుపుతూనే ఉంది. నేడు కొత్త విత్తన చట్టం ముసాయిదాను ప్రకటించి దాన్ని చట్టంగా మార్చి విత్తనంపై బహుళజాతి సంస్థల ఆధిపత్యాన్ని నెలకొల్పనుంది. వ్యవసాయాన్నిదేశ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పచెప్పే విధానాలు అమలు చేస్తున్నది.అందులో భాగమే పంటలకు న్యాయమైన ధరలు ప్రకటించకపోవడం, వరి క్వింటాల్ వాస్తవ ఉత్పత్తి ఖర్చు 2,090రూపాయలు. స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం 3,135 రూపాయల మద్దతుధర ప్రకటించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరమేలు రకానికి 2,388 రూపాయలు,మిగతా పంటలకు ప్రకటించక మద్దతు ధరలు కూడా ఈవిధంగానే ఉన్నాయి. కేంద్రప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటించి చేతులు దులుపుకుంటున్నది. మద్దతుధరల ప్రకారం పంటల కొనుగోళ్లను పక్కనపెడుతున్నది. కేంద్ర ప్రభుత్వ సంస్థలు కొన్నామంటే, కొన్నామన్న విధంగా వ్యవహరిస్తూ ఉన్నాయి. ఏరాష్ట్రంలోనూ కనీసం మద్దతుధర కూడా పంటలకు లభించడంలేదు.ఆంధ్రప్రదేశ్‌లో ఏపంటకు మద్దతుధర లభించడం లేదు. వరి రైతుల పరిస్థితి దుర్భరంగా మారింది.తుఫాన్, భారీవర్షాలకు పంట దెబ్బతినగా, మిగిలిన పంట అమ్ముకుందామంటే మార్కెట్లో ధర ఒక్కసారిగా పడిపోయింది. తాలు, తేమశాతం, మట్టి వంటి నిబంధనల పేరుతో రైతుకు మద్దతు ధర దక్కడం లేదు.నూర్చిన వెంటనే ధాన్యం కొనుగోలు చేయమని కేంద్ర ప్రభుత్వ సంస్థలు తిరస్కరించడంతో వరిరైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చిన్న,సన్నకారు రైతులు అవసరాల రీత్యానూర్చిన వెంటనే అమ్మడం జరుగుతుంది.వారి అవసరాలను గమనించిన వ్యాపారులు 75బస్తాకుఅదనంగా మరో రెండు కేజీలు తీసుకుని రూ.1450 మాత్రమే ఇస్తున్నారు. ఫలితంగా రైతులు బాగా నష్టపోతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ మనం పండించే వరిని మనమే తినడంలేదని, అలాంటి వరిని ప్రభుత్వం కొనుగోలు చేసి ఏమిచేస్తుందని ప్రశ్నించారు.బియ్యం తినడంవల్ల డయాబెటీస్తో పాటు ఇతరజబ్బులన్నీ వస్తాయని, రాబోయే రోజుల్లో ఎవరూ వరిని తినరని చెప్పారు. రైతులు క్రిమిసంహారక మందులు ఎక్కువ వాడుతున్నారని, వాటి కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడంలేదని, ఈసంవత్సరం 55 లక్షలటన్నులు కొనుగోలు చేశామని, వచ్చే సంవత్సరం కొనుగోలు చేయమని చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన మాటలు చాలా వింతగా ఉన్నాయి. రాష్ట్రప్రజలే కాకుండా,దేశ, విదేశాల్లో కూడా ప్రజలు బియ్యాన్ని ఆహారంగా తీసుకుంటున్నారు. బియ్యం తినకుండా మరి ఏమితినాలో ముఖ్యమంత్రిగారు చెప్పలేదు.బియ్యం ఎవరూ కొనడం లేదనిచెప్పే చంద్రబాబు గారు, రేషన్ బియ్యంతో సహాపెద్దఎత్తున విదేశాలకు బియ్యం ఎగుమతి ఎలా జరుగుతున్నది. అమెరికా తదితర దేశాల నుంచి దేశంలోకి బియ్యం దిగుమతి ఎలా జరుగుతున్నది. బహుళజాతి సంస్థల దోపిడీ ప్రయోజనాల కోసం క్రిమిసంహారక మందులు దిగుమతి చేసుకుంటున్నది కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలేగదా!వాటిని ఎందుకు నియంత్రణ చేయలేకపోతున్నారు. చంద్రబాబు చెప్పే మాటలన్నీ ధాన్యం ఉత్పత్తిని విడనాడి విదేశాల నుంచి దిగుమతి చేసుకునే విధానం మాత్రమే.ఇది కేంద్రప్రభుత్వ విధానంలోభాగమే.గత మూడు సంవత్సరాలుగా పెసరకు మద్దతు ధర లభించడంలేదు.ఎకరాకు దిగుబడి 2నుంచి4క్వింటాళ్లు వస్తుంది. క్వింటాఉత్పత్తి ఖర్చు 5 వేలు. ప్రభుత్వ ప్రకటించిన మద్దతు ధర8,768 రూపాయలు. మద్దతు ధరకు ప్రభుత్వసంస్థలు కొనుగోళ్లు చేయడం లేదు. ప్రైవేట్ వ్యాపారులు 6 వేలకు మించి ధర ఇవ్వడంలేదు. కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునే చర్యలు తీసుకోలేదు.మొక్కజొన్నకు కేంద్రప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర 2,400రూపాయలు. మొక్కజొన్న కొనుగోళ్లను ప్రభుత్వ సంస్థలు చేపట్టకపోవడంవల్ల ప్రైవేట్ వ్యాపారులు 17 వందలకు మించి ధర ఇవ్వకపోవడంవల్ల తీవ్రంగా నష్టపోతున్నారు.కందికి ప్రభుత్వం ప్రకటించిన మద్దతుధర 7,550రూపాయలు.బహిరంగ మార్కెట్లో 6వేలు మాత్రమే క్వింటాల్‌కి లభిస్తున్నది.శనగ,జొన్న,మినుములు,పత్తి,మిరప మొదలైన పంటలకు కూడా మద్దతుధరలు లభించడంలేదు. 2024 సాధారణ ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు పంటలన్నింటికి ధరలు పెంచిచేసి రైతులకు మేలుజరిగేలా చేస్తానని, ధరల స్థిరీకరణ కోసంనిధిని ఏర్పాటు చేస్తానని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిన మాటలు మర్చిపోయారు. ఏపంటరైతుకు ఆశించిన ధర కల్పించలేకపోయారు.ధరల స్థిరీకరణ నిధికి వైసిపిప్రభుత్వం 3వేలకోట్లు కేటాయిస్తే,చంద్రబాబు ప్రభుత్వం 300వందల కోట్లు మాత్రమే కేటాయించారు.దీనిద్వారా పంటలు కొనుగోళ్లు ఎలాసాధ్యం. కేంద్ర,రాష్ట్రప్రభుత్వ రైతాంగవ్యతిరేక విధాలకు వ్యతిరేకిస్తూ, స్వామినాథన్ కమీషన్ సిఫార్సులకు అనుగుణంగా మద్దతు ధరలు ప్రకటించి కేంద్ర, రాష్ట్రప్రభుత్వ సంస్థలే కొనుగోళ్లు చేయాలని,కార్పొరేట్ సంస్థలకు భూములు అప్పగించే విధానాలు విరమించాలని రాష్ట్రరైతాంగం ఉద్యమించాలి. ●

# ప్రజావాక్కు



## ఆదిలాబాద్‌కు పర్యాటక బలం

**ఆధ్యాత్మికతకు**,ప్రకృతి సౌందర్యానికివిడదీయలేని సంబంధం ఉంది. ఆధ్యాత్మిక ప్రశాంతతను కోరుకునే భక్తులకు కొండలపై కొలువైన దేవాలయాలు ప్రత్యేకఆకర్షణగా నిలుస్తున్నాయి.ఆదిలాబాద్ జిల్లాలోని కైలాస్ టేకిడీ శివాలయం, బహరాంపూర్ వెంకటేశ్వర స్వామి ఆలయం ఇటువంటి ఆధ్యాత్మిక కేంద్రాలుగా వెలుగులోకి వస్తున్నాయి. సహజ వనరులతో నిండిన కొండ ప్రాంతాల్లో నెలకొన్న ఈఆలయాలు భక్తులను విశేషంగాఆకర్షిస్తున్నాయి. కైలాస్ టేకిడీ శివాలయం శివభక్తులకు పవిత్ర క్షేత్రంగా పేరుగాంచింది. కొండపైఉన్న ఈఆలయానికి చేరుకునే ప్రయాణం భక్తులకు ఒక ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. రవాణా, చిన్నవ్యాపారాలు, వసతి సదుపాయాలు వంటి రంగాలు అభివృద్ధి చెందుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక చైతన్యం రావడానికి ఇది దోహదపడుతోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టాలి

**సమాజంలో** చిన్నారులు భవిష్యత్తు పౌరులు మాత్రమే కాదు, నేటి బాధ్యతగా కూడా భావించాలి. కానీ ఇటీవల చిన్నారులపై లైంగిక దాడులసంఖ్య ప్రమాదకరంగా పెరుగుతోంది.యునిసెఫ్‌నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 53శాతంబాలికలు లైంగిక వేధింపులకు గురవు తుండగా, వాటిలో90శాతం దాడులు కుటుంబసభ్యులు లేదా పరిచయస్తులచే జరుగుతుండటం మన మానవత్వాన్ని కలవరపెడుతోంది.ఇలాంటి దాడులు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తున్నాయి.బాధితులు భయంతో మౌనంగా ఉంటూ జీవితాంతం ఆ గాయాలతోనే బతకాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.

- కె.ఎల్. రామారావు, హైదరాబాద్

## గురుకులాల్లో ఎలుకలు?

**తెలంగాణ** రాష్ట్రంలో ఉన్న వివిధ గురుకులాల్లో ఎలుకల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి. భోజన శాల, స్టోర్ రూమ్, వంట సామాగ్రి, ఆహార పదార్థాలనుపాడు చేయడం, విద్యార్థులు నిద్రపోతున్నప్పుడు కొరకడం వంటివి ఎక్కువగా జరుగుతున్నాయి. ఆరోగ్య శాఖకు సంబంధించిన అధికారులు ఎలుకల నివారణకు బోన్‌లు, మందులు పిచికారీ వంటి తగిన చర్యలు తీసుకోవాలి.

- రాపాక రవీందర్, జనగాం

## రసాయనాలను నియంత్రించాలి

**ఆధునిక** వ్యవసాయంలో అధికదిగుబడి కోసం రసాయన పురుగుమందుల వాడకం అనివార్యమైంది. అయినప్పటికీ, వీటి అశాస్త్రీయ వినియోగం మానవఆరోగ్యంపై, పర్యావరణంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈ స్థితిలో, వీటి వాడకాన్ని నియంత్రించి,సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం అత్యవసరం.రసాయన శేషాలు పంటలలో నిలిచిపోయి, వాటిని తినే ప్రజల్లో క్యాన్సర్, నాడీ వ్యవస్థ లోపాలు, వంధ్యత్వం వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయి. సరైన రక్షణ లేకుండా మందులు కొట్టే రైతులకు ఊపిరితిత్తులు, చర్మ సంబంధిత రుగ్మతలు వస్తున్నాయని పరిశోధనలు నిరూపించాయి. అంతేకాక, ఈ మందులు పంటలకు మేలు చేసే తేనటీగలు వంటి స్నేహపూర్వక కీటకాలను నాశనం చేసి, పరాగ సంపర్కానికి అడ్డుకట్ట వేస్తున్నాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ముప్పైఐదు పాస్ మార్కులు!

**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రంలో విద్యాశాఖలో విప్లవాత్మకమైన మార్పులు చేస్తూ ఉన్నారు.భారత ప్రధానిగా ముచ్చటగా మూడుసార్లు ఎన్నికైన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు పరీక్ష పై చర్చ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు చదువు చెబుతున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు విధిగా అత్యధిక సంఖ్యలో పాల్గొనమనివిజ్ఞప్తి చేస్తూఉన్నారు. ప్రచారం మాధ్యమాల ద్వారా కోరుతూ ఉన్నారు. మరీ ముఖ్యంగా విద్యాశాఖ అధికారులు విద్యార్థిని విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా చేయమని రిజిస్ట్రేషన్ చేయమని చెబుతూ ఉన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇది జరుగుతూ ఉన్నది.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## భారతదేశ ఆస్తి యువతే

**తెలంగాణ** రాష్ట్రంలో ఈరోజు ప్రజాస్వామ్య పండుగ నడుస్తోంది. ఒకవైపు ఐడియాస్ ఫర్ ఇండియా సంస్థ భారత దేశంలో ప్రజాస్వామ్యం తిరోగమనంలో ఉంది అంటూ అంటున్న వేళా యువత రాజకీయాలను బాగా ప్రభావితం చేస్తున్నారు. మరో వైపు యువతే విధాన నిర్ణయాలు చేసే స్థాయికి చేరుకున్నారు. అయితే అన్నిరాష్ట్రాలలో ఇదేకదా జరిగేది అని మీకు అనుమానం రావొచ్చు. కలాం గారు అన్నట్టు భారత దేశ ఆస్తి ఈ యువతే కాబట్టి ఈ యువత ప్రోత్సహించాలి.

- భారత అవినాష్, జనగామ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# అమెరికాలో భారీగా హెచ్-1బి హెచ్-4 వీసాలు 'రద్దు'!




**వాషింగ్టన్, డిసెంబరు 15:** హెచ్-1బి వీసా దరఖాస్తుదారులపై 'వెట్టింగ్'ను ప్రారంభించిన అమెరికా ప్రభుత్వం మరో బాంబు పేల్చింది. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా భారీ ఎత్తున హెచ్-1బి, హెచ్-4 వీసాలను 'ప్రుడెన్షియల్ రద్దు' చేసింది. ఈ మేరకు వర్కింగ్ వీసాలు రద్దయినట్లు ప్రభావిత వీసాదారులకు కాన్సులేట్ నుంచి ఈ మెయిల్స్ వచ్చినట్లు తెలుస్తోంది. హెచ్-1బి, హెచ్-4 వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించే ప్రక్రియ సోమవారం నుంచి ప్రారంభమైన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. అయితే ఈ ప్రుడెన్షియల్ రద్దు తాత్కాలికమేనని తెలుస్తోంది. ఇది శాశ్వత వీసా తిరస్కరణ కిందకు రాదని ఇమిగ్రేషన్ అటార్నీ ఎమిలీ నాయ్‌మెన్ వెల్లడించారు. 'ఈ తాత్కాలిక వీసా రద్దు వీసాదారుల చట్టబద్ధ నివాస హక్కును ప్రభావితం చేయదు. కానీ, తదుపరి వీసా అపాయింట్‌మెంట్ సమయంలో దీన్ని పరిగణనలోకి తీసుకుని వారి దరఖాస్తులను మరింత క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం ఉంది' అని ఎమిలీ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ఏమిటీ ప్రుడెన్షియల్ రద్దు.. వీసాదారుల చట్టబద్ధ నివాస అర్హతలో ఏదైనా సమస్య ఉందని ప్రభుత్వం అను మానించిన సమయంలో విదేశాంగ శాఖ వివేకవంతంగా వీసా రద్దుపై నిర్ణయం తీసుకుంటుంది. దీన్నే ప్రుడెన్షియల్ వీసా రివోకేషన్‌గా పిలుస్తారు. అయితే, ఇలా తాత్కాలికంగా రద్దు చేసిన ప్పటికీ.. వీసాదారులు తమ గడువు పూర్తయ్యే వరకు అమెరికాలో నివాసం కొనసాగించొచ్చు. అయితే, ఒకసారి అగ్రరాజ్యం నుంచి బయటకు వెళ్తే.. వీసా గడువు ఉన్నప్పటికీ మళ్లీ అమెరికాలోకి ప్రవేశించే అవకాశం ఉండదు.

తాత్కాలిక రద్దు సమయంలో వీసాల స్టాంప్ చెల్లుబాటు కాదు. మొదలైన వెట్టింగ్.. ఇదిలా ఉండగా.. హెచ్-1బి, హెచ్-4 వీసా దరఖాస్తు దారుల ఆన్‌లైన్ ఉనికిని సమీక్షించే వెట్టింగ్ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమైంది. హెచ్-1బి, హెచ్-4, ఎఫ్, ఎం, జె వీసాలకు దరఖాస్తు చేసిన వారంతా వెట్టింగ్‌కు వీలుగా తమ సోషల్ మీడియా సెట్టింగ్‌లను ప్రైవేటు నుంచి పబ్లిక్‌కు మార్చుకోవాల్సి ఉంటుంది. ఈ నిబంధనల వల్ల ఇప్పటికే భారతీయులు సహా అనేకమంది హెచ్- 1బి వీసాల ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయి.

# 'ఓటు చోరీ' పై రగడ

## రాహుల్, ఖర్గే వెంటనే క్షమాపణ చెప్పాలన్న బిజెపి సభ్యులు - పార్లమెంట్ ఉభయ సభలు పలుమార్లు వాయిదా - వాయుకాలుష్యంపై చర్చకు విపక్షాల పట్టు - లోక్‌సభలో రెండు కీలక బిల్లులు



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన ఓట్ చోరీ ర్యాలీలో పార్టీ కార్యకర్తలు ప్రధాని మోడీనుద్దేశించిన చేసిన వ్యాఖ్యలు సోమవారం పార్లమెంట్‌ను కుదిపేశాయి. తక్షణమే రాహుల్‌గాంధీ, మల్లికార్జున ఖర్గే క్షమాపణలు చెప్పాలని బిజెపి సభ్యులు ఉభయ సభల్లో డిమాండ్ చేశారు. సభ్యుల ఆందోళనలు, నిరసనలతో సభా కార్యకలాపాలకు అంతరాయం కల్గించడంతో పలుమార్లు వాయిదా పడ్డాయి. పార్లమెంట్ వెలుపల కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ... ప్రధాని మోడీపై అలాంటి వ్యాఖ్యలు అత్యంత దురదృష్టకరం, విషాదకరమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి వాటికి తావు లేదన్నారు. కార్యకర్తల తప్పుడు చేష్టను కాంగ్రెస్ నేతలు నామమాత్రంగా ఖండించి వదిలేస్తే సరిపోదన్నారు. దీనిపై పార్లమెంటు వేదికగా లోక్‌సభ విపక్ష నేత రాహుల్, కాంగ్రెస్ చీఫ్ ఖర్గే క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు. కాంగ్రెస్ నేతల్లో మానవత్వం మిగిలి ఉంటే, దేశ ప్రజలపై గౌరవం ఉంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా పార్లమెంటు ఉభయసభల్లో క్షమాపణ చెబుతూ ప్రకటన చేయాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సూచించారు. విపక్ష నేతలను రాజకీయ ప్రత్యర్థులుగా చూస్తానే తప్ప, శత్రువులుగా చూడనని ప్రధాని మోడీ నిత్యం చెబుతుంటారని ఆయన గుర్తుచేశారు. "పార్లమెంటులో అన్ని అంశాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నాం. విపక్షాలే చర్చ నుంచి తప్పించుకుంటున్నాయి. ప్రధానిపై తప్పుడు వ్యాఖ్యలు చేస్తే దేశానికి ఎలాంటి ప్రయోజనం ఉండదు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ తన తప్పును గుర్తిం చాలి. లోక్ సభ, రాజ్యసభలకు క్షమాపణ చెప్పాలి" అని కిరణ్ రిజిజు తెలిపారు.

**లోక్‌సభలో కీలక బిల్లులు**

మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజన పథకంగా మార్పు చేసిన కేంద్ర ప్రభుత్వం, తాజాగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దుకు మోడీ ప్రభుత్వం యోచిస్తోంది. అందుకు సంబంధించిన బిల్లు ప్రతులను సోమవారం లోక్ సభ సభ్యులకు అందించింది. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఈ బిల్లు ఉద్దేశం తెలుపుతూ పార్లమెంట్‌లో ఓ ప్రకటన చేశారు. అందులో గత 20 ఏళ్లుగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం వల్ల కోట్లాది మంది పల్లె ప్రజలు ఉపాధి పొందారని తెలిపారు. అయితే సామాజిక భద్రత పథకాల ప్రయోజనాలను మరింత విస్తరించేందుకు, ప్రభుత్వ పథకాలను మంత సంతృప్త స్థాయిలో అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఈ పథకాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. వికసిత్‌భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా, భారతదేశంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేసే దిశగా ఈ కొత్త పథకాన్ని రూపొందించినట్లు బిల్లులో పేర్కొన్నారని సమాచారం. కొత్త బిల్లులో, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబానికి సంవత్సరంలో కనీసం 125 రోజుల పాటు వేతనంతో కూడిన ఉపాధి కల్పించనున్నారు. దీని ద్వారా సుసంపన్న, సుస్థిర గ్రామీణాభివృద్ధిని సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. అలాగే వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్ బిల్లును కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లోక్‌సభలో ప్రవేశ పెట్టారు. విద్యకు సంబంధించి అన్ని వ్యవస్థలను ఒకే గొడుగు కిందకు తేవడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.

**మోడీ సర్కారుపై ప్రియాంక గాంధీ విమర్శలు**

ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయబోతున్నారన్న వార్తలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, వాయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ మండిపడ్డారు. పార్లమెంట్ వెలుపల ఆమె మీడియాతో మాట్లాడుతూ, "ఏదైనా పథకం పేరు మార్చినప్పుడల్లా, కార్యాలయాల్లో, స్టేషనరీలో చాలా మార్పులు చేయాల్సి వస్తుంది. దీని కోసం చాలా డబ్బు ఖర్చు అవుతుంది. ఇంత చేసినప్పటికీ దీని వల్ల కలిగే ప్రయోజనం ఏమిటి? ఎందుకు ఇలా చేస్తున్నారు? ముఖ్యంగా మహాత్మా గాంధీ పేరును ఎందుకు తొలగిస్తున్నారు? మహాత్మా గాంధీ మన దేశంలోనే కాకుండా, ప్రపంచమంతా ఆయనను గొప్ప నాయకుడిగా పరిగణిస్తుంది. అయినప్పటికీ ఆయన పేరును తొలగించడం వెనుక ఉద్దేశం ఏమిటో నాకు నిజంగా అర్థం కావడం లేదు?


# కొలంబియాలో అదుపుతప్పి లోయలో పడిన బస్సు

17 మంది విద్యార్థులు దుర్మరణం.. మరో 20 మందికి తీవ్రగాయాలు



**బొగోటా, డిసెంబరు 15:** స్కూల్ బస్సు అదుపుతప్పి లోయలో పడింది. ఈ ఘటనలో 17 మంది విద్యార్థులు దుర్మరణం పాలయ్యారు. మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉంది. కొలంబియా నైరుతి ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. విద్యార్థులు కొలంబియా తీరంలోని కరేబియన్ బీచ్‌లో తమ గ్రాడ్యుయేషన్‌ను సెలబ్రేట్ చేసుకుని తిరిగి వెళ్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. యాంటియోక్వియా గవర్నర్ ఆండ్రెస్ జులియన్ రెండాన్ ఈ ప్రమాదంపై స్పందించారు. బస్సు కరేబియన్ బీచ్ నుంచి మెడిల్లిన్‌కు వస్తుండగా ప్రమాదానికి గురైందని చెప్పారు. ఒక్కసారిగా బస్సు 40 అడుగుల లోతైన లోయలోకి జారిపోవడంతో భారీ ప్రాణనష్టం జరిగిందని రెండాన్ అన్నారు. మృతుల్లో డ్రైవర్ కూడా ఉన్నారని చెప్పారు. క్షతగాత్రులను మెడిల్లిన్ లీగల్ మెడిసిన్ ఇన్‌స్టిట్యూట్‌కు తరలించినట్లు తెలిపారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు.

# మెస్సీతో సిఎం భార్య ఫోటోపై ఫ్యాన్స్ ఫైర్!




**ముంబయి, డిసెంబరు 15:** ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ భారత పర్యటనలో ఊహించని వివాదం చోటుచేసుకుంది. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ భార్య అమృత ఫడ్నవిస్, మెస్సీతో సెల్ఫీ దిగిన తీరుపై అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ప్రవర్తన అగౌరవంగా ఉందంటూ సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మూడు రోజుల పర్యటన కోసం భారత్‌కు వచ్చిన మెస్సీ ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నాడు. మహారాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ప్రాజెక్ట్ మహాదేవ" అనే ఫుట్‌బాల్ అభివృద్ధి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించాడు. ఈ కార్యక్రమానికి క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, భారత ఫుట్‌బాల్ కెప్టెన్ సునీల్ ఛెత్రీతో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం సందర్భంగా అమృత ఫడ్నవిస్ ప్రవర్తన వివాదాస్పదమైంది. ఆమె పదేపదే మెస్సీతో సెల్ఫీల కోసం ప్రయత్నించడం, చూయింగ్ గమ్ నములుతూ ఫొటోలకు పోజులివ్వడం వంటివి ఒక వీడియోలో రికార్డ్ అయ్యాయి. మెస్సీ పక్కన నిలబడటం కోసం ఫుట్‌బాలర్ రోడ్రిగో డి పాల్‌ను పక్కకు జరగమని ఆమె కోరినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వీడియో వైరల్ కావడంతో మెస్సీ అభిమానులు మండిపడుతున్నారు. అసలు ఆమెకు మైదానంలో ఏం పని అని, ఒక లెజెండరీ ఆటగాడి పట్ల ఇంత అగౌరవంగా ప్రవర్తిస్తారా అని ప్రశ్నిస్తున్నారు. అనంతరం అమృత ఫడ్నవిస్, మెస్సీతో దిగిన ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకోగా ఆపోస్టుపైనా వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# దేశ రాజధానిని కమ్మేసిన దట్టమైన పొగమంచు!

## 300 విమానాలు ఆలస్యం

## ఆలస్యంగానే ప్రధాని మోడీ జోర్డాన్ పయనం



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశ రాజధాని ఢిల్లీని ఈరోజు ఉదయం దట్టమైన పొగమంచు కమ్మేసింది. వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరడంతో నగరం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకర స్థాయికి పడిపోవడంతో దృశ్యమానత తగ్గింది. ఫలితంగా విమాన, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అలాగే ప్రధానిమోడీ జోర్డాన్ పర్యటన విమానం కూడా మంచుకారణంగా ఆలశ్యంగా బయలుదేరింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం, ఇవాళ ఉదయం 6 గంటలకు ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ 456గా నమోదైంది. ఇది ఈ సీజన్‌లోనే రెండో అత్యంత గరిష్ఠ స్థాయి. ఆదివారం ఏక్యూఐ 461గా నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అక్షర్‌ధామ్ వద్ద ఏక్యూఐ 493గా, బారాఖంబా రోడ్డులో 474గా నమోదైంది. కాలుష్యం కారణంగా ఏర్పడిన పొగమంచుతో ఢిల్లీ విమానాశ్రయంలో సుమారు 100 విమాన సర్వీసులు రద్దు కాగా, 300కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# చైనా, టర్కీల అండతో రెచ్చిపోతున్న పాకిస్థాన్


## ఆపరేషన్ సిందూర్ మళ్లీ తప్పేలాలేదు..

## విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ దుశ్యంత్‌సింగ్

**అహ్మదాబాద్, డిసెంబరు 15:** చైనా, టర్కీల అండదండలతో కశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్ పదేపదే రెచ్చగొడుతున్న నేపథ్యంలో, భారత్‌కు ఆపరేషన్ సిందూర్ 2.0 తప్పదనిపిస్తోందని విశ్రాంత లెఫ్టినెంట్ జనరల్ దుశ్యంత్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత సాయుధ దళాలు దీనికి సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం సెంటర్ ఫర్ ల్యాండ్ వార్‌ఫేర్ స్టడీస్ డైరెక్టర్ జనరల్‌గా ఉన్న ఆయన, గుజరాత్‌లోని సౌత్‌వెస్టర్న్ ఎయిర్ కమాండ్ ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని పాకిస్థాన్ నిరంతరం ఉల్లంఘిస్తోందని దుశ్యంత్ సింగ్ మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ ఒక ముగింపు కాదు, యుద్ధ నిర్వహణలో ఒక కొత్త అధ్యాయానికి నాంది. భవిష్యత్తులోనూ శత్రువులతో వివాదాలు తప్పవు. అందుకే, ఆపరేషన్ సిందూర్ 2.0 కోసం మనం ఎంత త్వరగా సిద్ధమైతే అంత మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆనాటి ఆపరేషన్ పాకిస్థాన్ బలహీనతలను బయటపెట్టిందని, 1971 యుద్ధం తర్వాత మన త్రివిధ దళాలు పూర్తి సమన్వయంతో పనిచేయడం అదే తొలిసారని గుర్తుచేశారు. అంతర్జాతీయంగా దేశ వ్యతిరేక ప్రచారాన్ని తిప్పికొట్టడంలో భారత్ వెనుకబడి ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రభుత్వ నెట్‌వర్క్‌లపై సైబర్ దాడులు ఏడు రెట్లు పెరిగాయన్నారు.

# 'నేను చచ్చిపోతున్నా.. నా కుటుంబానికి చెప్పు'

## సిడ్నీ 'హీరో' అహ్మద్



**కాన్‌బెర్రా, డిసెంబరు 15:** ఆస్ట్రేలియాలోని సిడ్నీలో యూదులపై ఉగ్రదాడి యావత్ ప్రపంచాన్ని ఉలిక్కిపాటుకు గురిచేసింది. ఈ భయానక ఘటనలో ఉగ్రవాదులకు ఎదురొడ్డి ఎంతోమంది ప్రాణాలు కాపాడారు 'రియల్ హీరో' అహ్మద్ అల్ అహ్మద్. దాడి సమయంలో ఆయన అన్న మాటలు అందరి హృదయాల్ని కదిలిస్తున్నాయి. ఈ పోరాటంలో తాను చనిపోతానేమోనని, తన కుటుంబానికి చెప్పాలని అహ్మద్ పక్కనున్న వారితో అన్నారు. సిరియా నుంచి వచ్చి.. అహ్మద్ అల్ అహ్మద్ స్వదేశం సిరియా. నిత్యం అంతర్యుద్ధంతో నలిగిపోయే ఆ దేశాన్ని వీడి భవిష్యత్తుపై కలలు కంటూ దశాబ్దం క్రితం ఆస్ట్రేలియాకు వలస వచ్చారు. కుటుంబంతో కలిసి దక్షిణ సిడ్నీలోని సదర్లాండ్ షైర్‌లో కొత్త జీవితాన్ని ప్రారంభించారు. ఈయనకు ఇద్దరు చిన్నపిల్లలు. స్థానికంగా ఓ పండ్ల దుకాణం పెట్టి కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఉగ్రదాడి జరిగిన ఆదివారం ఉదయం అహ్మద్ బోండి బీచ్‌లో తన బంధువు జోజీ అల్కాంజ్‌తో కలిసి కాఫీ షాప్‌లో ఉన్నారు. ఒక్కసారిగా కాల్పుల శబ్దాలు వినిపించగానే వీరిద్దరూ భయపడిపోయారు. కాసేపటికి అహ్మద్ తేరుకున్నారు. ఉగ్రవాదులను చూడగానే వారిని ఎలాగైనా అడ్డుకోవాలనుకున్నారు. ఈ క్రమంలోనే తన ప్రాణాలు పోతాయని తెలిసినా ఆయన వెనకడుగు వేయలేదు. 'నేను చనిపోబోతున్నా.. నా కుటుంబాన్ని చూసుకో. ఒకవేళ నాకేదైనా జరిగితే ఇతరుల ప్రాణాలను కాపాడే క్రమంలో నేను నేలకొరిగానని నా కుటుంబానికి చెప్పు' అని అహ్మద్ తన బంధువుతో చెప్పారు. ఈ విషయాన్ని అల్కాంజ్ మీడియాకు వివరంచారు. ఈ ఘటన సమయంలో కాల్పులు జరుపుతున్న దుండగుల్లో ఒకడిని అహ్మద్ అడ్డుకున్నాడు. వెనక నుంచి వచ్చి తుపాకీ లాక్కున్నాడు. దీంతో దుండగుడు అక్కడి నుంచి పారిపోయాడు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. ఉగ్రవాదిని అడ్డుకునే సమయంలో అహ్మద్ గాయపడగా.. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ట్రంప్ ప్రశంసలు.. అహ్మద్ సాహసాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసించారు. ఆయన ఎంతో ధైర్యంగా ఉగ్రవాదులకు ఎదురు నిలిచారని, ఆయన చేసిన పనికి గర్వపడుతున్నానని అన్నారు. అహ్మద్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. చేపల వేటకని వచ్చి ఉగ్రదాడి.. సిడ్నీలోని బోండీ బీచ్‌లో ఉత్సవం సమయంలో ఉగ్రవాదులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనలో 16 మంది మరణించారు. కాల్పులు జరిపిన వారు తండ్రీకొడుకులని, వీరిని సాజిద్ అక్రమ్ (50), నవీద్ అక్రమ్ (24)గా పోలీసులు గుర్తించారు. వీరి కుటుంబం పాకిస్థాన్ నుంచి వచ్చి కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాలో నివాసం ఉంటోంది. సాజిద్ స్థానికంగా పండ్ల దుకాణం నడుపుతుండగా.. నవీద్ రెండు నెలల కిందటే ఉద్యోగం కోల్పోయినట్లు తెలిపారు. చేపల వేటకు వెళ్తున్నామని వీరిద్దరూ చెప్పారు.


# రెండేళ్లక్రితం తప్పిపోయిన బెల్జియం యువతి కేసు కీలక క్లూ లభ్యం

**టాస్మేనియా, డిసెంబరు 15:** ఆస్ట్రేలియాలోని టాస్మేనియాలో రెండేళ్ల క్రితం తప్పిపోయిన బెల్జియం యువతి కేసులో కూ దొరికింది. ఆమె మొబైల్ ఫోన్ దొరకడంతో నిలిచిపోయిన గాలింపు చర్యలను పోలీసులు తిరిగి ప్రారంభించారు. సెలిన్ క్రీమర్ అనే బెల్జియం మహిళ జూన్ 2023లో ఫిలాసఫర్ ఫాల్స్ సమీపంలోని అటవీ ప్రాంతంలో అదృశ్యమైంది. అప్పట్లో పోలీసులు ఆమె కారును గుర్తించినా, ఎంత గాలించినా ఆచూకీ మాత్రం లభించలేదు. దీంతో ఆమె స్నేహితులు, కుటుంబ సభ్యులు తాజాగా స్వయంగా గాలింపు చేపట్టారు. బెల్జియం నుంచి వచ్చిన ఆమె స్నేహితులు శనివారం గాలిస్తుండగా, గతంలో అధికారులు వెతికిన ప్రదేశంలోనే సెలిన్ మొబైల్ ఫోన్‌ను కనుగొన్నారు. ఈ విషయాన్ని నిర్ధారించిన పోలీసులు, ఫోన్‌ను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపినట్లు తెలిపారు. చీకటి పడుతుండటంతో సెలిన్ తన కారు వద్దకు త్వరగా వెళ్లేందుకు ఫోన్‌లోని యాప్ సహాయంతో షార్ట్ కట్ మార్గంలో వెళ్లి ఉండొచ్చని భావిస్తున్నాం. ఆ క్రమంలో ఆమె ఫోన్ జారవిడుచుకుని, దట్టమైన అడవిలో దారి తప్పిపోయి ఉండొచ్చంటున్నారు.

# శాశ్వత భద్రత హామీ ఇస్తే నాటో సభ్యత్వం డిమాండ్ వదులుకుంటాం!

## మా భూభాగాలను వదులుకునే ప్రసక్తే లేదు

## శాంతిచర్చల్లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ



**కీవ్, డిసెంబరు 15:** రష్యాతో యుద్ధాన్ని ముగించే దిశగా ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీ కొత్త ప్రతిపాదన చేశారు. పశ్చిమ దేశాలు తమకు స్పష్టమైన భద్రతా హామీలు ఇస్తే, నాటో కూటమిలో చేరాలన్న తమ ప్రయత్నాలను విరమించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన ప్రకటించారు. అయితే, రష్యాకు భూభాగాన్ని అప్పగించాలన్న అమెరికా ఒత్తిడిని మాత్రం తీవ్రంగా వ్యతిరేకించారు. ఆదివారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేక రాయబారులు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్‌లతో జరిపిన చర్చల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా, కొన్ని ఐరోపా దేశాలు నాటో సభ్యత్వానికి అంగీకరించనందున, కనీసం ఆ కూటమి సభ్యులకు లభించే తరహాలో తమకు భద్రతా హామీలు ఆశిస్తున్నామని జెలెన్స్కీ తెలిపారు. భవిష్యత్తులో రష్యా మళ్లీ దాడి చేయకుండా ఈ హామీలు నిరోధిస్తాయని, ఇది తమ వైపు నుంచి ఒక రాజీ సూత్రమని ఆయన పేర్కొన్నారు. ఈ హామీలకు అమెరికా కాంగ్రెస్ చట్టబద్ధమైన మద్దతు ఉండాలని ఆయన తెలిపారు. తూర్పు దొనెట్స్క్ ప్రాంతం నుంచి ఉక్రెయిన్ వైదొలగినట్లు చెప్పారు.

# అణునిఘా పరికరం ఏర్పాటు కాంగ్రెస్ పాపమే!

**బిజెపి సీనియర్‌నేత నిషికాంత్ దూబే**

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** మాజీ ప్రధాన మంత్రులు జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీలు భారత్‌లోని ఒక పర్వతంపై నిఘా పరికరం అమర్చేందుకు అమెరికా కు అనుమతిచ్చారని బీజేపీ సీనియర్ నేత, ఎంపీ నిషికాంత్ దూబే సంచలన ఆరోపణలు చేశారు. ఈ మేరకు సోమవారం ఎక్స్ వేదికగా ఆయన ఒక పోస్టుపెట్టారు. చైనా కార్యకలాపాలపై నిఘా కోసం మన దేశంలో అమెరికాకు చెందిన సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ నేతృత్వంలో కోవర్ట్ ఆపరేషన్ దశలవారీగా జరిగిందని, నెహ్రూ హయాంలో తొలిసారి అణు ఆధారిత నిఘా పరికరాన్ని నందాదేవీ పర్వత శిఖరాన ఉత్తరాఖండ్‌లో అమర్చేందుకు అనుమతించారని దూబే తన పోస్టులో పేర్కొన్నారు. తర్వాత ఇందిరాగాంధీ హయాంలోనూ అందుకు అనుమతి లభించిందని ఆరోపించారు. ఆ తర్వాత అగ్రరాజ్యం నందాదేవి నుంచి తన కార్యకలాపాలను ఉపసంహరించుకుందని దూబే తెలిపారు. పర్యావరణపరంగా సున్నితమైన హిమాలయన్ ప్రాంతంలో ఆ ప్రమాదకర పరికరాన్ని వదిలేసి వెళ్లిపోయిందని పేర్కొన్నారు.

# సంక్షిప్తంగా..

## శబరిమలకు పోటెత్తుతున్న భక్తులు




**పతనంతిట్ట, డిసెంబరు 15:** కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలకు భక్తులు పోటెత్తుతున్నారు. ఈ ఏడాది మండల మకరవిళక్కు వేడుకలు గత నెల 17వ తేదీ నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. దీంతో అయ్యప్ప దర్శనానికి కేరళ, తమిళనాడు సహా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ 25 లక్షల మందికిపైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. గతేడాదితో పోలిస్తే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతేడాది ఈ సమయానికి సుమారు 21 లక్షల మంది భక్తులు అయ్యప్ప ఆలయాన్ని సందర్శించారు. ప్రస్తుత సీజన్‌లో ఆ సంఖ్య 25 లక్షలు దాటినట్లు శబరిమల చీఫ్ పోలీస్ కోఆర్డినేటర్ ఎడీజీపీ ఎస్ శ్రీజిత్ తెలిపారు. డిసెంబర్ చివరినాటికి రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా దర్శనాలు సజావుగా సాగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

## విజయ్ ఈరోడ్ ప్రచారానికి 84 షరతులు

**ఈరోడ్, డిసెంబరు 15:** కరూర్ తొక్కిసలాట తర్వాత ప్రముఖ నటుడు, టీవీకే చీఫ్ విజయ్ మరో ర్యాలీకి సిద్ధమయ్యారు. ఇటీవలే పుదుచ్చేరిలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించిన విజయ్ ఈసారి తమిళనాడు లోని ఈరోడ్‌లో ప్రచార ర్యాలీకి సిద్ధమయ్యారు. ఈ ర్యాలీకి ఈరోడ్ పోలీసులు తాజాగా పర్మిషన్ ఇచ్చారు. ఈనెల 18న ఈరోడ్‌లోని విజయపురిలో విజయ్ తన తదుపరి ఎన్నికల ప్రచార ర్యాలీని నిర్వహిస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ ర్యాలీ జరగనుంది. దాదాపు 16 ఎకరాల ప్రైవేట్ ఆలయానికి సంబంధించిన ల్యాండ్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ ర్యాలీకి పోలీసులు షరతులతో కూడిన అనుమతులు మంజూరు చేశారు. కరూర్ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో శాంతిభద్రతలకు సంబంధించి 84 కండిషన్స్ పెట్టారు. నిర్వాహకులు రూ.50 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలని కోరారు.

## ఐసిఐసిఐ బ్యాంకు రికవరీ ఏజెంట్ సజీవదహనం



**ముంబయి, డిసెంబరు 15:** మహారాష్ట్రలోని లాతూర్ జిల్లాలో అత్యంత దారుణమైన ఘటన వెలుగుచూసింది. ఓ యువకుడిని గోనె సంచిలో కట్టి, కారులో బంధించి నిప్పంటించి సజీవదహనం చేశారు. ఈ ఘటన నిన్న జరుగగా, పోలీసులు దీనిని హత్యగా నిర్ధారించి దర్యాప్తు ప్రారంభించారు. ఆసా తాండకు చెందిన గణేశ్ చవాన్ అనే యువకుడు ఐసీఐసీఐ బ్యాంకులో రికవరీ ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. గుర్తుతెలియని వ్యక్తులు అతడిని ఓ సంచిలో బంధించి, అతని కారులోనే ఉంచి నిప్పంటించారు. గణేశ్ ఫోన్ స్విచాఫ్ వస్తుండటంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు, స్నేహితులు అతని కోసం గాలించారు.

## నటిపై లైంగిక దాడి కేసులో ఆరుగురికి 20యేళ్ల జైలు శిక్ష

**తిరువనంతపురం, డిసెంబరు 15:** మలయాళ చిత్ర పరిశ్రమను కుదిపేసిన ప్రముఖ నటిపై లైంగిక దాడి కేసులో ఎర్నాకుళం సెషన్స్ కోర్టు ఆరుగురిని దోషులుగా నిర్ధారించి, వారికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. ఈ తీర్పుపై బాధిత నటి సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ, 8 ఏళ్ల 9 నెలల 23 రోజుల బాధాకరమైన ప్రయాణంలో ఇప్పుడు ఉపశమనం కలిగిందని పేర్కొన్నారు. ఆమె పోస్టును ప్రముఖ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ షేర్ చేస్తూ, నమస్కారం ఎమోజీతో తన మద్దతు తెలిపారు. ఈ తీర్పుపై నటి మంజు వారియర్ కూడా స్పందిస్తూ, బాధితురాలికి పూర్తి న్యాయం జరగలేదని అభిప్రాయపడ్డారు. "నేరం చేసిన వారికి శిక్ష పడింది. కానీ, ఈ దారుణానికి ప్లాన్ చేసిన అసలు వ్యక్తి స్వేచ్ఛగా తిరుగుతున్నాడు. అది భయంకరమైన విషయం.

## తమిళనాడులో బిజెపి ఆటలు సాగనీయం: సిఎం స్టాలిన్

**చెన్నై,డిసెంబరు 15:** ఇది తమిళనాడు ఇక్కడ బీజేపీ ఎప్పటికీ గెలవలేదు. ఇక్కడ ఆ పార్టీ ఆటలు సాగవు.అహంకారం కలిగిన ఏ పార్టీకి ఇక్కడ అవకాశం లేదు. అలాంటి ఏ రాజకీయ శక్తినైనా మేం ప్రతిఘటిస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత తమ లక్ష్యం తమిళనాడు అని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో స్టాలిన్ పైవిధంగా మాట్లాడారు. తిరువణ్ణామలై జిల్లాలో జరిగిన పార్టీ యూత్ వింగ్ నార్త్ జోన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అమిత్ షా లేదా సంఘ పరివార్ తమిళనాడులో విజయం సాధించలేరని అన్నారు. బీజేపీ తమిళ ప్రజల ఆలోచనను ఎప్పటికీ అర్థం చేసుకోలేదని ఆయన అన్నారు. ప్రేమతో మా వద్దకు వస్తే ఆలింగనం చేసుకుంటామని, అహంకారంతో వస్తే మాత్రం తలవంచే పరిస్థితి లేదని అన్నారు.

# హ్యామ్‌రోడ్లపై లెటర్ ఆఫ్ క్రెడిట్ ఇస్తేనే కాంట్రాక్టర్లు ముందడుగు

## టెండర్ దాఖలు గడువు 29వ తేదీకి పొడిగింపు

## రేపు డి.సిఎం భట్టి, మంత్రి కోమటిరెడ్డి సమావేశం

## విధానపరమైన మార్పులకు ఆర్అండ్‌బి అధికారులు సూచనలు

**హైదరబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** హైబ్రిడ్ యాన్యుటీ మాడల్‌రోడ్ల ప్రాజెక్టు కింద రోడ్ల నిర్మాణం చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ఆసక్తి చూపకపోవడంతో ప్రభుత్వం మల్లాగుల్లాలు పడుతుండగా కాంట్రాక్టర్లు మాత్రం ప్రభుత్వం లెటర్ ఆఫ్ క్రెడిట్‌తోపాటు బ్యాంకు కౌంటర్ గ్యారెంటీ ఇస్తే ఆలోచి ద్దామని భావి స్తున్నారు. ఆర్అండ్‌బి సర్కిల్స్ వారిగా 32 పాకేజిల్లో 5,824కిమి నిడివి కలిగిన 419 రోడ్లకోసం టెండర్లను డిసెంబరు 12 షెడ్యూల్ దాఖలుకు తుదిగడువుతో టెండరు ఆహ్వానించారు. ప్రభుత్వం రోడు నిర్మాణదశలో బిడ్ ప్రాజెక్టు కాస్ట్ 40శాతం మంజూరు చేస్తుంది. కాంట్రాక్టరు మిగితా 60శాతం నిధులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. రోడ్ల నిర్మాణాన్ని ఏకకాలంలో చేపట్టడం వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుందన్న ఉద్దేశంతో కాంట్రాక్టర్లు బ్యాంకుల నుంచి రుణాలు తీసుకొని రహదారులు నిర్మించేలా ఈ విధానాన్ని రూపొందించారు. కాంట్రాక్టరు తీసుకొనే 60శాతం రుణం పేచిగా మారింది. ఈ నిదులకు వడ్డీతో కలిపి 15 సంవత్సరాలు 30 వాయిదాలలో ప్రభుత్వం కాంట్రాక్టరుకు చెల్లిస్తుంది. ప్రభుత్వం వాయిదా పద్ధతిలో చేసే చెల్లింపుల్లో జాప్యం జరిగితే కాంట్రాక్టరు మూడునెలలలోనే ఎన్‌పిఎలో పడిపోయే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం కౌంటర్ గ్యారెంటీ ఇస్తే కొంత మంది కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉంది. కాంట్రాక్టర్ల నెట్వర్త్, వారి రుణాల బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి ముందుకొచ్చే పరిస్థితులు ఉంటాయని కాంట్రాక్టర్లు అంటున్నారు.

15 యేళ్లలో ఏడవ సంవత్సరం రెండ సంవత్సరం మొత్తం మూలధనంలో 2.4శాతం చొప్పున బిటి రోడ్డు మార్పుకు నిర్వహణ కోసం నిధులు ప్రభు త్వం ఇస్తుంది. 2వ సంవత్సరం నుంచి 7వ సంవత్సరం వరకు 0.4 శాతం రోడ్డు నిర్వహణకు నిధులు ప్రభుత్వం కాంట్రాక్టరు ఇస్తుంది. ఎనిమిద సంవత్సరం నుంచి 15వ సంవత్సరం వరకు 0.8శాతం నిధులు నిర్వహణకు కేటాయిస్తారు ఇది కూడా ఆచరణ సాధ్యం కాదని కాంట్రాక్టర్లు భావించడంతో టెండర్లు వేయడానికి దూరంగా ఉన్నారు. ప్రస్తుతం పిఆర్‌లో 17ప్యాకేజిలుగా, ఆర్ అండ్‌బిలో 32 ప్యాకేజిలుగా విభజించడం కూడా కాంట్రాక్టర్లు విముఖత వ్యక్తంచేస్తున్నారు. ప్రతి నియోజక వర్గంకు ఒక ప్యాకేజి ఏర్పాటు చేయాలని వారు కోరుకొంటున్నారు. నాలుగు వరుసల రోడ్లు అంటూ ప్రభుత్వం ఆర్భాట ప్రచారం చేస్తోందని కానీ కేవలం పదుల కిలోమీటర్లలో ఉండటంతో వాటినిర్మాణ ఖర్చులు విపరీతంగా ఉంటాయని వారు కోట్ చేసిన రేట్‌కు పనికి చాలా వ్యత్యాసం ఉంటుందని కాంట్రాక్టర్లు అభిప్రాయ పడుతున్నారు. నాలుగు వరుసల రోడ్లు తొలి విడుతలో మేడ్చల్ శామిర్‌పేట మధ్య 10కిమి దుండిగల్-మేడ్చల్ మధ్య 10కిమి, హయత్‌నగర్ అనాజిపూర్ 15కి.మి, హయత్‌నగర్ తారామతిపేట 10కి.మి విస్తరిస్తున్నారు. భువనగరి- చిట్యాల ఒక్కటే 43కి.మి నిడివితో విస్తరించే అతి పెద్ద నాలుగువరసల రోడ్డని కాంట్రాక్టర్ల అంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం డిపాజిట్లు పార్క్ చేసి సపరేట్ హెడ్ అకౌంట్ పెడితే డిసెంబరు 29 వరకు పొడి గించిన గడువులోగా కొంత మంది కాంట్రాక్టర్లు స్పందించే ఉండొచ్చు. హ్యామ్ విధానంలో రూ.11,399 కోట్ల విలువగల ఆర్ అండ్ బి హ్యామ్ రోడ్ల ప్రాజెక్టుతో పాటు ఇదేవిధానంలో చేపట్టిన పంచాయతీరాజ్‌శాఖ 17ప్యాకేజలతో రూ. 6,293 కోట్లతో చేపట్టిన 7,449 కి.మీ కాంట్రాక్టర్లు టెండర్ దాఖలు చేయక పోవడంతో టెండర్ల గడువును డిసెంబరు 29 వరకు పొడగించడమే కాకుండా డిప్యూటీ సిఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టివిక్రమార్క రంగంలోకి దిగాల్సి వస్తోంది. ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితోపాటు, ఆర్ అండ్ ఉన్నతాధికారులు 17న లేదా 18న సమావేశమై కాంట్రాక్టర్లు ముందుకు రాక పోవడానికి ఉన్న నిబంధనల సరళీకరణపై చర్చించే అవకాశం ఉంది. హ్యామ్ రోడ్లలో విధానపరమైన మార్పులు చేసి కాంట్రాక్టర్లకు అనుకూలంగా కొత్తగా మార్గదర్శకాలు చేపట్టేందుకు చర్చ జరుగుతుందని భావిస్తున్నారు. హ్యామ్ విధానం అనుసరించే స్థాయి కాంట్రాక్టర్లు తెలంగాణలో లేరని అప్పుతీసుకొచ్చి రోడ్లు వేయలేమని కాంట్రాక్టర్లు చేతులు ఎత్తేస్తున్నారు. ప్రభుత్వం కౌంటర్ గ్యారెంటీ ఇస్తేనే రాష్ట్రంలో గ్రామ పంచాయతీల నుంచి మండలాలకు మట్టి రోడ్లను బీటీ రోడ్లుగా, మండలాల నుంచి జిల్లా కేంద్రాలకు ఉన్న సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా, జిల్లా కేంద్రాల నుంచి నాలుగు లేన్ల రహదారులుగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించుకుంది. ఇవి కాకుండా ప్రస్తుత రహదారులను మరింత పటిష్ట పరిచేలా ప్రణాళిక రచించింది.

## మూడో దశ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ బలపరచిన

# సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

## మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇప్పటికే రెండు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు ముగిశాయని.. 3వ విడత ఎన్నికలు ఈ నెల 17న జరగనున్న నేపథ్యంలో.. మూడవ విడత ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మూడవ దశ సర్పంచ్ ఎన్నికలు జరిగే గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని మంత్రి ప్రజలను కోరారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి కార్యక్రమాలను చేస్తుందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు గ్రామస్థాయి వరకు చేరుతున్నాయన్నారు. సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇలా ఎన్నో పథకాలు అమలవుతున్నాయన్నారు. భవిష్యత్‌లోనూ ఇటువంటి అనేక కార్యక్రమాలను కొనసాగించనున్నామని ప్రకటించిన మంత్రి పొన్నం.. మూడోదశ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



మేయర్ గద్వాల్ విజయలక్ష్మికి వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

## జిహెచ్‌ఎంసి మేయర్, కమిషనర్లకు కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు

**హైదరాబాద్, డిసెంబరు 15,ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి వార్డుల డీలిమిటేషన్ ప్రక్రియ అశాస్త్రీయంగా జరిగిందని, జనాభా ప్రమాణాలు, భౌగోలిక సౌలభ్యం, కమ్యూనిటీ సరిహద్దులను పరిగణలోకి తీసుకోలేదని దీని వల్ల కొన్ని ప్రాంతాలకు అన్యాయం జరుగుతుందని వివిధ పార్టీల నేతలు ఫిర్యాదు చేశారు. ఈమేరకు సోమవారం కాంగ్రెస్, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు వేర్వేరుగా జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, కమిషనర్ ఆర్.వి.కర్ణన్‌లను కలిసి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీ డివిజన్ల విభజన గందరగోళంగా ఉందని డివిజన్ల పునర్విభజనలో ప్రభుత్వానికి తొందరపాటు ఎందుకని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా డివిజన్లు విభజించడం తప్పని దీనిపై ప్రభుత్వం పునారాలోచించాలని కోరారు. ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ముందుకు సాగాలని సూచించారు.

# అభివృద్ధి, సంక్షేమానికి కట్టిన పట్టం

## వచ్చే పదేళ్లు కాంగ్రెస్ సర్కార్‌కు తిరుగులేదు

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం పురోగమిస్తోంది

## కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించిన ప్రజలకు ధన్యవాదాలు : మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** పంచాయతీ ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారనీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఈనెల 11న జరిగిన మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కనగల్ మండలం దోరపల్లి గ్రామం సర్పంచ్ గా గెలుపొందిన బక్క ఎల్లమ్మ సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపల్లి వీరసేనారెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొత్త సర్పంచ్ ఎల్లమ్మను మంత్రి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ పల్లెల్లో అభివృద్ధి, సంక్షేమానికి ప్రజలు పట్టం కడుతున్నారనీ అన్నారు. ప్రజల్లో స్పందన చూస్తుంటే వచ్చే పదేళ్లు కాంగ్రెస్ సర్కార్ కు డోఖా లేదని ధీమా వ్యక్తం చేశారు.

ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపిలు పసలేని ఆరోపణలను ప్రజలు పట్టించుకోవడం లేదని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, సన్న వడ్లకి బోనస్, ఉచిత బస్సు, 200యూనిట్ల ఫ్రీ విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు చేయూత, విద్యా, వైద్యానికి పెద్దపీట వంటి కార్యక్రమాలతో ప్రజా ప్రభుత్వం ప్రజల్లో ఆదరణ చూరగొన్నదని అన్నారు. ప్రతి పక్షాల విమర్శలకు ప్రజల తీర్పు చెంపపెట్టు లాంటిదని మంత్రి అభిప్రాయ పడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం పురోగమిస్తున్నదనీ, తెలంగాణ రైసింగ్ నినాదంతో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా అభివృద్ధి వైపు పరుగులు పెడుతున్నదని చెప్పారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను ఆశీర్వదించిన ప్రజలకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి రవీందర్ రెడ్డి, కడారి శంకర్, మన్నెం శ్రీనివాస్, భైరగోని దుర్గయ్య, మన్నెం మల్లేష్, మాధగోని సైదులు, బక్క రాజ శేఖర్ తదితరులు ఉన్నారు.

## వార్డుల డీలిమిటేషన్‌పై హైకోర్టులో పిటిషన్

**హైదరాబాద్, డిసెంబరు 15,ప్రభాతవార్త:** జీహెచ్‌ఎంసీలో డివిజన్ల పెంపును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్‌లోని రాంనగర్‌కు చెందిన వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీన్ని అత్యవసరంగా విచారించాలని న్యాయస్థానాన్ని విజ్ఞప్తి చేశారు. విభజన ఏకపక్షంగా జరిగిందని డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని పిటిషనర్ పేర్కొన్నారు. వార్డుల పునర్విభజన అసంబద్ధంగా, ఏకపక్షంగా జరిగిందని ఆరోపించారు. భౌగోళిక సౌలభ్యం, జనాభా, పరిపాలనా సమతుల్యతను పక్కనపెట్టి.. వార్డుల డీలిమిటేషన్ చేశారని పిటిషన్‌లో ఆరోపించారు. అయితే కొన్ని ప్రాంతాలకు అన్యాయం జరిగేలా.. మరికొన్ని ప్రాంతాలకు లాభం చేకూర్చేలా వార్డుల విభజన చేశారని ప్రజాప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోలేదన్నారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం విచారణ నేటికి వాయిదా వేసింది.

## హాయత్‌నగర్‌లో కారు ఢీకొని వైద్య విద్యార్థిని మృతి

### తండ్రికి తీవ్రగాయాలు



ఐశ్వర్య (ఫైల్)

**హైదరాబాద్ (హాయత్‌నగర్), డిసెంబరు 15, ప్రభాతవార్త:** కారు ఢీకొని వైద్యవిద్యార్థిని మృతి చెందగా ఆమె తండ్రి గాయపడిన సంఘటన హాయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు.. హాయత్ నగర్‌లోని వినాయకనగర్‌కాలనీకి చెందిన కంసాని పాండు కుమార్తె ఐశ్వర్య(19) మహబూబ్ నగర్‌లో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈ నెల 15న ఉదయం 7 గంటలకు ఐశ్వర్య తన తండ్రితోపాటు హాయత్‌నగర్‌లో ఆర్టీసీ కాలనీ వద్ద రోడ్డు దాటుతుండగా ఎల్‌బీనగర్ వైపు నుండి అతివేగంగా వచ్చిన క్రెట్ట కారు వారిని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఐశ్వర్య తీవ్రంగా గాయ పడి ఘటనాస్థలంలోనే మృతి చెందగా.. ఆమె తండ్రికి కాలు విరిగింది. పాండు హాయత్‌నగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పాండు సోద రుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళా వర్సిటీలో విద్యార్థినులకు వేధింపులు

### ఆరా తీసిన ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్ (బేగంబజార్), డిసెంబరు 15, ప్రభాతవార్త:** చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో విద్యార్థుల వేధింపులపై స్థానిక గోషామహల్ నియోజకవర్గం శాసనసభ్యుడు టి.రాజాసింగ్ ఆరా తీశారు. సోమవారం కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా ఉస్మానియా యూనివర్సిటీలో ప్రిన్సిపల్, అధ్యాపకులను ఎమ్మెల్యే టి.రాజాసింగ్ విద్యార్థులను ఎందుకు వేధిస్తున్నట్లు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను మెస్ ఇన్‌చార్జ్ వినోద్‌పైశాఖ పరమైన చర్యలు తీసుకోవాలని రాజా సింగ్ డిమాండ్ చేశారు. విద్యార్థినులపై ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఊరుకునే ప్రస్తకే లేదన్నారు. అధికారులకు విన్నవించిన్నప్పటికి పట్టించుకోక పోవడం మూలంగానే విద్యార్థులు ఆన్‌లైన్ మార్గంలో షీ టిమ్ పోలీసులను ఆశ్రయిం చాల్సి రావడం పట్ల విద్యాశాఖ అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నిం చారు. ఈ విషయమై అధ్యాపకులతో కూడిన ఒక నిజనిర్ధారణ కమిటి వేసినట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యవసాయ వర్సిటీ ప్రగతి అద్భుతం

## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ కితాబు

## విశ్వవిద్యాలయ ప్రగతి నివేదిక విడుదల

**హైదరాబాద్ (అత్తాపూర్), డిసెంబరు 15, ప్రభాత వార్త:** గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్స్‌లర్ జిష్ణుదేవ్‌వర్మను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయం విశ్వ విద్యాలయం విసి ప్రొ. అల్దాస్ జానయ్య, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సీ హెచ్.విద్యాసాగర్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఎం.మల్లారెడ్డిలతో కలిసి సోమవారం లోక్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా పీజేటీఎయూ ప్రగతి నివేదికను గవర్నర్ విడుదల చేశారు.

పీజేటీఎయూ సాధిస్తున్న ప్రగతిని గవర్నర్ అభినందించారు. ప్రవేశాల్లో వ్యవసాయ కూలీల పిల్లలకు 15 శాతం సీట్లు కేటాయిం చడాన్ని గవర్నర్ ప్రశం సించారు. అదేవిధంగా ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల్లో పీజేటీఎయూ 37వ ర్యాంకు నుండి 24 వ స్థానానికి ఎగ బాకడంపట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో భవి ష్యత్తులోనూ మంచి పనితీరు కనపర చాలని, అత్యుత్తమ ర్యాంకులు సాధిం చాలని గవర్నర్ ఆకాం క్షి ంచారు. ఈ సంద ర్భంగా పెండింగ్‌లో ఉన్న మూడు బ్యాచ్‌లకు కలిపి ఒకే స్నాత కోత్సవాన్ని ఫిబ్రవరి 2026లో నిర్వ హించడానికి అను మతి ఇవ్వాల్సిందిగా అల్దాస్ జానయ్య చేసిన విజ్ఞప్తిని గవర్నర్, ఛాన్స్ లర్ అంగీక రించారు. త్వరలోనే స్నాతకోత్సవం తేదీల్ని ఖరారు చేస్తామని హామీ ఇచ్చారు. 2026 ఫిబ్రవరి లో మూడు బ్యాచ్‌లకు చెందిన 2,800 యూజీ, పీజీ, పీహెచ్‌డి విద్యా ర్థులకు గవర్నర్, ఛాన్స్ లర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీ దుగా పట్టాలు అంద జేయనున్నట్లు అల్దాస్ జానయ్య తెలిపారు.



వ్యవసాయ వర్సిటీ ప్రగతి నివేదికను విడుదల చేస్తున్న గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ, ఉపకులపతి అల్దాస్ జానయ్య, రిజిస్ట్రార్ విద్యాసాగర్, మల్లారెడ్డి.

# రవీంద్రభారతిలో 'గానగంధర్వు'ని విగ్రహావిష్కరణ

## తెలుగు పాటను సుసంపన్నం చేసిన ఎస్పీ: మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



సోమవారం రవీంద్రభారతిలో బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని ఆవిష్కరించిన తర్వాత చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రి శ్రీధర్‌బాబు, బండారు దత్తాత్రేయ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), డిసెంబరు 15, ప్రభాతవార్త :** తెలుగు సినీసంగీతానికి స్వర్ణయుగం తీసు కొచ్చిన విశ్వవిఖ్యాత గానగంధర్వులు ఘంటసాల వెంకటేశ్వరరావు, ఎస్.పి.బాల సుబ్రహ్మణ్యం తెలుగు పాటను సుసంపన్నం చేశారని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు అన్నారు. కళాత్మకు, సంగీతాభిమానుల చిరస్థాయి ప్రేమకు బాలసుబ్రహ్మణ్యం విగ్రహం నిత్యచిహ్నమని వెంకయ్యనాయుడు నొక్కివక్కాణించారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ, ది మ్యూజిక్ గ్రూప్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత గానగంధర్వుడు పద్మవిభూషణ్ డా. ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం నిలువెత్తు కాంస్య విగ్రహావిష్కరణ సోమవారం సాయంత్రం రవీంద్రభారతి ప్రాంగణంలో కన్నులపండువగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎం. వెంకయ్యనాయుడు, మాజీ గవర్నరు బండారు దత్తాత్రేయ, తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు, బిజెపి రాష్ట్రాధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు, మల్లు ప్రసాద్, బాల సుబ్రహ్మణ్య సతీమణి సావిత్రి, కుమార్తె ఎస్పీ పల్లవి, చెల్లులు ఎస్పీ శైలజ, శుభలేఖ సుధాకర్, ఎస్పీ పార్వతి, ఎస్పీ వసంత, శాంతా బయో టెక్నిక్స్ అధినేత డా. కె.ఐ. వరప్రసాదరెడ్డి తదితర ప్రముఖులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. తెలుగువారిని, భాషను గౌరవించు కోవాలని, టిజి, ఎపి, ఎస్పీ అని సంక్షిప్తంగా కాకుండా చక్కగా నిండుగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, బాలసుబ్రహ్మణ్యం అని పూర్తిగా పిలవడం అలవాటు చేసుకోవాలని సూచిం చారు. భాష, ప్రాంతాలకు అతీతుడైన బాల సుబ్రహ్మణ్యం విగ్రహాన్ని రవీంద్రభారతిలో ఆయన స్థాపించిన ఘంటసాల విగ్రహం పక్కనే వారి విగ్రహం పెట్టడం సుముచితంగా ఉందన్నారు. పాడుతా తీయగా ద్వారా ఎందరో యువ గాయకులను తీర్చిదిద్దిన బాలసుబ్రహ్మ ణ్యం సుస్వరాల అక్షయపాత్రని అభివర్ణించారు. తనది నెల్లూరు అయినా హైదరాబాద్‌లో నివసిస్తు న్నాను కాబట్టి తానూ తెలంగాణ వాడినేనని వెంకయ్య నాయుడు చెప్పుకొచ్చారు. బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ తెలుగు సినిమా పాటల గౌరవం బాలసుబ్రహ్మణ్యమని, ఆయన పాటిన పాటలు అజరామరమని, ఆయన పాటలాగే మనస్సు కూడా ప్రేమమయమని కితాబిచ్చారు.

**కళలకు, కళాకారులకు ఎల్లలు లేవు : మంత్రి శ్రీధర్‌బాబు**

కళాకారులకు, సంగీతానికి భాష, ప్రాంత బేధాలు లేనేలేవని, వ్యక్తిత్వ వికాసానికి సంగీతం ఎంతో దోహదపడుతుందని మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు అన్నారు. సినీసంగీత ప్రపంచంలో రారాజు, పాటల సామ్రాజ్యంలో నెలరాజు, సినీసంగీత చరిత్రలో చెదరని సంతకం అయిన బాల సుబ్రహ్మణ్యంకు తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన గౌరవం రవీంద్ర భారతిలో విగ్రహం ఏర్పాటు చేయడమన్నారు. కుల మత ప్రాంతాలకు అతీతంగా తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పి వందలాదిమంది యువగాయకులను తీర్చిదిద్దిన ఆయన విగ్రహాన్ని కళలకేంద్రం రవీంద్రభారతిలో ఆయన నెలకొల్పిన ఘంటసాల విగ్రహం పక్కనే ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమని, తెలుగు పాటకిచ్చిన సముచిత గౌరవమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బాలసుబ్రహ్మణ్యం ప్రాణ స్నేహితుడు జి.వి.మురళి, విగ్రహశిల్పి ఉదయార్‌రాజకుమార్‌లను ఘనంగా సత్కరించారు. కార్య క్రమాన్ని అచ్చుత రామరాజు, బిఎస్.కృష్ణమూర్తి తదితరులు సమన్వయం చేశారు. సభానంతరం మ్యూజిక్ గ్రూప్ ఆధ్వర్యంలో బాలు పాటకు నివాళిగా సినీ సంగీత స్వరసీరాజనం సుస్వరాభిషేకం ప్ర ముఖ సినీసంగీత దర్శకులు కీరవాణి, మణిశర్మ, మాధవపెద్ది సత్యం, కోటి, ఆర్‌పి. పట్నాయక్ సమర్పణలో వందకుపైగా గాయకులచే వీనుల విందుగా నిర్వ హించబడి విచ్చేసిన అశేషబాల సుబ్రహ్మణ్యం అభిమానులను ఉర్రూతలూగించారు.

# కాంగ్రెస్ బెదరింపులకు భయపడొద్దు

## న్యాయపరంగా అండగా ఉంటాం

## సర్పంచ్ పదవులకు వన్నె తేవాలి: కెటిఆర్



సర్పంచ్‌ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ సన్మానిస్తున్న దృశ్యం

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ తరపున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామరావు ప్రకటించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో జిల్లా నుంచి గెలుపొందిన నూతన సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమంలో కెటిఆర్ పాల్గొన్నారు. గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. అనంతరం కెటిఆర్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బిఆర్ఎస్ మద్దతు దారులు కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడ వద్దని భరోసా ఇచ్చారు. మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు కానీ పాలకపక్ష నేతలు బెదిరిస్తే ఒక్క క్షణం కూడ ఆలో చించకుండి వెంటనే పార్టీని సంప్రదించండి మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నా మని అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా ఉంటుందని తెలిపారు. కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదామని, గ్రామాలకు రావాల్సిన ఫైనాన్స్ కమిషన్ నిధులను ఎవరు ఆపలేరని ఆ నిధులు సాధించు కునే బాధ్యత తాము తీసు కుంటామని కెటిఆర్ హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని రైతుబంధు, రుణమాఫీ, పింఛన్‌లు, మహిళలకు తులం బంగారం లాంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండి పడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40నుంచి 70 శాతం స్థానాల్లో బిఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శమన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెస్‌ను కాపాడుకోలేక పోయారని కెటిఆర్ పేర్కొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకుల అరా చాకాలకు బెదరకుండ భయపడకుండ ప్రజలు మా పార్టీ నేతలు నిలబడ్డారని అందుకే అత్యధిక స్థానా ల్లో ప్రతిపక్షంలో ఉన్న మా పార్టీని గెలిపించారని చెప్పారు. సర్పంచ్‌లు కేవలం పదవులను అలంకారప్రాయంగా కాకుండ గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కెటిఆర్ పిలుపు నిచ్చారు. సూర్యాపేట జిల్లాలోని ఏపూర్ గ్రామా న్ని ఉదాహరణగా తీసుకుంటూ అక్కడ చెక్ డ్యాంలు, వైకుంఠదామం, పల్లె ప్రకృతి వనం లాంటి నిర్మాణాలతో ఆ గ్రామం దేశంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా అవార్డు పొందిందని గుర్తు చేశారు.

# అనుకున్నదొకటి.. అయ్యిందొకటి!

## కేవలం 10 ఓట్ల తేడాతో ఓటమి



పులి వెంకటేశ్వర్లు

**కోదాడ, డిసెంబరు 15, ప్రభాతవార్త :** పోలీసు శాఖలో మూడు దశాబ్దాల పాటు అలుపెరుగని సేవలు అందించి కానిస్టేబుల్ స్థాయి నుంచి ఎస్సై స్థాయికి ఎదిగారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు. పోలీస్ శాఖలో అధికారులతో సమన్వయంగా మెలుగుతూ అందరి ఆదరాభిమానాలను చూరగొంటూ విధులను నిర్వహించారు. రిజర్వేషన్ల పుణ్యమా అంటూ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కలిగింది. పదవీ విరమణకు సమయము దగ్గర పడినందున సర్పంచిగా గెలుపొంది మరో ఐదు సంవత్సరాల పాటు గ్రామ ప్రజలకు సేవ చేయాలని అనుకున్నారు. ఎస్సై పదవికి రాజీనామా చేసి సర్పంచ్ గా పోటీ చేసేందుకు నామినేషన్ వేశారు. ఎన్నికల రంగంలోకి దూకారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చూశారు. గెలిచి ప్రజలకు మంచి సేవలు అందించడంతోపాటు గ్రామాభివృద్ధికి పాటుపడాలని అనుకున్నారు పులి వెంకటేశ్వర్లు. 33 సంవత్సరాలుగా పోలీస్ శాఖలో కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ గా పనిచేసి పదోన్నతిపై ఎస్సై అయ్యారు. ఆరు నెలల క్రితం కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ కు ఎస్సైగా పులి వెంకటేశ్వర్లు వచ్చారు. స్వగ్రామం కోదాడ మండలం గుడిబండ. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ కావడంతో సర్పంచ్గా పోటీ చేయాలని అనుకున్నారు. 2026 ఏప్రిల్ లో పదవీ విరమణ పొందనున్న వెంకటేశ్వర్లు ఎస్సై పదవికి రాజీనామా చేసి సర్పంచ్ గా పోటీ చేశారు. ముమ్మర ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆదరిస్తారని ఎంతో ఆశపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కూడా పులి వెంకటేశ్వర్లకు పూర్తి మద్దతు ఇచ్చింది. గెలుపొందాలని ఆశీర్వదించింది. కానీ దేవుడు వరమిచ్చిన పూజారి వరం ఇవ్వలేదని చందంగా వెంకటేశ్వర్ల పరిస్థితి ఏర్పడింది. గుడిబండ గ్రామంలో కాంగ్రెస్ రెండు వర్గాలుగా ఉండటంతో ఒక వర్గం వెంకటేశ్వర్లకు మద్దతు ప్రకటించకపోవడంతో కేవలం 10 ఓట్ల తేడాతో ఓటమి చెందారు. గ్రామంలో సీనియర్ నాయకులు మద్దతు ఇచ్చిన రెబల్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందాడు. కానీ పులి వెంకటేశ్వర్లు అనుకున్నదొకటైతే జరిగింది మరొకటి. ఈ అంశం రాజకీయ పరిశీలకుల్లో చర్చనీయాంశమైంది.

# సెమీకండక్టర్ ఇండస్ట్రీ ఆంధ్రకు తరలించడం రాజకీయ కుట్ర

## పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** పెద్దపల్లి-మంచిర్యాల జిల్లాల సరిహద్దుల్లో ఏర్పాటు చేయాల్సిన సెమికండక్టర్ ఇండస్ట్రీని ఆంధ్రప్రదేశ్‌కు తంలించ డం రాజకీయ కుట్రగా పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీ కృష్ణ ఆరోపించారు. సోమ వారం న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్‌మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విన్‌వైష్ణవ్‌ను కలిసి పెద్దపల్లి మంచిర్యాలలో సెమికండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు ఉండే అనుకూలమైన పరిస్థితులను సవివరంగా వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ భౌగోళికంగా ఏలాంటి ప్రకృతి వైపరీత్యాలు చోటుచేసుకోని ప్రాంతమే కాకుండా పుష్కలంగా నీటి వసతి, ఎన్‌టిపిసి విద్యుత్‌ఆఫ్‌సిల్ సంస్థలు, సింగరేణి కాలరీలకు పుట్టినిల్లుగా ఆయన మంత్రికి పారిశ్రామికంగా అనుకూలతను వివరించారు. నైపుణ్యంకలిగిన మానవ వనరులు కూడా కలిగి ఉన్న ప్రాంతం అని తెలిపారు. ఎన్‌డిఎ భాగస్వామ్యంలో కొనసాగే టిడిపి తృప్తి పరిచేందుకు సెమికండక్టర్ పరిశ్రమను తరలించారని దుయ్యబ్టారు. సెమికండక్టర్ పరిశ్రమ వస్తే కరీంనగర్, ఆదిలాబాద్ వరంగల్ ఉమ్మడి జిల్లాలోని యువతకు ఉపాధి లభించే అవకాశం ఉండేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణలోని బిజెపి ఎంపిలు మంత్రుల అసమర్థత కారణంగా రూ.468 కోట్ల విలువగలిగిన పరిశ్రమ ఆంధ్రకు తరలిపోయిందని ఆగ్ర హం వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపల్లి ప్రాంతం యువతకు ఉపాధి లభించే ప్రాజెక్టును తరలించుకొని పోవడానికి స్థానిక బిజెపి నేతలు కూడా సహకరించడం బాధాకరమన్నారు.

## రామజన్మభూమి ఉద్యమసూత్రధారి డాక్టర్ రామ్‌విలాస్‌దాస్ వేదాంతి కన్నుమూత

**రేవా,(మధ్యప్రదేశ్), డిసెంబరు 15:** రామజన్మభూమి ఉద్యమసూత్రధారి ప్రముఖ హిందూత్వవేత్త మాజీ బిజెపిఎంపి డాక్టర్ రామ్‌విలాస్ దాస్ వేదాంతి కన్నుమూసారు. 67 యేళ్ల వేదాంతి రామజన్మభూమిన్యాస్‌కు



కార్యనిర్వాహక అధ్యక్షుడుగా కూడా పనిచేసారు. ఆకస్మికంగా అస్వస్థతకు లోనయిన వేదాంతి తుదిశ్వాస విడిచినట్లు ఆయన సహచరులు తెలిపాయి. నగరంలో రామకథ జరుగుతున్న వేళ హాజరయిన వేదాంతం ఆకస్మికంగా తుదిశ్వాస విడిచారని తేలింది. గడచిన రెండురోజులుగా వేదాంతి రేవాలోనే చికిత్స పొందుతున్నారు. ఆ తర్వాత భోపాల్ ఎయిమ్స్‌కు తరలించేందుకు ఏర్పాట్లుచేసారు. అయితే దట్టమైన మంచుకారణంగా ఎయిర్ అంబులెన్స్ ల్యాండ్ కాలేకపోయింది. డాక్టర్ వేదాంతి అయోధ్యలో రామమందిర నిర్మాణానికి ఆదినుంచి శక్తివంచనలేని పోరాటం కృషిచేసిన వ్యక్తుల్లో ముందున్నారు. ఈ అంశంలో ఆయన రాజీలేని వైఖరిని ప్రదర్శించారు. ఆయన మృతిపట్ల ప్రధాని మోడీ తన ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ సోషల్‌మీడియాలో పోస్టు చేసారు.

## జాతీయ కాంపౌండ్ ఆర్చరీ చాంపియన్ అదితి, ప్రవీణ్

### విజయవంతంగా ముగిసిన కాంపౌండ్ ఆర్చరీ పోటీలు

### విజేతలకు పతకాలు ప్రదానం చేసిన హైకోర్టు జస్టిస్ కె.లక్ష్మణ్

**హైదరాబాద్ డిసెంబరు15,ప్రభాతవార్త:** ఎన్టీపీసీ సీనియర్ కాంపౌండ్ జాతీయ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో మహిళల వ్యక్తిగత విభాగంలో అదితి గోపీచంద్ (మహారాష్ట్ర), పురుషుల కేటగిరీలో ఓజాస్ ప్రవీణ్ (మహారాష్ట్ర) విజేతలుగా నిలిచారు. సోమవారం బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్‌పీఎస్)లో జరిగిన ఫైనల్లో అదితి గోపీచంద్ స్వామి 146145 స్కోరుతో సాక్షి చౌధురి (ఉత్తరప్రదేశ్)పై గెలిచింది. సాక్షి రజతం, మధుర ధమన్‌గోవాన్కర్ (మహారాష్ట్ర) కాంస్యం సాధించారు. పురుషుల ఫైనల్‌లో ఓజాస్ ప్రవీణ్ 150148తో అభిషేక్ వర్మ (ఢిల్లీ)పై గెలిచి పసిడి పతకం నెగ్గాడు. అభిషేక్ రజతం, సాహిల్ రాజేష్ యాదవ్ (ఆర్ఎస్‌పీబీ) కాంస్యం సాధించారు. టీమ్ విభాగంలో అభిషేక్ వర్మ, ప్రియాన్షు, అమన్ సైనీ, రితిక్ చాహల్ (ఢిల్లీ) బృందం స్వర్ణం సాధించింది. మహిళల టీమ్ విభాగంలో సమానియా, అన్షు, రాజ్ కౌర్, సుఖ్‌ప్రీత్ కౌర్ (ఏపీఎస్‌సీబీ) బృందం పసిడి సాధించింది. విజేతలకు తెలంగాణ హైకోర్టు జస్టిస్ కె.లక్ష్మణ్ పతకాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌పీఎస్ సొసైటీ అధ్యక్షుడు జె.గుస్తి నోరియా, రాష్ట్ర ఆర్చరీ సంఘం అధ్యక్షుడు టి.రాజు, ప్రధాన కార్యదర్శి అరవింద్, సీనియర్ సభ్యులు శంకరయ్య, అశ్విన్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ బిల్లు శీతాకాల సమావేశంలో ఆమోదించాలి

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం వెనుకబడిన తరగతుల రాజకీయ ఆర్థిక సామాజిక అభ్యున్నతికి 42శాతం రిజర్వేషన్ తొమ్మిద షెడ్యూల్‌లో పెట్టి అమలు చేయడానికి రిజర్వేషన్ బిల్లును శీతాకాల సమావేశంలో ఆమోదించాలని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు.సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల జేఏసీ ధర్నా నిర్వహించింది. మహేష్‌కుమార్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉందని తెలిపారు. కోర్టు గడువు వల్ల పంచాయతీ ఎన్నికలకు వెళ్లాం. బిసి రిజర్వేషన్ల చట్టబద్దత కోసం పోరాడుతున్నామని అన్నారు.శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనే బిసి రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లు 42శాతం రిజర్వేసణ్ పెంపు చట్టానికి ఆమోదం కోరుతూ జెఎసి ఆందోళన చేపట్టింది సామాజిక రిజర్వేషన్లపై దేశవ్యాప్తంగా ఉన్న 50 శాతం పరిమితి ఎత్తివేయాలని డిమాండ్ చేసింది. ఈ ధర్నాలోవి. హనుమంత రావు, విల్సన్ ఎంపీ (డిఎంకే), కే. నారాయణ (సిపిఐ), వి. శ్రీనివాస్ గౌడ్, వద్దిరాజు రవిచంద్ర ఎంపీ, మల్లు రవి ఎంపీ, అనిల్ కుమార్ యాదవ్లు హాజరయ్యారు.



### మెస్సీ కోల్‌కతా టూర్ కేసులో

## ఉద్రిక్తతలకు కారణమైన మరో ఇద్దరు అరెస్టు

**కోల్‌కతా, డిసెంబరు 15:** గోట్ ఇండియా టూర్ లో భాగంగా అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ కోల్‌కతాకు వెళ్లిన సందర్భంగా చోటుచేసుకున్న ఉద్రిక్తతలకు సంబంధించిన కేసులో పోలీసులు మరో ఇద్దరిని అరెస్టు చేశారు. స్టేడియంలోని కుర్చీలను ధ్వంసం చేసి, గందరగోళం సృష్టించినందుకుగాను శుభ్రప్రతిమ్ డే, గౌరవ్ బసు అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. దీనితో ఈ కేసులో ఇప్పటివరకు అరెస్టైన వారి సంఖ్య మూడుకు చేరింది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ఈవెంట్ ఆర్గనైజర్ శతద్రు దత్తాను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చారు. కోర్టు అతడికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ఈ కేసులో ఇవాళ అరెస్టయిన ఇద్దరిని కూడా పోలీసులు కోర్టులో హాజరుపర్చి కస్టడీ కోరనున్నారు. ఇదిలావుంటే మెస్సీ ఈవెంట్ సందర్భంగా చోటుచేసుకున్న ఉద్రిక్తతలపై పూర్తి నివేదికను మరో 15 రోజుల్లో ప్రభుత్వానికి అందజేస్తామని దర్యాప్తు అధికారులు తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కాగా ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న మెస్సీ సోమవారం ఢిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నాడు.

## నిర్మల్ జిల్లాలో దారుణం

### మంత్రాల నెపంతో వృద్ధుడి హత్య

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** నిర్మల్ జిల్లాలో దారుణం వెలుగు చూసింది. జిల్లాలోని కడెం మండలం పుండుంపూర్ గ్రామంలో దేశనేని భీమయ్య (55)ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. గ్రామానికి సమీపంలో అటవీ ప్రాంతంలో భీమయ్యను హత్య చేసిన దుండగులు శవాన్ని ఎవరూ గుర్తు పట్టకుండా వుండేందుకు కట్టెలు పేర్చి దహనం చేశారు. దీంతో శవం పూర్తిగా కాలిపోయింది. దీని తరువాత ఎముకలను కూడా దుండగులు నుజ్జు నుజ్జుగా మార్చారు. కాగా ఈ విషయం సోమవారం వెలుగు చూసింది. దీంతో గ్రామస్తులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు వెంటనే రంగంలో దిగి విచారణ చేబట్టారు. ఘటనా స్థలంలో లభించిన ఆధారాల ప్రకారం హతుడిని భీమయ్యగా గుర్తించారు. ఇతన్ని ఇద్దరు వ్యక్తులు మంత్రాల నెపంతో హత్య చేసినట్లు నిర్ధారించారు. ఈ కేసులో అనుమానితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# సామాజిక ఆర్థిక పురోగతికి పరుగులు

### రెండేళ్ల తెలంగాణ రైజింగ్

### 240 కార్యక్రమాలు చేపట్టినట్లు సిఎం కార్యాలయం వెల్లడి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 5:** 24 నెలల ప్రజా పాలనలో తెలంగాణ సామాజికంగా ఆర్థికంగా కొత్త అడుగులు వేసింది. సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచే ప్రజాస్వామిక మార్పు మొదలైంది. సుస్థిర పాలనతో దేశంలోనే తెలంగాణను ఆదర్శంగా నిలబెట్టింది. రోజుకో వినూత్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, అమలు చేసిన విధానాలు దేశమంతటికి ఆదర్శంగా నిలిచాయి. ఆరు గ్యారంటీల హామీల అమలుతో మొదలైన ప్రయాణం తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల ఆశలు ఆకాంక్షలను ఆవిష్కరించే దిశగా పరుగులు తీసింది. ఈమేరకు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్యాలయం ఓ ప్రకటన విడుదల చేసింది. తెలంగాణను ది ఫ్యూచర్ స్టేట్ గా.. హైదరాబాద్‌ను ఫ్యూచర్ సిటీగా ప్రపంచానికి పరిచయం చేసేందుకు ముఖ్యమంత్రి చేసిన బృహత్తర ప్రయత్నం దేశవిదేశాలను ఆకర్షించింది. తెలంగాణలో బారీగా పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచ దిగ్గజ కంపెనీలు తరలిరావటం శుభ పరిణామం. దేశంలోనే వినూత్నంగా రాష్ట్రంలో విజయవంతంగా చేపట్టిన సామాజిక ఆర్థిక రాజకీయ కుల గణన, బీసీలకు రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ ఉప కులాల వర్గీకరణ, రేషన్ కార్డుదారులపై సన్న బియ్యం పంపిణీ మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయి. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు పదేండ్లుగా జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది, న్యాయమైన నీటి వాటాల సాధనకు ప్రజా ప్రభుత్వం పోరాటం చేస్తోంది. రికార్డు వేగంతో 61,379 ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టి లక్షలాది మంది నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చింది. అప్పుల్లో చిక్కిన తెలంగాణ రాష్ట్ర ఖజానాను వడ్డీల భారం నుంచి ఉపశమనం కల్పించేందుకు ముఖ్యమంత్రి అనుసరించిన లోన్ రీస్ట్రక్షరింగ్ ఆర్థిక క్రమశిక్షణకు అద్దం పట్టింది. ప్రభుత్వం రెండేండ్లలో అన్ని వర్గాలను ఆకట్టుకునేందుకు చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులకు సంబంధించి 240 కార్యక్రమాల జాబితాను విడుదల చేసింది. రూ.20,616 కోట్ల రైతు రుణమాఫీ,ఎకరానికి రూ.6 వేల చొప్పున రైతు భరోసా,సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500బోనస్, పంటల బీమా పథకం పునరుద్ధరణ,పంట నష్ట పరిహారం రూ.260 కోట్లు, రాష్ట్రంలోని అన్ని రైతు వేదికల్లో రైతు నేస్తం,రాష్ట్రంలో కొత్తగా మూడు అగ్రికల్చర్ కాలేజీలు,8433 ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఫిలిఫ్ఫైన్స్‌కు తెలంగాణ ధాన్యం ఎగుమతి, యాదాద్రి, భద్రాద్రి విద్యుత్తు కేంద్రాల నిర్మాణం, అవకతవకలపై జ్యుడిషియల్ కమిషన్, వ్యవసాయానికి, ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్తు,,తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025,ఇందిర సౌర గిరి జల వికాసంపథకం,రాష్ట్రంలో కొత్తగా మూడో డిస్కమ్ ఏర్పాటుకు ఆమోదం,రాష్ట్రంలో 10 వేల మెగా వాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుకు అనుమతులు,కొత్తగా నెలకొల్పే పరిశ్రమలకు క్యాప్టివ్ పవర్ జనరేషన్‌కు అనుమతి, గ్రూప్ 1,గ్రూప్ 2, గ్రూప్ 4 మెగా డీఎస్సీ పరీక్షల నిర్వహణ,కోఠి మహిళా కాలేజీకి చాకలి ఐలమ్మ పేరు,తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు, రాష్ట్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ, కందుకూరు మండలం మీర్ ఖాన్ పేటలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు,యంగ్ ఇండియా ఫిజకల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీకి భూమిపూజ, 62 ఐటీఐలను ఏటీసీలుగా అధునీకరణ, నియోజకవర్గానికో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్.

నిర్మాణంలో 78స్కూళ్లు. ఒక్కో స్కూల్ కు రూ.200 కోట్లు,1,286 లెక్చరర్లు, 40 లైబ్రేరియన్‌లు, 68 అసిస్టెంట్లు నియామకం, ఉస్మానియా యూనివర్సిటికి రూ.1000 కోట్లు,డిఎస్సీ ద్వారా 10,006 టీచర్ల భర్తీ,సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు. తొలి దశలో 3 లక్షల ఇండ్ల నిర్మాణం,ధరణి రద్దు. ధరణి సాఫ్ట్ వేర్ ఎన్ఐసీకీ అప్పగింత. కొత్తగా భూభారతి పోర్టల్,5.61 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ.రూ.500కే గ్యాస్ సిలిండర్. 42.90 లక్షల కుటుంబాలకు లబ్ధి,గృహ జ్యోతి 200యూనిట్ల ఉచిత విద్యుత్తు. 52.28 లక్షల కుటుంబాలకు జీరో బిల్లులు,రాజీవ్ ఆరోగ్య శ్రీ రూ.10లక్షలకు పెంపు. ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తారీఖున జీతాలు.పద్మశ్రీ గ్రహీతలకు రూ. 25లక్షల సాయం. ప్రతి నెల రూ. 25వేల చేనేత కార్మికులకు రూ. 290కోట్ల బకాయిలు విడుదల, రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో మహిళా సంఘాలకు సోలార్ ప్లాంట్లు.చేనేత కార్మికులకు రూ. లక్ష రుణమాఫీ, మహిళా సంఘాలకు 600 ఆర్టీసీ బస్సులు,రేషన్ కార్డున్న 3 కోట్ల మందికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ, స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, కాళేశ్వరం ప్రాజెక్టుపై జ్యుడిషియల్ కమిషన్, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5 లక్షల నుండి 10 లక్షలకు పెంపు,9 వేల వైద్య సిబ్బంది నియామకం పూర్తి, 7 వేల పోస్టుల భర్తీకొనసాగుతోంది. సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం,తెలంగాణ రాష్ట్ర గీతంగా జయ జయహే తెలంగాణ, గద్దర్ ఫిల్మ్ అవార్డులు, బతుకమ్మకు గిన్నిస్ వర్డల్ రికార్డ్ చోటు,మిస్ వర్డల్, మహాలక్ష్మి ...మహిళలకు ఉచిత ప్రయాణం. రోజుకు 34 లక్షల 30 వేల మందికి జీరో టికెట్లు. రూ.8402 కోట్లు ఆదా, హ్యామ్ మోడ్‌లో రూ.11,399 కోట్లతో 419 రోడ్ల నిర్మాణం. రూ, 8వేల కోట్లతో మన్ననూర్‌శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 33 శాతం రాష్ట్ర వాటా,రూ.18వేల కోట్లతో రీజనల్ రింగ్ రోడ్,రావిర్యాల నుంచి అమనగల్ వరకు గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్-1,రూ.2583 కోట్లతో నూతన హైకోర్టు భవనం,రూ.2700 కోట్లతో ఉస్మానియా హాస్పిటల్ భవనం, 10,954 గ్రామ పరిపాలన అధికా రుల నియామకం, హైదరాబాద్లో గ్లోబల్ ఏఐ సదస్సు, గిగ్ వర్కర్లకు కొత్త పాలసీ. రూ.5లక్షల ప్రమాద భీమా,మామునూరులో కొత్త ఎయిర్ పోర్టు. పనులు ప్రారంభం,ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి రూ.14వేల కోట్లు, ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపం స్మృతివనం సుందరీకరణ. గచ్చిబౌలీలో కామన్వెల్త్ మీడియేషన్ ఆర్బిట్రేషన్ కాన్ఫరెన్స్ 2024. స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లలకు మించిన సంతాన నిబంధన ఎత్తివేత, తెలంగాణ టూరిజం పాలసీ, చర్లపల్లి రైల్వే టెర్మినల్ స్టేషన్ కుపొట్టి శ్రీరాములు పేరుకుప్రతిపాదన, హైదరాబాద్ లోభారత్ సమ్మిట్, నల్లమల సమగ్ర అభివృద్ధికి నల్లమల డిక్లరేషన్, ప్రతి నెల మొదటి, మూడో శనివారం క్యాబినెట్ సమావేశం, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్‌లో రూ.5827 కోట్లతో అభివృద్ధి పనులు, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ, తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ విడుదల.


**సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్**

టెండర్ ప్రకటన (వార్తా పత్రికా ప్రకటన - 14/25-26)

CE/MP జోన్ యొక్క ఇ-ప్రొక్యూర్‌మెంట్‌లో బిడ్స్ కోరబడుచున్నవి. 1) Sp No.21/25-26 (సంక్షిప్త టెండర్) 33KV 11KV మరియు LT UG కేబుల్స్ మరియు OH లైన్స్ ... (బిడ్ ప్రారంభ తేది: 17.12.2025 16.00 గం. వద్ద, అప్‌లోడ్‌కు చివరి తేది: 23.12.2025 16.00 గం. వద్ద మరియు హార్డ్ కాపీల దాఖలు తేది: 24.12.2025 12.00 గం.వే) మరియు ... 33/11KV O/D SS ... Sp No.18/25-26 2) ... 33/11KV I/D SS ... Sp No.19/25-26 ... 33/11KV O/D SS ... Sp No.15/25-26 2) ... 33/11KV I/D SS ... Sp No.16/25-26, అప్‌లోడ్ కొరకు చివరి తేది: 22.12.2025 16.00 గం. వద్ద, మరియు హార్డ్ కాపీల దాఖలు తేది: 23.12.2025 12.00 గం.వే. గమనిక: టెండర్ సంబంధించిన ఏ సమాచారమైనా వెబ్‌సైట్ https://tgsouthernpower.org/generaltenders పై పొందవచ్చును.

సం/- చీఫ్ ఇంజనీర్, మెట్రో ప్లాన్ జోన్, TGSPDCL మింట్ కాంపౌండ్, గ్రేటర్ హైదరాబాద్

DIPR.No.11998-PP/CL/Advt/1/2025-26, తేది: 15.12.2025


**IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT:AT KUKATPALLY.**
**O.S.NO. 173 OF 2025**

Between:
Smt. Pamarthi Meena Kumari and 02 others ... Plaintiffs
AND
The Tahasildhar (MRO),
Serilingampally Mandal, Ranga Reddy District and 03 others ... Defendants

**NOTICE**

To
All concerned

Please take notice that the above suit is filed by the plaintiffs seeking suit for declaration of legal heirs for their ancestral Deceased Sri Late Pamarthy Venkat Das, the deceased having owned an immovable properties , I.e., SCHEDULE OF PROPERTY-A, All that House bearing NO. C3/122, IN Category-LIG, Block No-14,(Municipality No.-64 in Phase-I of Ramachandrapuram Ring Town) Sy. No. 366 & 367, Admesuring 98.00 sq. Mtr., Or Equivalent to 117.20 Sq. Yards Having the Plinth area ( Built up area 35.00 Sq. MTRS.,) of Chanda nagar Village, Serilingampally Mandal, Ranga Reddy District., bounded by: North: Plot No. 309 MIG, South: 9.0 MTR. Wide Road,East : H.NO:C3/121, LIG, and West : H.NO:C3/123, LIG.SCHEDULE OF PROPERTY-B All the Agriculture land A.C. 2.50 Cents, (in Sy. NO. 90/1) Present Sy. No. 90/6, Situated At. S.N.Gollapalem Village, Bandar Mandal, Bandar Sub-registrar, Krishna District., bounded by: North:Ganesana Narendra Land, South: Pantabode, East: Ganesana Narendra Land, and West : Mudineni Eswara Rao Land. SCHEDULE OF PROPERTY-C All that Agriculture Land A.C. 0.25 Cents, Sy. NO. 417/3, Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by: North: Land of Pamarthi Hymavathi and Panta Bodi, South: Remaining Land of Vendor,East:Land of Bhemavaram Murali Krishnam Raju And Srinivasa Rao etc, and West : Land of Davusetti Ranga Rao. SCHEDULE OF PROPERTY-D All that Agriculture Land A.C. 0-30 Cents, Sy. NO. 417/3, Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by: North: Panta Bodhi, South: Land of Pamarthi Kondewara Rao, East:Land of Bhemavaram Murali Krishnam Raju And Srinivasa Rao etc, and West : Land of Davusetti Ranga Rao. SCHEDULE OF PROPERTY-E All that Agriculture Land A.C. 0-74 Cents, Sy. NO. 235/8, and A.C. 0-17 Cents, Sy. No. 235/9, total Extent Of A.C. 0.91 Cents,Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by:North: Land Pamarthy Hemasundara Rao And Panta Bode, South:Lajjabanda Murugu Kalava, East : Land of Pamarthy Ngeswara Rao, and West : Land of Pamarthy Veera Nelabaludu. SCHEDULE OF PROPERTY-F All that Agriculture Land A.C. 0-62 Cents, Sy. NO. 235/1, and A.C. 0-42 Cents, Sy. No. 235/2, total Extent Of A.C. 1.04 Cents, Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by: North: Panta Bodi, South: Lajjabanda Murugu Kalava, East : Land of Pamarthi Veera Nelabaludu, and West : Panta Bodi. SCHEDULE OF PROPERTY-G All that Agriculture Land A.C. 0-26 Cents, Sy. NO. 235/6, and A.C. 0-62 Cents, Sy. No. 235/7, total Extent Of A.C. 0.88 Cents, Situated at. Konkepudi Village, Pedana Mandal, Krishna District., bounded by: North: Pamarthi Jhansi Land, South: Claimant Land ( Late Venkat Das), East : Panta Bodi, and West : Jampana Arjuna Rao Land. The above said suit posted for appearance on 23.12.2025 at 10.30 a.m., before above said Hon'ble court. If any person [s] are having any objections may appear in person or through counsel on the above mentioned date and time before the Hon'ble court. If any objections not received by the Hon'ble court, the Hon'ble will decide the matter on merits.

(By order of the Hon'ble Court)
**S RAJU GOUD**, Advocate & Associates
Off: 6-103/127, Gulmohar Park Colony, Serilingampally Mandal,
Ranga Reddy District, PIN CODE - 500 019, MOB:9989955508.
Counsel for the plaintiff

# క్రైస్తవ సమస్యలు పరిష్కరిస్తాం

### సచివాలయంలో క్రైస్తవ ఉద్యోగుల క్రిస్మస్ వేడుకలు

### వ్యక్తిగత జ్ఞాపకాలను పంచుకున్న మంత్రి అజారుద్దీన్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 15:** మైనారిటీ సంక్షేమం శాఖ మంత్రి మొహ్మద్ అజారుద్దీన్ మాట్లాడుతూ, క్రిస్మస్ అనేది ఆనందం, సంతోషం, ఐక్యతతో పాటు ప్రేమ, శాంతి,కరుణ సందేశాలను సమాజానికి చాటి చెప్పే పవిత్ర పండుగ అని అన్నారు. సోమవారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నిర్వహించిన సచివాలయ క్రైస్తవ ఉద్యోగుల క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. తాను క్రైస్తవ విద్యాసంస్థలో చదువుకున్నానని, అక్కడ ప్రతి సంవత్సరం క్రిస్మస్‌ను ఎంతో ఆత్మీయంగా, ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకునే అవకాశం లభించిందని గుర్తు చేశారు. స్నేహితులు, ఉపాధ్యాయులతో కలిసి ఐక్యత, స్నేహభావం నిండిన వాతావరణంలో క్రిస్మస్ వేడుకలను జరుపుకున్న రోజులను ఆయన స్మరించుకున్నారు. బాక్సింగ్ డే సందర్భంగా క్రికెట్ మ్యాచ్‌లు ఆడటం తమ విద్యార్థి దశలో ఒక మధురమైన సంప్రదాయమని పేర్కొంటూ, అవి క్రమశిక్షణ, జట్టు సమన్వయం, క్రీడాస్ఫూర్తి, పరస్పర గౌరవం వంటి విలువలను నేర్పాయని తెలిపారు.క్రిస్మస్ పండుగ పేదల పట్ల సహానుభూతి, పంచుకునే స్వభావం, సమాజంలో పరస్పర సంబంధాలను బలపరచుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుం దని మంత్రి అజారుద్దీన్ అన్నారు. ఇటువంటి పండుగలు సామాజిక సామరస్యతను పెంపొం దిస్తూ, భారతదేశపు "వైవిధ్యంలో ఏకత్వం" అనే మహత్తర సంప్రదా యాన్ని మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల పండుగలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ, శాంతియుతంగా, సమ గ్రంగా, ఆనందోత్సాహాలతో జరుపుకు నేలా కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. క్రైస్తవ సోదర సమాజానికి హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ పండుగ ప్రతి ఇంటికి శాంతి, సమృద్ధి, ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రైస్తవ సమాజానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రేవ్. డా.జాన్ వెస్లీ ప్రేరణాత్మక క్రైస్తవ సందేశాన్ని అందిస్తూ, ప్రేమ, శాంతి, కరుణ, సేవాభావం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, సమాజంలో సౌహార్దం మరియు సద్భావాన్ని విస్తరించాలంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ బెన్‌హర్ మహేశ్ దత్ ఎక్కా, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ సబిత, సచివాలయ క్రైస్తవ ఉద్యోగుల సంఘ సభ్యులు లాల్ బహదూర్ శాస్త్రి, చిట్టిబాబు, శశిభూషణ్, మనోహరమ్మ, జాకబ్‌రాస్ తదితరులు పాల్గొన్నారు. సెక్రటేరియట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గిరి శ్రీనివాస్ రెడ్డి,కార్యదర్శి ప్రేమ్, అసోసియేషన్ మహిళా అధ్యక్షురాలు రమా తదితరులు పాల్గొన్నారు.

## టిమ్స్ హాస్పిటళ్ల పనుల్లో వేగం పెంచాలి

### నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

### ఆర్అండ్‌బి స్పెషల్ సిఎస్ వికాస్‌రాజ్



**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి.రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశాలకు తలొగ్గి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ సోమ వారం అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ ప్రాంగణం కలియ తిరిగిన స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ఇంజి నీర్లను, వర్క్ ఏజెన్సీని పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆర్ అండ్ బి అధికారులకు,నిర్మాణ సంస్థకు పలు కీలక ఆదేశాలు జారీచేశారు.రాష్ట్ర ప్రభుత్వం టిమ్స్ హాస్పిటల్స్ నిర్మాణం అత్యంత ప్రతిష్టాత్మ కంగా తీసుకుందని,త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కృత నిశ్చయంతో ఉందని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ అన్నారు. అల్వాల్ టిమ్స్ హాస్పిటల్ 12,14,060 చదరపు అడుగుల విస్తీర్ణంలో సుమారు 1196 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్నామని వివరించారు. ముఖ్య మంత్రి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి రెగ్యులర్ గా నిర్మాణ పురోగతిపై మానిటరింగ్ చేస్తున్నారని చెప్పారు.ఇప్పటికే పూర్తి నాణ్యతతో స్ట్రక్చరల్ వర్క్ పూర్తయిందని,95శాతం బ్రిక్ వర్క్, ప్లాస్టరింగ్ పూర్తయిందని, ఎంఇపి 60శాతం ఫ్లోరింగ్, పెయింటింగ్ వర్క్లు 50శాతం మేర పూర్తయి వేగంగా పనులు జరుగుతున్నాయని అన్నారు. మొత్తంగా టిమ్స్ అల్వాల్ పనులు 70శాతం పూర్తయ్యాయని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విధించిన గడువులోగా అంటే 2026 మార్చి చివరి నాటికి అన్ని రకాల పనులు పూర్తయి,ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీర్లను, వర్క్ ఏజెన్సీని స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ఆదేశించారు. ఆరోగ్య శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అన్నారు.రెగ్యులర్ గా ఫీల్డ్ విజిట్ చేస్తానని అందరూ అలెర్ట్ గా పనిచేస్తూ.. ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేందుకు కృషి చేయాలని అన్నారు.ఈ విజిట్ లో ఆర్ అండ్ బి సిఇ లు రాజేశ్వర్ రెడ్డి,లింగారెడ్డి,పలువురు ఇఇ, డి.ఈ లు ఫీల్డ్ ఇంజనీర్లు,దీనిది ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్ నిర్మాణ సంస్థ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## సోనియా జన్‌పథ్‌లో ప్రియాంక, ప్రశాంత్ కిశోర్‌ల భేటీ!

**న్యూఢిల్లీ,డిసెంబరు 15:** ఎన్నికల వ్యూహకర్త జన్‌సురాజ్‌పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్‌కిశోర్‌తో కాంగ్రెస్ అగ్రనేతలు భేటీ ఇపుడు సంచలన టాపిక్‌గా మారింది. ఢిల్లీలోని 10 జన్‌పథ్ సోనియా నివాసంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రతో సుదీర్ఘ సమయం భేటీ జరిగింది. ఈ భేటీ వివరాలు ఇరువురూ ప్రకటించకపోయినప్పటికీ రానున్న యుపి ఎన్నికల కోసమేనని పార్టీ అంతఃవర్గాలు చెపుతున్నాయి. గడచిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అటు జన్‌సురాజ్, ఇటు కాంగ్రెస్ పార్టీకూడా దారుణ ఫలితాలను చవిచూసాయి. 238 స్థానాల్లో పోటీచేసినా ఒక్కసీటు కూడా పీకె పార్టీ గెలవలేకపోయింది. 61 స్థానాల్లో పోటీచేస్తే కాంగ్రెస్ కేవలంఆరుకే సరి పెట్టుకుంది. అంతకుముందు ఎన్నికలకంటే 13 స్థానాలు తగ్గాయి.గతంలో ప్రశాంత్‌కిశోర్‌లు ఫలితాలు అంతగా రాలేదు. అయితే పంజాబ్‌లో మాత్రం అమరీందర్‌సింగ్ విజయానికి దోహదంచేసింది. బిజెపి అకాలిదళ్‌పై కెప్టెన్ అమరీందర్ ప్రభుత్వం భారీ మెజార్టీతో గెలిచి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. అయితే కాంగ్రెస్ సమాజ్‌వాది పార్టీలు మాత్రంయుపిలో పరాజయం పాలయ్యాయి. నాలుగేళ్ల తర్వాత యుపి ఎన్నికలు కొన్ని నెలల్లోనే వస్తున్నందున మళ్లీప్రశాంత్‌కిశోర్‌కు స్వేచ్ఛనిచ్చి పార్టీకోసం ఆయన సేవలు వినియోగించుకోవాలని చూస్తున్నారు. ప్రియాంక మెదడులో మెదిలిన ఈ ఆలోచనను సోదరుడు రాహుల్, తల్లి సోనియాలవద్దకూడా ప్రతిపాదనకు వచ్చినట్లు సమాచారం.


Vi

## మాతో చెప్పండి

మేము మీకు సాధ్యమైనంత మెరుగైన సేవలను అందించాలని ప్రయత్నిస్తుంటాము. కారణం ఏదైనా సరే, మేము అందించే సేవలతో మీరు సంతృప్తిగా లేకుంటే లేదా ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి మమ్మల్ని సంప్రదించండి. సాధ్యమైనంత త్వరగా మేము పరిష్కరిస్తాము.

**Vi కేర్**

మీరు సంవత్సరంలోని అన్ని రోజులు, అన్ని సమయాలలోనూ అనగా 24 గంటలూ మమ్మల్ని Vi కేర్ పై సంప్రదించవచ్చు. ఏవైనా ఫిర్యాదులు లేదా సర్వీసు అభ్యర్థనలు ఉంటే, దయచేసి మా కస్టమర్ కేర్ నంబర్ 198 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి. మా ఉత్పత్తులు మరియు సర్వీసుల వివరాల కోసం, దయచేసి డయిల్ చేయండి *199# మరియు మీ అకౌంట్ వివరాల కోసం, సాధారణ సమాచారం నంబర్ 199 (టోల్-ఫ్రీ)కి ఫోన్ చెయ్యండి మీ Vi మొబైల్ ఫోన్‌తో. వ్యక్తిగత సహకారం కోసం మీరు మా కాల్‌సెంటర్ ఎగ్జిక్యూటివ్‌తో కూడా మాట్లాడవచ్చు. ఖాతాకు సంబంధించిన సమాచారం, ప్లాన్స్, బిల్లు చెల్లింపులు, మరింత సమాచారం కోసం గూగుల్ ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుంచి Vi యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి. Vi ఖాతా, అత్యుత్తమ ఆఫర్స్, ఇంకా మరెన్నో అప్‌డేట్స్ కోసం 9654297000 పైన వాట్సాప్ ద్వారా మమ్మల్ని సంప్రదించవచ్చు.

**VAS డియాక్టివేటింగ్ ప్రక్రియ**

మీరు సబ్‌స్క్రైబ్ చేసుకున్న వ్యాల్యూ యాడెడ్ సర్వీసులను IVR లేదా SMS ద్వారా సులభంగా డియాక్టివేట్ చేయవచ్చును.

- మీరు మా టోల్-ఫ్రీ నంబర్ 155223కి ఫోన్ చేయవచ్చు. భాషను ఎంచుకున్న తర్వాత, డియాక్టివేట్ ఎంపికతో సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితాను తెలియజేయడం జరుగుతుంది.
- ప్రత్యామ్నాయంగా, మీరు 155223కి STOP అని SMS పంపవచ్చును. బదులుగా సబ్‌స్క్రైబ్ చేసుకున్న అన్ని వ్యాల్యూ యాడెడ్ సర్వీసుల జాబితా SMS ద్వారా పంపించబడుతుంది. మీరు డియాక్టివేట్ చేసుకోవలసిన సర్వీసుని ఎంచుకొని SMS చేయవలెను. మీ SMS అందిన సమయం నుండి 4 గంటలలోపు సర్వీసును డియాక్టివేట్ చేయబడుతుంది.

**సిమ్ వాడుకలో లేని యెడల వినియోగదారునికి సమాచారం**

- వాడుకలో ఉంచని ప్రీపెయిడ్ వినియోగదారులు అంటే, వరుసగా 90 రోజుల వ్యవధి వరకు ఇన్‌కమింగ్/ఔట్‌గోయింగ్ వాయిస్ లేదా వీడియో కాల్ ఔట్‌గోయింగ్ SMS, డేటా వినియోగం లేకుండా మరియు ₹20 లేదా అంతకుమించి బ్యాలెన్స్ ఉంటే, Vi ₹20 డబిట్ చేసి మరియు ఆటోమేటిక్ నంబర్ రిటెన్షన్ స్కీమ్ (ఏఎన్ఆర్ఎస్) కింద వినియోగం లేని వ్యవధిని 1 నెల వరకు పొడిగిస్తుంది.
- బ్యాలెన్స్ ₹20 కంటే తగ్గేంత వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది, దాని తర్వాత నంబర్ శాశ్వతంగా డిస్కనెక్ట్ చేయబడుతుంది.
- ₹20 చెల్లించి వినియోగదారులు డిస్కనెక్షన్ అయిన 15 రోజులలోపు నంబర్‌ని తిరిగి యాక్టివేట్ చేసుకోవచ్చు.
- పోస్ట్‌పెయిడ్ వినియోగదారులు నామమాత్రపు ఛార్జీలు ₹150/3 నెలలకు మాత్రమే చెల్లించి వారి నంబర్‌ని సురక్షితం చేసుకోవచ్చు.

**అప్పీలేట్ అధికారికి ఫిర్యాదు**

Vi కేర్ అందించిన పరిష్కారంతో మీకు సంతృప్తి కలగకుంటే, మా అప్పీలేట్ అధికారి శిరీష్ తుంగారే, కస్టమర్ సర్వీస్ హెడ్‌కి మీరు ఫిర్యాదు చేయవచ్చు, ఫిర్యాదు నంబర్‌ని తెలియజేస్తూ మా కస్టమర్ సర్వీస్ ఏజెంట్స్ ద్వారా 198 (టోల్-ఫ్రీ)/ 9948002240 పై కాల్ చేసి లేదా; appellate.ap@vodafoneidea.comకి ఈమెయిల్ చేసి లేదా శిరీష్ తుంగారే, వొడాఫోన్ ఐడియా లిమిటెడ్ ఆదిత్యా బిర్లా గ్రూప్ మరియు వొడాఫోన్ భాగస్వామ్యం, (CIN - L32100GJ1996PLC030976), Vi, 2వ అంతస్తు, వరుణ్ టవర్స్ II, బేగంపేట్, హైదరాబాద్ - 500016 కి పోస్ట్ చేయడం ద్వారా, మీ ఫిర్యాదు పరిష్కరించబడిన తర్వాత 30 రోజులలోపు అప్పీలేట్ ఫిర్యాదు నమోదు చేయవచ్చు. మీరు ఫిర్యాదు చేసిన ప్రతిసారి డాకెట్ నంబర్ మరియు ఫిర్యాదు పరిష్కరించడానికి పట్టే సమయం, SMS ద్వారా పొందుతారు. మరింత సమాచారం, ఇంకా నియమ మరియు నిబంధనల కోసం www.myvi.inకి లాగ్ ఇన్ అవ్వండి.

**రిజిస్టర్డ్ కార్యాలయం**

వొడాఫోన్ ఐడియా లిమిటెడ్, సుమన్ టవర్, ప్లాట్ నం. 18, సెక్టర్ 11, గాంధీనగర్- 382011, గుజరాత్
ఫో: +91 796671 4000

Vi వెబ్‌సైట్: www.myvi.in
9848012345



## బిజెపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబీన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** బీజేపీ జాతీయ వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా బీహార్ మంత్రిగా ఉన్న నితిన్ నబీన్ సిన్హా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలు సైతం హాజరయ్యారు. మధ్యాహ్నం పాట్నా నుంచి ఢిల్లీ చేరుకున్న నితిన్ నబీన్ ఢిల్లీ విమానాశ్రయంలో సీఎం రేఖా గుప్తా స్వాగతం పలికారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరుకున్న నితిన్ నబీ, డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ విగ్రహాల వద్ద పుష్పాలు ఉంచి నివాళులర్పించిన అనంతరం నితిన్‌నబీన్ కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అమిత్ షా స్వయంగా తొడ్కొని వెళ్లి కుర్చీలో కూర్చొబెట్టారు.

బాధ్యతలు స్వీకరించిన అనంతరం పుష్పాలు అందించి అభినందనలు తెలిపారు. అంతకుముందు ఆదివారమే బీహార్‌కు చెందిన 45 ఏళ్ల నితిన్ నబీన్ సిన్హాను పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమించినట్టు బీజేపీ ప్రకటించింది. ఈ మేరకు పార్లమెంటరీ బోర్డు నిర్ణయించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ ప్రకటించారు. రాష్ట్రాల్లో కూడా జాతీయస్థాయిలో ఇలాంటి నియామకం ఇది రెండోసారి. గతంలో నడ్డా కూడా ఇలాంటి పదవిలోకే మొదట వచ్చారు. ప్రస్తుతం జాతీయ అధ్యక్షుడిగా ఆయన పదవీకాలం ఇప్పటికే ముగియగా పొడిగింపులో ఉన్నారు.

రాబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీహార్ సరిహద్దుల్లోని బెంగాల్ ప్రాంతంలో ప్రభావం చూపే ఉద్దేశంతో ఇప్పుడు సిన్హాను అనూహ్యంగా తెరమీదకి తెచ్చినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. వచ్చే జనవరి 14 తర్వాత సిన్హాను లాంఛనంగా పార్టీ అధ్యక్షుడిగా ఎన్నుకోనున్నట్లు తెలుస్తోంది.

ఏప్రిల్‌లో జరగబోయే పార్టీ జాతీయ మండలి సమావేశం ఆయన ఎన్నికను ధ్రువీకరించనుంది. బీహార్‌లోని కాయస్థ సామాజికవర్గానికి చెందిన నబీన్ సిన్హాకు ఆరెస్సెస్ నేపథ్యం ఉంది. ఎన్నికల్లో బీహార్‌లోని బాంకీపూర్ నుంచి ఐదోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రముఖ సినీనటుడు శత్రుఘ్నసిన్హా కుమారుడు లవసిన్హాపై 84వేల ఓట్ల భారీ ఆధిక్యంతో విజయం సాధించారు. అంతకుముందు పార్టీ యువమోర్చా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఛత్తీస్‌గఢ్ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా పనిచేసి అక్కడ బీజేపీని అధికారంలోకి తేవడంలో కీలకపాత్ర పోషించారు. ఆయన తండ్రి నబీన్‌కిషోర్ ప్రసాద్ సిన్హా బీహార్ బీజేపీలో పెద్దనేతగా గుర్తింపు పొందారు.

2005లో తండ్రి ఆకస్మిక మరణంతో నితిన్ 26 ఏళ్ల వయసులో రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2006లో జరిగిన ఉప ఎన్నికల్లో తొలిసారి గెలిచిన ఆయన ఆ తర్వాత, ఎన్నడూ ఓటమి చవిచూడలేదు. 1980 మే 23న రాంచీలో జన్మించిన నబీన్‌సిన్హా విద్యాభ్యాసం ఢిల్లీలో పూర్తయింది.

# రాష్ట్రంలో కొద్దిగా తగ్గిన చలితీవ్రత

### ఆరు జిల్లాలకే పరిమితమైన సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు

### ఆసిఫాబాద్‌లో 7.6, సంగారెడ్డిలో 8.2, ఆదిలాబాద్‌లో 8.9 అత్యల్ప ఉష్ణోగ్రతల నమోదు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో చలి తీవ్రత కొంతమేర తగ్గింది. మూడు రోజులతో పోలిస్తే పరిస్థితులు కొంత మెరుగయ్యా యి. మూడు రోజుల క్రితం 28 జిల్లాలలో వున్న సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు సోమవారం నాడు ఆరు జిల్లాలకు తగ్గాయి. రాష్ట్రంలో అత్యల్ప ఉష్ణో గ్రతలు ఆసిఫా బాద్‌లోని సిర్పూర్‌లో 7.6గా వుండగా దీని తరువాత సంగారెడ్డిలోని కోహీర్‌లో 8.2, దీని తరువాత ఆదిలాబాద్‌లోని భీంపూర్‌లో 8.9గా వుంది.

మిగతా జిల్లాలలను చూస్తే రంగా రెడ్డిలోని మొయినాబాద్‌లో 9.4, కామా రెడ్డిలోని గాంధారిలో 9.6, వికారాబాద్‌లోని మోమిన్ పే ట్‌లో 9.6, నిర్మల్‌లోని పెంబిలో 10, నిజామా బాద్‌లోని సాలూరాలో 10.1, సిద్దిపేట్‌లోని అక్బర్ పేట్‌లో 10.2, మెదక్‌లోని ఎల్దుర్తిలో 10.4, మేడ్చల్‌లోని ఉప్పల్‌లో 10.6, నారా యణ్‌పేట్‌లోని నారాయణ్‌పేట్ పట్టణంలో 10.9, సిరిసిల్లాలోని రుద్రంగి లో 10.9, భువనగిరిలోని రాజాపేట్ లో 10.9, హనుమకొంలోని ఆత్మకూర్‌లో 11, జగిత్యాలలోని ఎండపల్లిలో 11, మంచిర్యాల్‌లోని వేంపల్లిలో 11.1, భూపాల పల్లిలోని ముత్తారంలో 11.1, పెద్దపల్లిలోని రామగిరిలో 11.1, ములుగులోని తాడ్వాయిలో 11.2, వరంగల్‌లోని నెక్కొండలో 11.4, జనగాం లోని బచ్చన్నపేట్‌లో 11.4, మహబూబ్‌నగర్‌లోని మిడ్జిల్‌లో 11.5, నాగర్ కర్నూల్‌లోని కల్వకుర్తిలో 11.6, కరీంనగర్‌లోని చిగురుమామిడిలో 11.7, హైదరాబాద్‌లోని తిరుమల్‌గిరిలో 11.9, నల్లగొండలోని చింతపల్లెలో 12, మహబూ బాబాద్‌లోని గంగారంలో 12.1, కొత్తగూడెంలోని గుండాలలో 12.2, గద్వాల్‌లోని లీ జాలో 13.1, వనపర్తిలోని రేవల్లిలో 13.4, ఖమ్మంలోని ఎంకూరులో 13.5, సూర్యాపేట్‌లోని చిల్కూరులో 13.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. రాష్ట్రంలో ఈ సమయం లో సగటు ఉష్ణోగ్రతలు 17 డిగ్రీలుగా ఉండాల్సి వుండగా 13 డిగ్రీలుగా వుంది. మొత్తంమీద నాలుగు డిగ్రీల ఉషోగ్ర తలు నమోదయ్యాయి. గత యేడాది ఇదే రోజున కొన్నిచోట్ల 6.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈ ఏడాది అంతకన్నా కొంత పెరిగి ఆసిఫాబాద్‌లో 7.6గా నమోదయింది.

# చట్టసభల్లో ఒబిసి రిజర్వేషన్లకు దేశవ్యాప్త ఉద్యమం

### రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్ డిసెంబరు 15, ప్రభాతవార్త :** చట్టసభలో ఒబిసిలు ప్రజల ఆకాంక్ష అయిన రాజకీయ రిజర్వేషన్లు సాధించుకునేందుకు అన్ని రాజకీయ పార్టీల్ని సమ న్వయపరచుకొని దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. అఖిల భారత ఒబిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని ఏపీ భవన్లో జరిగిన జాతీయస్థాయి ఓబీసీ సెమినార్‌లో ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా పా ల్గొని ప్రసంగించారు. మాట్లాడుతూ దేశంలో మహిళలకు రిజర్వేషన్ కల్పిం చేందుకు కేంద్ర ప్రభుత్వం విధాన నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో చట్టసభల్లో కూడా ఓబీసీలకు రిజర్వేషన్ కల్పించాలని ఓబీసీ వర్గాల నుండి దేశవ్యాప్తంగా ఒత్తిడి పెరుగుతుందని అన్ని రాజకీయ పార్టీలు దీనికోసం సహకరించి దేశవ్యాప్త రిజర్వేషన్ కల్పించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విధానాన్ని తీసు కోవాలని కోరారు. కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాట్లు సాధించి తీరుతామని కృష్ణయ్య హామీ ఇచ్చారు స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు తెలంగాణలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని బీసీ సంఘం బీసీ సంఘాల డిమాండ్ ను ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దృష్టి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. జాతీయ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకాన్ని దేశవ్యాప్తంగా ఒబిసిలోని అన్ని కులాలకు వర్తింపజేసే విధంగా కేంద్ర మంత్రులతో చర్చిస్తానని ఆర్ కృష్ణయ్య పేర్కొ న్నారు. బీసీ వర్గాల్లో వచ్చినట్లు రాజ కీయ చైతన్యం దేశ వ్యాప్తంగా మరో విప్లవా నికి దారి తీయ నున్నదని దీన్ని ఆయా రాష్ట్రాల్లో ఉన్న టువంటి ప్రభు త్వాలు గుర్తించకపోతే బీసీ వర్గాల ప్రజలు తిరుగుబాటు చేస్తారని ఆర్ కృష్ణయ్య పేర్కొన్నారు. బీసీల చట్ట సభల్లో రిజర్వేషన్ అంశం మీద అన్ని రాజకీయ పార్టీలు ఎందుకు మాట్లా డటం లేదని కృష్ణయ్య ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడు పార్లమెంట్లో ఓబీసీ వర్గాల సంక్షేమం అభి వృద్ధి చట్టసభలలో రిజర్వేషన్ కల్పనపై మాట్లాడక పోవడం శోచనీయమన్నారు.



ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

మాజీ రాజ్యసభ సభ్యుడు వి. హనుమంతరావు మాట్లా డుతూ పార్టీలు జెండాలు పక్కనపెట్టి బిసి డిమాండ్లు చట్టసభల్లో రిజర్వేషన్ సాధన కోసం బీసీ ప్రజా ప్రతినిధులు, పార్టీలు నేతలంతా ఒకే తాటిపైకి కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చంద్రబాబునాయుడు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని వి హనుమంతరావు డిమాండ్ చేశారు. బీసీల హక్కుల కోసం ఆర్.కృష్ణయ్య చేస్తున్న పోరాటాన్ని అన్ని రాజకీయ పార్టీలు బలపరు స్తున్నా యని, వారు మరింతగా బీసీ ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని పేర్కొన్నారు.

అఖిల భారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు అంగిరేకుల వరప్రసాద్‌యాదవ్, బీసీ కమిషన్ తెలంగాణ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, అఖిలభారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి ఏపనగండ్ల శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోసిబాబు రాష్ట్ర పదాధికారులు బత్తుల వెంకటేష్ జోడి గణపతి గణపతి సిహెచ్ శ్రీనివాసరావు ఆదిలక్ష్మి మనుబర్తి లలిత అంకమ్మ రమణ కుమారిధనలక్ష్మి గంట లక్ష్మి జూలీ నాగూర్ బి రాణి సంజయ్‌కుమార్ నేషనల్ నవగ్రంతి పార్టీ వ్యవ స్థాపక అధ్యక్షుడు కనకం శ్రీనివాసరావు పెద్దలు ప్రసంగించారు. ఈ జాతీయ స్థాయి సదస్సులో చట్టసభలో ఒబిసి రిజర్వేషన్ కల్పిం చాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమో దించారు.

## ఆగని సైబర్ నేరగాళ్ల మోసాలు

### హైదరాబాద్‌లో వృద్ధురాలికి రూ.2 కోట్ల టోకరా

**హైదరాబాద్, డిసెంబర్ 15, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల మోసాలు ఆగడం లేదు. వయోవృద్ధులను లక్ష్యం చేసుకుని అనేక రకాలుగా మోసాలకు పాల్ప డుతూ వారి నుంచి కోట్లాది రూపాయలు కాజేస్తున్నారు. ఇదే క్రమంలో హైదరాబాద్‌లో 75 యేళ్ల ఓ వృద్ధురాలిని టెలికాం శాఖ అధికారుల పేరిట బెదిరించి నీ భర్త మానవ అక్రమ రవాణా కేసులో వున్నట్లు నమ్మించి రెండు కోట్ల రూపాయలను కాజేశారు. వివరాలు ఇలావున్నాయి. నగరంలోని బంజారాహిల్స్‌కు చెందిన వృద్ధురాలికి వారం రోజుల క్రితం గుర్తు తెలియని నేరగాళ్లు ఫోన్‌చేసి తాము టెలికాం శాఖ అధికారులమని నమ్మించారు. అనం తరం మీ భర్త మానవ అక్రమ రవాణా కేసులో నిందితుడుగా వున్నాడని బెదిరిం చారు. ఈ కేసు నుంచి బయటపడాలంటే రెండు కోట్ల రూపాయలు తాము సూచించిన ఖాతాలకు పంపాలని బెదిరించారు. మొదట వీరి మాట లను ఆ వృద్ధురాలు నమ్మలేదు. అయితే సైబర్ నేరగా ళ్లు పదే పదే ఫోన్ చేసి బెదరించడంతోపాటు తమ మాటలు వినకుంటే మీ భర్తను అరెస్టు చేస్తామని హెచ్చరించారు. దీంతో ఆమె4 రోజుల్లో రెండు కోట్ల రూపా యలు సైబర్ నేరగాళ్ల ఖాతాలకు పంపారు. దీని తరువాత ఫోన్‌లు చేసిన నేరగాళ్ల ఫోన్‌లను స్విచాఫ్ చేయడంతో అనుమానం వచ్చిన ఆ వృద్ధురాలు దీనిపై సైబర్‌క్రైం పోలీసులకు ఫిర్యాదుచేశారు. దీనిపై పోలీసులు విచారణ చేబట్టారు.

## 2029 ఎన్నికల్లో పోటీ చేస్తాం

### జాగృతిని రాజకీయ పార్టీగా మార్చే దిశగా సంకేతాలు: కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 15:** జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన రాజకీయ భవిష్యత్తుపై కీలక ప్రకటన చేశారు. 2029లో జరిగే ఎన్నికల్లో తాను కచ్చితంగా పోటీ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఎక్స్ వేదికగా ఆమె నెటిజన్లతో ఆస్క్ కవిత పేరుతో క్వశ్చన్ అవర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెటిజన్లు అడిగిన పలు ప్రశ్నలకు ఓపికగా సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా ఓ నెటిజన్.. 'మీ కొత్త పార్టీ పేరు ఏంటి?' అని ప్రశ్నించగా, 'ఎలా ఉండాలో మీరే చెప్పండి' అంటూ కవిత సమాధానమిచ్చారు. ఈ వ్యాఖ్య లు రాజకీయవర్గాల్లో ఆసక్తిని రేకెత్తించాయి. త్వరలోనే జాగృతి సంస్థ కార్యకలా పాలను గ్రామస్థాయి వరకు విస్తరి స్తామని, ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆమె తెలిపారు. జాగృతి సంస్థ ద్వారానే ఎన్నికల బరిలో నిలవ బోతున్నట్లు పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. 2047 నాటికి దేశ ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత విద్య, వైద్యం అందించడమే తన జీవిత లక్ష్యమని కవిత పునరుద్ఘా టించారు. ఇదే తన విజన్, మిషన్ అని ఆమె పేర్కొన్నారు. కవిత తాజా ప్రకటనతో ఆమె భవిష్యత్ రాజకీయ ప్రణాళికలపై చర్చ మొదలైంది.

## మొయినాబాద్ ఫాంహౌస్‌లో బర్త్‌డే పార్టీ రగడ ఉదంతం

### దివ్వెల మాధురి బంధువుకు పోలీసుల నోటీసులు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** నగర శివార్లలోని మొయినాబాద్‌లో ఓ ఫాంహౌస్‌లో ఇటీవల జరిగిన బర్త్‌డే పార్టీ వివాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దీనికి సంబంధించి ఎపిలోని అమలాపురం నివాసి పార్థసారథికి నోటీసులు జారీ చేశారు. వైసిపి బహిష్కృత ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ సన్నిహితురాలు దివ్వెల మాధురికి సమీప బంధువైన పార్థసారథి జన్మదిన వేడుకల కోసం ఈ ఫాంహౌస్‌లో వేడుకలు నిర్వహించడం తెలి సిందే. ఇదే రోజున దివ్వెల మాధురి జన్మదినం కూడా రావడంతో పార్థసారథి వేడుకలను మరింత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు దువ్వాడ శ్రీనివాస్‌తోపాటు దివ్వెల మాధురి కూడా హాజరైన సమయంలో పోలీసులు దాడులుచేసి విదేశీ మద్యం బాటిళ్లు, హుక్కా పైపులు ఇతర అనుమతి లేని వస్తువులను జప్తు చేశారు. దీనిపై ఇప్పటికే దివ్వెల మాధురిసహా పలువురిని విచారించిన పోలీసులు తాజాగా పార్థసారథికి నోటీసులు జారీ చేశారు. దీనిపై కోర్టు విచారణకు హాజరుకావాలని అందులో పేర్కొన్నారు.

వాణిజ్యం



# 562.13 బిలియన్ డాలర్లకు పెరిగిన ఎగుమతులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** భారత్‌నుంచి గడచిన ఏడునెలల కాలంలోజరిగిన ఎగుమతులు 562.13 బిలియన్ డాలర్లకు చేరాయి. అంతకుముందు ఏడాది ఏప్రిల్ నవంబరు మధ్య కాలంలోజరిగిన ఎగుమతులు 533.16 బిలియన్ డాలర్లతోపోలిస్తే 5.43శాతం పెరిగాయని వాణిజ్యమంత్రిత్వశాఖ స్పష్టంచేసింది. విలువలు, పరిమాణం పరంగాచూస్తే సానుకూల వృద్ధి ఉందని నవంబరులో మరింత స్పష్టం అయినట్లు కేంద్రం వెల్లడించింది. ఎగుమతుల్లో 22.61శాతం అమెరికా, చైనా 90.12శాతం, స్పెయిన్ 181.33శాతం, యుఎఇ 13.16 శాతంగా ఉన్నాయి. టాంజానియాకు కూడా 126.36శాతం ఎగుమతులు జరిగినట్లు తెలిపింది. మొత్తం దిగుమతులనుచూస్తే నవంబరులో 80.63 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. మైనస్ 0.60శాతం ప్రతికూల వృద్ధిని నమోదుచేసింది. ఏప్రిల్, నవంబరు నెలల్లో ఎగుమతుల సమిష్టి విలువలు 292.07 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది 284.60బిలియన్ డాలర్లుగా ఉంది. 2.62శాతం వృద్ధిని నమోదుచేసింది. పెట్రోలియమేతర ఉత్పత్తుల ఎగుమతులు ఈ కాలంలో 254.08 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. గత ఏడాది 240.02 బిలియన్ డాలర్లతోపోలిస్తే 5.86శాతం వృద్ధి ఉన్నట్లు కేంద్రం గుర్తించింది. అత్యధికశాతం ఇంజినీరింగ్ ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులు, జెమ్స్ అండ్ జ్యూయెలరీ, డ్రగ్స్, ఫార్మాక్యూటికల్స్, పెట్రోలియం ఉత్పత్తులే అధికంగా ఉన్నాయి. ఇంజినీరింగ్ ఉత్పత్తులు 23.76శాతం వాటాతో ఉన్నాయి. 11.01 బిలియన్ డాలర్లమేర జరిగితే ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల ఎగుమతులు 38.96శాతం పెరిగి 3.46బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. జెమ్స్ అండ్ జ్యూయెలరీ ఉత్పత్తుల ఎగుమతులు 27.80శాతంపెరిగి 2.07 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. డ్రగ్స్ ఫార్మా ఉత్పత్తుల ఎగుమతులు 20.91శాతం పెరిగి 2.61పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు 11.65శాతంపెరిగి 3.93 బిలియన్ డాలర్లకు చేరాయి.

# సెన్సెక్స్, నిఫ్టీలకు నష్టాల బోణీ!

### విదేశీ పెట్టుబడులు విత్‌డ్రా, రూపాయి క్షీణతలే మూలం



**ముంబయి, డిసెంబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు వారం ప్రారంభంలో నష్టాలు చవిచూసాయి. భారత్ -అమెరికా వాణిజ్య ఒప్పందంపై అనిశ్చితి, విదేశీ పెట్టుబడుల విత్‌డ్రా కొనసాగడం, డాలర్‌తో పోలిస్తే రూపాయి చారిత్రాత్మక కనిష్ఠ స్థాయికి పడిపోవడంతో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. గత సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 84,891.75 పాయింట్ల నష్టాల్లో మొదలైంది. ఆ తర్వాత మార్కెట్లు కోలుకొని లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఆ తర్వాత అమ్మకాలతో మార్కెట్లు మళ్లీ ఒత్తిడికి గురయ్యాయి. ఇంట్రాడేలో 85,278.63 పాయింట్ల గరిష్టానికి చేరిన సెన్సెక్స్ 85,267.66 పాయింట్ల కనిష్టానికి చేరాయి. చివరకు 54.30 పాయింట్లు తగ్గి 85,213.36 వద్ద ముగిసింది. నిఫ్టీ 19.65 పాయింట్లు తగ్గి 26,027.30 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,067 షేర్లు లాభపడ్డాయి. 1,864 షేర్లు పతనమయ్యాయి. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఐటీసీ, హెచ్‌సీఎల్ టెక్నాల జీస్, హెచ్‌యూఎల్, ట్రెంట్ నిఫ్టీలో అత్యధిక లాభాలను ఆర్జించాయి. ఓఎన్‌జీసీ, ఎంఅండ్ఎం, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఐషర్ మోటార్స్, జేఎస్‌డబ్ల్యు స్టీల్ వంటి కంపెనీలు నష్టపోయాయి. రంగాల పరంగా పిఎస్‌యూ బ్యాంక్, మీడియా, ఐటీ, ఎఫ్ఎంసీజీ, కన్స్యూమర్ డ్యూర బుల్స్ 0.3 నుంచి ఒకశాతం వరకు పెరిగాయి. ఆటో, ఫార్మా, టెలికాం 0.5 నుంచి ఒకశాతం వరకు తగ్గాయి. బిఎస్‌ఇ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియగా స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 0.4శాతం పెరిగింది. ఇక వాణిజ్యలోటు ఐదునెలల కనిష్టానికి అంటే 24.53 బిలియన్ డాలర్లుగా నమోదయింది. వాణిజ్య ఎగుమతులు నవంబరులో 38.13 బిలియన్ డాలర్లు జరిగాయి. అలాగే ఇదిగుమతులు కూడా 62.66 బిలియన్ డాలర్లవరకూ ఉన్నాయి. ముందునెలతో పోలిస్తే గణనీయంగా దిగుమతులు తగ్గాయి. ఇక టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం నవంబరులో 0.32శాతానికి నమోదయింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 90.73గా నమోదుకావడం కూడా మార్కెట్ల క్షీణతకు ఒక కారణం. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు 1.18శాతం పెరిగి రూ.1,35,200గా నమోదయ్యాయి. పదేళ్ల యుఎస్‌బాండ్లు 0.64శాతం క్షీణించి 4.168శాతానికి చేరాయి. బ్రెంట్‌ముడిచమురు ఫిబ్రవరినెల సెటిల్‌మెంట్లు ఏడు సెంట్లు తగ్గి బ్యారెల్‌కు 61.05 డాలర్లుగా లావాదేవీలు నడిచాయి.

## ఆసియాపసిఫిక్‌లో భారత్ లీడ్!

### 2026 జిడిపి 6.6%..ద్రవ్యోల్బణం కూడా 4.2%

### మాస్టర్‌కార్డ్ ఎకనమిక్ ఇన్‌స్టిట్యూట్ అంచనా



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ఆసియావసిఫిక్‌ప్రాంత ఆర్థిక వ్యవస్థల్లో భారత్ జిడిపివృద్ధి టాప్ స్థాయిలో నిలుస్తుందని మాస్టర్‌కార్డ్ నివేదిక విడుదలచేసింది. జిడిపి వృద్ధి 6.6శాతంగా ఉంటుందని, ద్రవ్యోల్బణం కూడా 4.2శాతంగా మాత్రమే ఉండవచ్చని సోమవారం నివేదిక విడుదలచేసింది. దేశీయంగా డిమాండ్ పటిష్టం కావడం, మానిటరీ పాలసీ నిర్ణయాలు సరళీకృతం, పన్నులరంగంలో సంస్కర ణలు, జిఎస్టీ క్రమబద్ధీకరణ, అంతర్జాతీయ కమోడిటీ ధరలు దిగువ స్థాయిలోనే ఉండటం వంటివి భారత్ జిడిపి వృద్ధికి దోహదకారి అవుతు న్నాయని మాస్టర్‌కార్డ్ ఎకనమిక్స్ ఇన్‌స్టిట్యూట్ ప్రకటించింది. దేశీ యంగా భౌగోళిక పరిస్థితులు అనుకూలించడం, ర్యాపిడ్ డిజిటై జేషన్, టెక్నికల్ అడ్వాన్స్‌మెంట్లువంటివి భారత్ శరవేగంగా అభివృద్ధి చెందు తున్న దేశంగా మారుస్తున్నదని, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను రెండు, మూడోశ్రేణి నగరాలకు సైతం విస్తరిస్తోందని నివేదికలో విశ్లేషించారు. ప్రత్యేకించి పర్యాటకం కీలక వృద్ధికారకమని గోవా, రిషికేష్, అమృత్ సర్‌లకు ఎక్కువ పర్యాటకులు వస్తున్నట్లు తేల్చింది. అంతర్జాతీయంగా జిడిపి వృద్ధి స్వల్పంగా ఉంటుందని, 2026లో 3.1శాతంగా ఉంటుం దని, 2025లో 3.2శాతం కంటే స్వల్పంగా తగ్గుతుందని తేల్చింది. బిజినెస్ లావాదేవీల్లో కృత్రిమమేధ కీలకం అవుతున్నదని అంచనా వేసింది. సాంకేతిక ఆధునీకరణ, వాణిజ్య సమన్వయాలు భారీగా పెరుగుతున్నప్పటికీ ఆసియా పసిఫిక్‌లో సూక్ష్మ ఆర్థిక పరిస్థితులు ప్రోత్సాహకరంగా ఉన్నట్లు మాస్టర్‌కార్డ్ ఎకనమిక్ ఇన్‌స్టిట్యూట్ ఆసియా పసిఫిక్ ఆర్థికవేత్త డేవిడ్ మాన్ పేర్కొన్నారు. ఆగ్నేయాసియా దేశాలు,చైనా మెయిన్‌ల్యాండ్ ప్రాంతాలు ఆర్థికరంగపరంగా మరింత విస్తరణ దిశకకు పోతున్నట్లు వెల్లడించారు.



## టోకు ధరల సూచీ ద్రవ్యోల్బణం 0.32% మాత్రమే

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** టోకు ధరల సూచీ ద్రవ్యోల్బణం నవంబర్‌లో 0.32శాతంగా నమోదయింది. అదే సూచీ అక్టోబర్‌లో 1.21శాతానికి తగ్గిన విషయం తెలిసిందే. గతేడాది నవంబర్‌లో ఈ రేటు 2.16శాతంగా నమోదైంది. నెలవారీ ప్రాతిపదికన పప్పులు, కూరగాయల వంటి ఆహార పదార్థాల ధరలు పెరగడంతో టోకు ద్రవ్యోల్బణంలో కొంత మెరుగైంది. నవంబరు 2025లో ద్రవ్యోల్బణం ప్రతికూల స్థాయిలో ఉండడానికి ప్రధాన కారణం ఆహార పదార్థాలు, ముడి పెట్రోలియం, సహజ వాయువు, ప్రాథమిక లోహాల నిర్మాణం, విద్యుత్ ధరలు తగ్గడమే అని పరిశ్రమల శాఖ వెల్లడించింది. నవంబర్‌లో ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం 4.16 శాతంగా ఉండగా అక్టోబర్‌లో ఇది 8.31 శాతంగా ఉంది. నవంబర్‌లో కూరగాయలలో ద్రవ్యోల్బణం 20.23 శాతంగా ఉండగా అక్టోబర్‌లో 34.97 శాతంగా ఉంది. నవంబర్‌లో పప్పుధాన్యాల్లో ద్రవ్యోల్బణం 15.21 శాతంగా ఉండగా బంగాళదుంప, ఉల్లిపాయల్లో వరుసగా 36.14 శాతం, 64.70 శాతంగా నమోదైంది. తయారీ వస్తువులపరంగా అక్టోబరులో 1.54 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం నవంబరులో 1.33 శాతానికి తగ్గింది. ఇంధనం, విద్యుత్ ధరలు అక్టోబర్‌లో 2.55 శాతంతో పోలిస్తే, 2.27 శాతం ప్రతికూల ద్రవ్యోల్బణం నమోదైంది. పెరుగుతున్న ఆహార ధరల కారణంగా నవంబరులో రిటైల్ ద్రవ్యోల్బణం రికార్డు కనిష్ట స్థాయి 0.25 శాతం నుంచి స్వల్పంగా పెరిగి 0.71 శాతానికి చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తక్కువ ద్రవ్యోల్బణం కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను 1.25 శాతం పాయింట్లు తగ్గించింది. ఈ నెల ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యోల్బణ అంచనాను అంతకుముందు 2.6 శాతం నుంచి 2 శాతానికి తగ్గించింది. రిజర్వ్ బ్యాంక్ ప్రధానంగా రిటైల్ ద్రవ్యోల్బణాన్ని పర్యవేక్షించడం ద్వారా వడ్డీ రేట్లను నిర్ణయిస్తుంది. ఈ నెల ప్రారంభంలో ఆర్‌బిఐ కీలక పాలసీ వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్లు కోత విధించి 5.25 శాతానికి తగ్గించింది.

## ఒక్క నెలలోనే 270 వాణిజ్య డీల్స్

### బిజినెస్ చరిత్రలోనే అత్యధికం

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** వాణిజ్య పరంగా భారత్‌లో నవంబరు ఒక్క నెలలోనే 270 వాణిజ్య డీల్స్ జరిగాయి. 11.4 బిలియన్ డాలర్ల మేర ఈ డీల్స్ ఉన్నట్లు తేలింది. అక్టోబరుతో పోలిస్తే 24శాతం పెరిగాయి. ప్రైవేటు మార్కెట్లు, మెర్జర్స్ అండ్ అమాల్గమేషన్స్ పరంగాచూస్తే విలువ లపరంగా కొంత తగ్గినా బిగ్‌టికెట్ విలీనాలుపెరిగాయి. రిటైల్, బ్యాంకింగ్, ఐటిరంగాల్లో చెప్పుకోదగిన కార్యకలాపాలు నమోదయ్యాయి. ఇన్వెస్టర్లలో విశ్వాసం పెరగడం దేశీయ లావాదేవీలు, మిడ్‌సైజ్ ఇన్వెస్ట్‌మెంట్లు ఎక్కువ ఉన్నట్లు తేలింది. గతంలో ఎన్నడూలేనంతగా 270 డీల్స్‌జరిగాయని గ్రాంట్ థార్టన్ భారత్ వెల్లడించింది. మొత్తంవిలువలపరంగా ఈ డీల్స్ గత అక్టో బరుతో పోలిస్తే 32శాతం తగ్గాయి. 11.4 బిలియన్ డాలర్లు మాత్రమే నమోదయ్యాయి. ప్రైవేటు ఈక్విటీ, విలీనాలు పరంగాచూస్తే ప్రైవేటు కార్యకలాపాల్లో 252 డీల్స్ 6.7 బిలియన్ డాలర్లవద్ద ముగిసాయి. ఇక మెర్జర్లు, అమాల్గమేషన్ల పరంగాచూస్తే 99 డీల్స్ అన్నీ కూడా దేశీయం గానే జరిగాయి. రిటైల్, బ్యాంకింగ్, ఐటి, రియల్ ఎస్టేట్ రంగాల్లోనే ఈ డీల్స్ ఎక్కువ జరిగాయి. ఇక 11 ఐపిఒలద్వారా 3.7 బిలియన్ డాలర్లు సమీకరిస్తే సంస్థాగత ఇన్వెస్టర్ల పోర్టుఫోలియోనుంచి 1.1 బిలియన్ డాలర్లు సేకరించారు. రిటైల్ అండ్ కన్సూమర్‌రంగంలో 47 డీల్స్‌జరిగాయి, బ్యాంకింగ్ ఆర్థికసేవల్లో 1.6 బిలియన్‌డాలర్లమేర డీల్స్‌జరిగితే బ్రూక్‌ఫీల్డ్ ఆర్లిగా వంటి సంస్థలతో రియల్‌ఎస్టేట్ డీల్స్‌భారీగా ఉన్నాయి. ఐటి, ఐటి ఆధారిత సేవలరంగాల్లో విలువల ఆధారిత డీల్స్ పెరిగాయి.

## పసిడిధరల్లో భారీ మార్పులు



**ముంబయి, డిసెంబరు 15:** బంగారం వెండిధరలు సోమవారం గణనీయంగాపెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్ ధోరణులు సానుకూలం కావడం, అమెరికా డాలర్ క్షీణించడం వల్లనే కూడా ధరలు పెరిగినట్లు తెలుస్తోంది. ఎంసిఎక్స్‌లో ఫిబ్రవరి పసిడి ఫ్యూచర్లు 0.72శాతం పెరిగి రూ.1,34,580 గ్రాములుగా ట్రేడ్ అవుతున్నాయి. వెండిదరలు కూడా మార్చి కాంట్రాక్టుధరలు పటిష్టంగా ఉన్నాయి.1.36శాతంపెరిగి రూ.1,95,466లకు చేరింది. ఎంసిఎక్స్‌లో ఫిబ్రవరి ఫ్యూచర్లు సుమారుగా 2800 రూపాయలు పెరిగాయి. రెండుశాతంగా ఉన్నట్లు అంచనా. పదిగ్రాముల బంగారం రికార్డు గరిష్ఠం అంటే రూ.1,35,263లు కూడా పలికింది. ఎగువస్థాయిలో కొంత లాభాల స్వీకరణ జరిగి 0.82శాతం ఎగువన రూ.1,33,551లకు చేరింది. వెండిధరలు కూడా జీవనకాల గరిష్టానికి చేరింది. ఎంసిఎక్స్‌లో వెండిధరలు మార్చి కాంట్రాక్టులు రూ.2700 పెరిగాయి. ఆల్‌టైమ్ గరిష్టానికి అంటే రూ.2,01, 615లుగా పలికింది. చివరకు 3.33శాతం దిగువన రూ.1,92,318లుగా పలికింది. అమెరికా బాండ్ల రాబడులు తగ్గడం, డాలర్ క్షీణత వల్లనే ఈ లాభాలు వచ్చినట్లు నిపుణులు చెపుతున్నారు. పదేళ్ల యుఎస్ ట్రెజరీ బాండ్లు దిగువకు చేరి 4.18శాతానికి నమోదయ్యాయి. వడ్డీరేట్ల అంచనాలతోపాటు ఇతరత్రా సెంట్రల్ బ్యాంకులు భారీగా కొనుగోలుచేయడం, పసిడి మార్కెట్‌లోకి గణనీయంగా పెట్టుబడులు రావడం, బంగారం వెండి ఎక్స్చేంజి ట్రేడెడ్ ఫండ్స్‌లో కూడా పెట్టు బడులు పెరగడం వంటివి ధరల పెరుగుదలకు కారణం అయ్యాయి. వీటికితోడు భౌగోళిక ఉద్రిక్తతలు, ప్రపంచ ఆర్థిక ముఖచిత్రం కొంత అనిశ్చితి, అమెరికా ట్యారిఫ్‌లు కూడా ధరల పెరుగుదలకు ఒకకారణం అని బులియన్ నిపుణులు చెపుతున్నారు.


నర్సమ్మ

# గిరిజన గ్రామాల్లో వైద్య సేవలు అందిస్తూ..

పేద కుటుంబం. భర్త చనిపోయాడు, చేతిలో చంటిబిడ్డ. అయినా బిడ్డని తీర్చిదిద్దారు... నర్సమ్మ ఆమె కష్టం తన కుటుంబాన్నే బాగు చేయలేదు... జీవితాల్నీ మెరుగుపరుస్తోంది. కాబట్టే ప్రభుత్వ గుర్తింపూ పొందారామె. అంతలా చేశారంటే..

తెల్లవారడం ఆలస్యం... భుజానికి బ్యాగును తగిలించుకుని బయల్దేరతారు నర్సమ్మ. అడవుల్లో, పారే నీటిని దాటి చీరలోనే మైళ్ల దూరం నడుస్తారు. ఈమె ఆశ సామగ్రితో పల్లెలకు వెళతారు. అక్కడి భార్యాభర్తలను కూర్చోబెట్టి అవగాహన కల్పిస్తారు. దేనిమీదో తెలుసా... కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోమని. అది కూడా మగవాళ్ళని! బాగా చదువుకున్నవాళ్లే వెసక్టమీకి ఒప్పుకోరు. వంధత్వం వస్తుందని భావిస్తుంటారు. మారుమూల పల్లెల వాళ్లు ఊరుకుంటారా? అయినా ఆమె ప్రశాంతంగా, ఓపిగ్గా దాని గురించి వివరిస్తారు.'ఇక్కడ కుటుంబ నియంత్రణ తెలియదు. పేద కుటుంబాలు, పెరిగే పిల్లల సంఖ్యతో మరింత పేదరికంలోకి కూరుకుపోతుంటారు. పోనీ అవగాహన ఉన్నా ఆడవాళ్లకే చేయిస్తుంటారు. తరవాత సరిగా విశ్రాంతి దొరక్క వాళ్లేమో బలహీనమవుతుంటారు. అదే మగవాళ్లది సులువైన ప్రక్రియ, సురక్షితం కూడా. ఇదే భార్యాభర్తలిద్దరికీ అర్థమయ్యేలా చెబుతుంటా' అంటారు నర్సమ్మ. ఒడిశా, కొరాపుట్ ఘాటీ మటీ అనే మారుమూల ప్రాంతం ఆమెది. బిడ్డకి నెలల వయసు ఉన్నప్పుడే భర్తని కోల్పోయారు. ఆదాయం లేదు, తనదీ అటవీ గ్రామమే... ఉపాధి అవకాశం లేదు. దీంతో ఆశా కార్యకర్తగా చేరారు నర్సమ్మ. ఇలాగైతే తనలాంటి వారికి ఆమె రక్షను కల్పించడంతోపాటు ప్రభుత్వ పథకాల గురించీ అవగాహన కల్పించొచ్చు అనుకున్నారు. తన విధులను సక్రమంగా నిర్వర్తిస్తూ... కొడుకుని చదివించారు. ప్రస్తుతం అతను అమెరికాలో ఉన్నత చదువులు చదువుతున్నాడు. 'ఎవరో వచ్చి సాయపడరు, నాకోసం, నా బిడ్డకోసం నేనే పోరాటం చేయాలి అనుకున్నా. అయితే నా పని ఇతరులకీ సాయపడటం ఆనందంగా ఉంది' అనే నర్సమ్మ కోరాపుట్ గిరిజన గ్రామాల్లో వైద్య సేవలు అందించడమే కాదు, 25 మంది వెసక్టమీ చేయించుకునేలా ప్రోత్సహించారు. దానికి వాళ్లకి రూ. 2వేలు కూడా ఇస్తోంది. వాళ్లని ఒప్పించినందుకు నాకూ రూ.450 వస్తాయి. అయితే ఇక్కడ నేను డబ్బుల కోసం చేయను. దీన్నో బాధ్యతగా నిర్వర్తిస్తా'ననే నర్సమ్మ తాజాగా ప్రభుత్వం నుంచి పురస్కారాన్ని పొందారు. 'మామూలు వాళ్ల కంటే గిరిజనులతో మాట్లాడటం, వాళ్లని ఒప్పించడమే కష్టం. అయినా ఓపికగా, తనపై నమ్మకం కలిగేలా చేసుకుని మరీ నర్సమ్మ వాళ్లని వెసక్టమీ దిశగా ప్రోత్సహిస్తున్నారన్న కితాబులూ అందుకున్నారామె. ఆమె ప్రయాణం స్ఫూర్తిదాయకమేగా మరి!



# ఆకలేస్తోందా ఒక్క క్షణం ..

నాజూగ్గా ఉండే స్నేహితురాల్ని చూసినప్పుడల్లా... నేనూ తగ్గితే బావుణ్ను అనుకోకుండా ఉండలేం. నచ్చిన డ్రెస్... మన సైజులో దొరకనప్పుడు కలిగే బాధను వర్ణించడమూ కష్టమే. దీనంతటికీ కారణం అధికబరువే అది తిండితో ముడిపడి ఉంటే... నియంత్రించుకోవడం కాస్త కష్టమైన విషయమే. అలాంటప్పుడు ఈ చిట్కాలు పాటించండి.

✦ డైట్ నియంత్రణ కోసమంటూ... ఉదయాన్నే తినాల్సిన అల్పాహారాన్ని మాత్రం దాటేయొద్దు. ఎందుకంటే, రోజువారీ అవసరమయ్యే మీ శక్తికి కీలక విటమిన్లు, ఇతర పోషకాలను ఇదే అందిస్తుంది. అంతేకాదు, టిఫిన్ తినకపోవడం వల్ల... మధ్యాహ్నం ఎక్కువ కెలోరీలు, స్వీట్స్ ఎక్కువగా తీసుకునే ప్రమాదం ఉంది.



✦ లో కెలోరీలు, హై ఫైబర్ పుడ్స్ తీసుకోవాలి. ముఖ్యంగా బియ్యం, చపాతీ, స్వీట్స్, ఫైలూ వంటివి తగ్గించాలి. బెండకాయ, వంకాయ, క్యాబేజీ, బత్తాయి, దానిమ్మ, మొలకెత్తిన గింజలు, గుడ్డులోని తెల్లసొన, లోఫ్యాట్ పాల ఉత్పత్తులను చేర్చుకోవాలి.

✦ కంటికి తక్కువగా కనిపించినప్పుడు కాస్త ఎక్కువ తినే ప్రమాదం ఉంది. అందుకే వీలైనంత చిన్న ప్లేట్లలో తినడానికి ప్రయత్నించండి. ఒకేసారి పెద్ద మొత్తంలో కాకుండా కొద్దికొద్దిగా తినండి. ఇందులో అన్ని పోషక రకాలూ అందేలా ఆహారపదార్థాల ఎంపిక ఉంటే మరింత మంచిది

✦ ఆకలితో సంబంధం లేకుండా తరచూ జంక్‌ఫుడ్, స్వీట్లు వంటివి తినే అలవటుందా? అయితే, అలా అనిపించినప్పుడు ఓ గ్లాసు గోరువెచ్చని నీళ్లను తాగడం, పండ్లూ, నట్స్ వంటివి తీసుకోవడం చేస్తే ఆ ప్రయత్నం మానుకుంటారు. ఇక, కొన్నిసార్లు శరీరం డీ హైడ్రేషన్‌కి గురయినప్పుడు కూడా తినాలన్న కోరిక కలుగుతుంది. దాన్ని నివారించడానికి తగినన్ని నీళ్ల తాగడం తప్పనిసరి. ◻

# తిరుప్పావై

## 1వ పాశురము



మార్గళిత్తింగళ్ మదినిఖైన్ద
నన్నాళాళ్,
నీరాడ ప్పోదువీర్ పోదుమినో
నేరిళైయీర్
శీర్‌మల్‌గుమ్ ఆయ్‌ప్పాడి నెల్వ
ఛ్చిఱుమీర్ కాళ్
కూర్‌వేల్ కొడున్దొళిలన్
నన్దకోవన్ కుమరన్
ఏరార్‌సనద కణ్ణి యశోదై యిళం
శింగమ్
కార్‌మేని చ్చెంగణ్ కదిర్
మతియమ్బోల్ ముకత్తాన్
నారాయణనే నమక్కే
పఱైతరువాన్
పారోర్ పుగళ ప్పడిన్దేలో
రెమ్బావాయ్

భగవంతుని పొందదలచిన వెంటనే అనుకూలమైన మార్గశీర్షమాసము లభించినదే ! పైగా నిండు చంద్రుడు చల్లని కాంతులీను మంచిరోజులు! కృష్ణ విరహము తీర, వ్రత మాడదలచినవారందరూ విచ్చేయుడు. సుందరాభరణ ధారిణులై, గో సంపద, గోవింద గుణ సంపదలు అనుక్షణము పెరుగుచుండెడి గోకులమందు ఆ సంపదలతో తులతూగు బాలికలారా! ఇట్లు చేయబోవు మనకు, వాడియైన బల్లెమును దాల్చి సుతుని రక్షించుటకు హింసలు కూడ చేయ వెనుకాడని నందగోపుని యొక్క నమ్రుడైన పుత్రుడు, సౌందర్యముతో విప్పారిన కళ్ళారగాంచు యశోదమకు సింహకిశోరమునైన నల్లని మేఘము వంటి మేను, ఎఱ్ఱతామరల వంటి నేత్రములు, ప్రియులకు చల్లని చంద్రుని వలె, శత్రువులకు తీక్ష్ణసూర్యుని వలె తోచు దివ్యముఖమండలము గల నారాయణుడే, అతనినే తప్ప ఇతరము కోరని మనకే పఱై అను పేరు కల ఒక వాద్యవిశేషమును (వాయుంచునది) అనుగ్రహించును. ఇది కని లోకులందరునూ సంతోషించునట్లుగ ఈ వ్రతమునాచరింతము రండి!

# ప్రమాద తీవ్రతను తగ్గిస్తుందట !



ఉదయం నిద్రలేచి మంచం మీద నుంచి పాదం కింద పెట్టాలంటేనే భయం. అరికాలు, మడమ విపరీతమైన నొప్పితో జివ్వు మంటుంది. రెండు మూడు గంటలు విలవిల్లాడుతుంది ప్రాణం. దీనికి కారణం ప్లాంటార్ ఫాషియాటిస్, శీతకాలంలో మహిళల్లో ఎక్కువగా కనిపించే సమస్య ఎక్కువసేపు నిల్చొని పనులు చేసే వాళ్లని, వయసు మళ్లిన వాళ్లని వేధిస్తుంటుంది. దీనికి 'ఆషీయూ' జపనీయుల విధానం పరిష్కారమంటున్నారు నిపుణులు. అదేనండి పుట్బాత్... రోజ రాత్రుళ్లు గోరువెచ్చని నీటిలో ఉప్పు, ఎప్సమ్ సాల్ట్ వేసుకుని, 15-20 నిమిషాలు పాదాలు ఉంచమంటున్నారు. దీనివల్ల రక్తప్రసరణ మెరుగై ప్లాంటార్ ఫాషియాటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. సమస్య ఎక్కువగా ఉంటే ఉదయం లేచాక కూడా ఇది చేయొచ్చు. దీనివల్ల బీపీ, ఒత్తిడీ నియంత్రణలో ఉంటాయట. ఈ విధానంలో కార్డియో వాస్కులర్ వ్యాధులు ప్రమాదకరం అని నిపుణులు అంటున్నారు. ప్రయత్నించి చూడండి మరి! ◻

# స్టీల్ సింక్ శుభ్రం చేయాలంటే !



**వాడకాన్ని బట్టి..** మనం రోజూ గిన్నెలు శుభ్రం చేసిన ప్పుడు, కాయ గూరలు కడిగినప్పుడు.. ఎం సింక్‌లో కూడా ఉండి పోవడానికి అవకాశం ఉంటుంది. అందుకే సింకి కూడా శుభ్రం చేసుకుంటూ ఉండాలి.సింక్ వాడకాన్ని బట్టి ఎన్ని రోజులకోసారి చేసుకోవాలి నిర్ణయించుకోవాలి.

**శుభ్రం చేద్దామిలా..!** రసాయనాలతో కూడిన లిక్విడ్వాష్, డిటర్జెంట్లు ఉపయోగించి సింక్ షట్ దాని నాణ్యత దెబ్బతింటుంది. అందుకే సహజసిద్ధంగా తయారుచేసిన పదా చేయడానికే ప్రాధాన్యత ఇవ్వాలి. ఇంట్లోనే ఉండే బేకింగ్ సోడా, వెనిగర్, నిమ్మ తొక్కలు, ఆలివ్ నూనె.. మొదలైనవి ఉపయోగించి సింక్‌లో సులభంగా క్లీన్ ముందుగా సింక్‌లో ఎలాంటి చెత్త లేకుండా చూసుకోవాలి. ఇప్పుడు కొద్దిగా ఒక మెత్తటి స్పాంజ్ సాయంతో సింక్ అంతా వ్యాపించేలా బాగా రుద్ది, కడగాలి. తర్వాత నీటితో శుభ్రం చేసి నిమ్మ లేదా నారింజ తొక్కలతో మెల్లగా రుద్దాలి. ఇలా చేయడం వల్ల సింక్ నుంచి దుర్వాసన రాకుండా, తాజాగా ఎప్పటికీ కొత్తదానిలా మెరిసి పోతూ ఉంటుంది. మళ్లీ నీళ్లతో శుభ్రం చేసి, తర్వాత మెత్తని వస్త్రంపై ఆలివ్నూనె వేసి సింక్ మొత్తం తుడవాలి.

**ఈ జాగ్రత్తలు కూడా:**

● సింక్‌లో బ్లీచ్, క్లోరిన్ వంటి పదార్థాలను ఎక్కువ సమయం ఉంచకూడదు. అలా ఉంచడం వల్ల మెరుపు తగ్గే అవకాశం లేకపోలేదు. ● స్టీల్ లేదా ఐరన్ స్క్రబ్స్ ఉపయోగించడం వల్ల గీతలు పడతాయి. కాబట్టి వాటిని వాడకపోవడమే మంచిది. ●. గిన్నెలు వేసేటప్పుడు వాష్ చేసేటప్పుడు.. నెమ్మదిగా పని చేసుకోవాలి. ● ఉపయోగించిన ప్రతి సారీ నీళ్ల నిల్వ ఉండిపోకుండా చూసుకోవాలి. ఎప్పటికప్పుడు వేడినీళ్లలో మైల్డ్ సోప్ కలిపి వాటితో ఇంకొని శుభ్రం చేయాలి. ◻

# ముగ్గులకు ఆహ్వానం

ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు.
★ ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.
★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.
★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి. ★ ముగ్గులు క్లియర్‌గా, రంగు లతో కనిపించాలి. ★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.



**మా చిరునామా**
ఎడిటర్, 'చెలి' వార్త, నం.396,
లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన,
హైదరాబాద్-80. Gmail:
cheli@vaartha.com

**కృత్రిమ మేధతో రూపొందించిన ముగ్గులు పంపవద్దు**

# 'నువ్వు నాకు నచ్చావ్' రీ రిలీజ్ కి సిద్ధం



ప్రేక్షకులకు విందు భోజనం తిన్నంత ఆత్మ సంతృప్తి. ఇప్పటికి చాలా సార్లు ఈ చిత్రాన్ని వీక్షించినా కూడా ఇంకా బోర్ కొట్టనంత రిపీట్ వేల్యూ ఉన్న కంటెంట్ ఇది. అందుకే 2026 కొత్త సంవత్సరాన్ని ఈ సినిమాతో చిల్ కావడానికి పూర్తి సాంకేతిక హంగులతో 4 కె లో రీ రిలీజ్‌కి సిద్ధం అయ్యింది. ఈ సినిమా అప్పట్లో విదేశాల్లో పూర్తి స్థాయిలో రిలీజ్ కాలేదు. ఆ లోటుని తీర్చడం కోసం కూడా ఈ సినిమా జనవరి 1 న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమా తీస్తున్నప్పుడే నిర్మాత 'స్రవంతి' రవికిశోర్ ఇది ఒక గొప్ప సినిమా అవుతుందనే నమ్మకంతోనే ఉన్నారు. విక్టరీ వెంకటేష్ ని సరికొత్త పంథాలో ఆవిష్కరించిన సినిమా ఇది. 'నువ్వే కావాలి' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత విజయ భాస్కర్ త్రివిక్రమ్ ఫుల్ జోష్ తో చేసిన సినిమా ఇది. అప్పటికే త్రివిక్రమ్‌కి 'మాటల మాంత్రికుడు' అనే ఇమేజ్ వచ్చేసింది. ఇప్పటకీ ఈ సినిమాలోని డైలాగ్స్ మార్మోగుతూనే ఉన్నాయి. నిర్మాత 'స్రవంతి' రవికిశోర్ మాట్లాడుతూ తెలుగు సినిమా చరిత్రలో ఓ మైలురాయి అయిన"నువ్వు నాకు నచ్చావ్" ఇప్పుడు 4కే లో తిరిగి థియేటర్లలోకి వస్తోంది. ఇది కేవలం రీరిలీజ్ కాదు. జనవరి 1, 2026 - కొత్త సంవత్సరాన్ని కుటుంబంతో కలిసి నవ్వులు పూయిస్తూ ప్రారంభించడానికి ఇదే సరైన సమయం

# తెర

## 'రాజా సాబ్' మెలోడీ సాంగ్ రిలీజ్



ఈ నెల 17న విడుదల కానున్న ఫుల్ లిరికల్ సాంగ్ రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్" నుంచి సెకండ్ సింగిల్ 'సహన సహన..' అప్డేట్ వచ్చేసింది. ఈ బ్యూటిఫుల్ మెలోడీ సాంగ్ ప్రోమోను ఈ రోజు రిలీజ్ చేశారు. 'సహన సహన..' ఫుల్ లిరికల్ సాంగ్ ను ఈ నెల 17న సాయంత్రం 6.35 నిమిషాలకు రిలీజ్ చేయబోతు న్నట్లు మేకర్స్ ప్రకటించారు. 'సహన సహన..' సాంగ్ లో ప్రభాస్ కలర్ ఫుల్ ట్రెడిషనల్ కాస్ట్యూమ్స్ తో అల్ట్రా స్టైలిష్ వైబ్ క్రియేట్ చేస్తున్నారు. ఈ సాంగ్‌ను మ్యూజిక్ సెన్సేషన్ తమన్ తన కెరీర్ బెస్ట్ మెలోడీగా కంపోజ్ చేశారు. ప్రభాస్, నిధి అగర్వాల్ లపై చిత్రీకరించిన 'సహన సహన..' పాటలో స్టన్నింగ్ లొకేషన్స్‌లో హైలైట్ గా నిలుస్తున్నాయి.సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న "రాజా సాబ్" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. హారర్ కామెడీ జానర్ లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా "రాజా సాబ్"ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్నారు."రాజా సాబ్" రిలీజ్ కోసం రెబల్ ఫ్యాన్స్‌తో పాటు వరల్డ్ వైడ్ ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# ప్రేక్షకాభిమానుల హృదయాలలో శోభన్‌బాబుది శాశ్వత స్థానం



అయితే నన్ను ప్రోత్సహించింది దాసరి నారాయణరావు, నన్ను సినిమా రంగం లోనికి రమ్మని ఆహ్వానించింది శోభన్ బాబు. నా జీవితంలో ఈ ముగ్గురినీ ఎన్నటికీ మరచిపోలేను. శోభన్ బాబుతో నేను 'ముగ్గురు మిత్రులు' అనే చిత్రం కూడా తీశాను. క్రమశిక్షణకు ఆయన మారుపేరు. ఆయన నుంచి నాలాంటి వారెందరో స్ఫూర్తి పొందారు. మా బ్యానర్ లో తీసిన "అతడు" సినిమాలో ఓ ముఖ్య పాత్ర కోసం ఆయనకు బ్లాంక్ చెక్కు ఇచ్చి నటించమని కోరాను. కానీ ఆయన అంగీకరించలేదు. అందాల నటుడిగా నాకున్న పేరును అలానే కొనసాగించాలంటే ఇతర పాత్రలు ఏవీ చేయకూడ దని నిర్ణయించుకున్నట్టు అప్పట్లో నాకు చెప్పారు" అని అన్నారు. సురేష్ ప్రొడక్షన్స్ అధినేత, నిర్మాత డి.సురేష్ బాబు మాట్లాడుతూ, "1975లో విడుదలైన 'సోగ్గాడు' చిత్రం తమ సంస్థకు మంచి పేరును, డబ్బును తెచ్చిపెట్టింది. సౌండ్ కు సంబంధించి నేటి టెక్నాల జీని ఉపయో గించి ఈ చిత్రాన్ని రీ రిలీజ్ చేయబోతున్నాం. మా సంస్థ చిత్రాలను ఏఐలోకి మార్చే ప్రక్రియను కూడా కొనసాగిస్తున్నాం" అని చెప్పారు. నిర్మాత కైకాల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అప్పట్లో శోభన్ బాబుతో 'అడవి రాజా', 'ఇద్దరు దొంగలు' చిత్రాలను తాను తీశానని, క్లాస్ హీరోగా పేరున్న ఆయనతో మాస్ చిత్రాలను తీసి..హిట్ కొట్టానని చెప్పుకొచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో అట్లూరి పూర్ణ చంద్రరావు, కె.ఎస్.రామారావు, బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, రేలంగి నరసింహా రావు, రాశీ మూవీస్ నరసింహారావు, కె.మురళీమోహనరావు, మాజీ ఎమ్మెల్యే జేష్ట రమేష్ బాబు, అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి చైర్మన్ సుధాకర్ బాబు, కన్వీనర్ సాయి కామరాజు, పూడి శ్రీనివాస్, బి. బాలసుబ్రహ్మ ణ్యం, భట్టిప్రోలు శ్రీనివాస్ రావు, వీరప్రసాద్, విజయ్ కుర్రా రాంబాబు, తెలంగాణ శోభన్ బాబు అభిమానులు తదితరులు పాల్గొని, స్వర్ణోత్సవానికి ప్రేక్షకాభిమాను లందరూ హాజరై, విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.

# 'పతంగ్' ట్రైలర్ ఆవిష్కరణ



ప్రతిష్టాత్మక సంస్థ సురేష్ ప్రొడక్షన్స్ డి.సురేష్ బాబు సమర్పణలో రూపొందుతున్న చిత్రం 'పతంగ్' పతంగుల పోటీతో రాబోతున్న ఈ యూత్‌ఫుల్ కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్' సినిమాటిక్ ఎలిమెంట్స్, రిషన్ సినిమాస్, మాన్‌సూన్ టేల్స్ సంస్థలు ప్రతిష్టాత్మ కంగా నిర్మిస్తున్న ఈ స్పోర్ట్స్ డ్రామా ఈ చిత్రానికి విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మకా,సురేష్ కొత్తింటి, నాని బండ్రెడ్డి నిర్మాతలు. ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. పాపులర్ దర్శకుడు నటుడు గౌతమ్ వాసుదేవ మీనన్, ప్రముఖ సింగర్, నటుడు ఎస్పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రల్లో కనిపించబోతున్నారు. డిసెంబరు 25న ప్రపంచవ్యాప్తంగా చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రం ట్రైలర్‌ను హైదరాబాద్‌లో జరిగిన ఓ భారీ ఈవెంట్‌లో ప్రముఖ దర్శకుడు దేవకట్టా విడుదల చేశారు. ఈసందర్భంగా దేవ కట్టా మాట్లాడుతూ ట్రైలర్ ఎంతోఎనర్జిటిక్, ఎంటర్‌టైనింగ్‌గా అనిపించింది. రమ్య ఈ సినిమాకు వన్ ఆఫ్ ద ప్రొడ్యూసర్ అవ్వడం హ్యాపీగా ఉంది. ఈ ప్రాజెక్ట్‌తో పాటు ఈ సినిమా హీరో ప్రణవ్ సరిగమప నుంచి తెలుసు. ఇదొక కొత్తరకమైన సినిమా. ఈ సినిమా చాలా కష్టపడి తీశారు.

# అమ్మా.. నాకు ఆ అబ్బాయి కావాలి!!

ప్రముఖ మహిళా వ్యాపారవేత్త జి. శైలజా రెడ్డి నిర్మాతగా శివాల ప్రభాకర్ దర్శకత్వంలో!!.. తెలుగు చిత్రసీమలోకి మరో మహిళా నిర్మాత అరంగేట్రం చేస్తున్నారు. ఆమె పేరు "జి. శైలజా రెడ్డి". సీనియర్ దర్శకుడు శివాల ప్రభాకర్ దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం పేరు "అమ్మా... నాకు ఆ అబ్బాయి కావాలి" జి.ఎస్.ఆర్. మూవీ మేకర్స్ పతాకంపై భారీ తారాగణంతో రూపొందుతున్న ఈ చిత్రంతో యువ కిశోరం పవన్ మహావీర్ హీరోగా పరిచయమవుతున్నాడు. సుహాన మేఘశ్రీ హీరోయిన్లు. సీనియర్ నటులు సుమన్,రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. శ్రీలక్ష్మి శైలజ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు!! ఈ చిత్రం ప్రారంభోత్సవం హైదరాబాద్ లోని సారథి స్టూడియో లో అత్యంత ఘనంగా జరిగింది. హీరోహీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి రచనా బాహుబలి వి.విజయేంద్రప్రసాద్ క్లాప్ కొట్టగా... నిర్మాతల మండలి అధ్యక్షులు కె.ఎల్.దామోదర్ ప్రసాద్, దర్శకుల సంఘం అధ్యక్షులు వీర శంకర్ గౌరవ దర్శకత్వం వహించారు.



# 'మిస్టీరియస్' ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది

-జయ్ వల్లందాస్



రోహిత్ హీరోగా అబిద్ భూషణ్ పోలీస్ పాత్రలో నటించిన సినిమా 'మిస్టీరియస్'.రియా కపూర్ , మేఘనా రాజ్ పుత్ నటీనటులుగా మహి కోమటిరెడ్డి దర్శకత్వంలో అశ్లీ క్రియేషన్స్ పై జయ్ వల్లందాస్ నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

ఈ సందర్భంగా మూవీ హైలైట్స్ ను ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో నిర్మాత జయ్ వల్లందాస్ తెలిపారు.నిర్మాత జయ్ వల్లందాస్ మాట్లాడుతూ మా 'మిస్టీరియస్' సినిమా ప్రమోషనల్ కంటెంట్ కు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే హ్యాపీగా ఉంది. నేను యూఎస్ లో ఉంటాను. సినిమా రంగం మీద ఆసక్తితో టాలీవుడ్ కు వచ్చాను. నా స్నేహితుడు మహి కోమటిరెడ్డిని దర్శకుడిని చేయాలనే సంకల్పంతో 'మిస్టీరియస్' చిత్రాన్ని నిర్మించాను. ఈ మూవీ స్టోరీ మహి చెప్పిన వెంటనే నాకు బాగా నచ్చింది. తొలి ప్రయత్నంలో ఒక కథా బలమున్న మంచి సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను నిర్మించడం సంతృప్తిగా ఉంది. మా మూవీ టైటిల్ బాగుందనే రెస్పాన్స్ వస్తోంది. మా సినిమాను ఈ నెల 12నే రిలీజ్ చేయాల్సి ఉంది. అయితే అఖండ 2 రిలీజ్ కారణంగా ఒక వారం ఆలస్యంగా ఈ నెల 19న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. 150 థియేటర్స్‌కు పైగా గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం.

## గ్వాలియర్ కప్ విజేత జైపూర్



**న్యూఢిల్లీ:** జైపూర్ పోలో జట్టు గ్వాలియర్ కప్‌ను గెలుచుకోవడం ద్వారా మరో అద్భుతమైన సీజన్‌ను ముగించింది. ఫైనల్‌లో మేఫెయిర్ పోలోపై 6.5-3 తేడాతో విజయం సాధించింది. ఇది ప్రస్తుత పోలో సీజన్‌లో జైపూర్‌కు ఆరవ టోర్నమెంట్ విజయం. జైపూర్ పోలో ప్రారంభంలోనే ఆధిపత్యం దిశగా కదిలింది. 2.5-0 వద్ద ఓపెనింగ్ చుక్కర్‌ను ముగించింది. లాన్స్ వాట్సన్ చురుకైన పరుగులు, ఆత్మవిశ్వాసంతో ముగింపులతో ఆధిక్యాన్ని నడిపించగా, జైపూర్‌కు చెందిన హెచ్‌హెచ్ మహారాజా సవాయి పద్మనాభ్ సింగ్ మేఫెయిర్ పోలోను మిడ్‌ఫీల్డ్ నుండి ఆటను నిర్దేశించాడు. రెండవ చుక్కర్‌లో మేఫెయిర్ పోలో తిరిగి రావడానికి ప్రయత్నించాడు. అయితే సిద్ధాంత్ శర్మ వారి ఖాతాను తెరిచాడు. కానీ 2.5-1 వద్ద జైపూర్‌కు అనుకూలంగా స్కోరును నిలిపింది. మూడో చుక్కర్‌లో జైపూర్ మ్యాచ్‌పై పట్టును బలోపేతం చేసుకుని ఆధిక్యాన్ని 4.5-1కి పెంచుకుంది. వాట్సన్ తన అద్భుతమైన స్కోరింగ్ ఫామ్‌ను కొనసాగించగా, డినో ధంకర్ కీలక సహకారం అందించాడు. ఫైనల్ చుక్కర్ కూడా ఇదే తరహాలో ఆడింది. జైపూర్ ఆటను వ్యూహాత్మకంగా నిర్వహించి 6.5-3తో తమ స్కోరును పెంచుకుంది. మేఫెయిర్ పోలో కోసం శర్మ సాహసోపేతమైన ప్రయత్నం చేసినప్పటికీ, చివరి దశల్లో జైపూర్ అద్భుతమైన సీజన్ విజయానికి మరో ట్రోఫీని అందించింది. జనరల్ అమర్ సింగ్ కనోటా కప్, సవాయి మ్యాన్ గార్డ్ కప్, చింకారా కప్, కాశ్మీర్ ఛాలెంజ్ కప్ మరియు కోట కప్ గెలుచుకున్న తర్వాత జైపూర్ పోలో జట్టుకు ఈ సీజన్‌లో ఇది ఆరో టైటిల్.

## ఫార్ములా 4 ఛాంపియన్ చందారియా



**న్యూఢిల్లీ:** ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్‌లో భాగమైన ఎఫ్ఐఎ సర్టిఫైడ్ ఫార్ములా 4 ఇండియన్ ఛాంపియన్‌షిప్ మూడవ సీజన్ ఛాంపియన్‌గా షేన్ చందారియా నిలిచాడు. చెన్నైలో జరిగిన రౌండ్ 2లో ఎఫ్ఐఎ ఫార్ములా 4 రేసును గెలుచుకున్న మొదటి కెన్యాగా చరిత్ర సృష్టించాడు. 2025 సీజన్‌లోకి కొత్త అనుభవం ఉన్న రూకీగా అడుగుపెట్టిన కెన్యాకు చెందిన చందారియా తిరుగులేని ఛాంపియన్‌గా నిలిచి టైటిల్‌ను సాధించాడు. ఇది అతని యువ కెరీర్‌లో తొలి ఛాంపియన్‌షిప్ విజయం. పోల్ పొజిషన్‌లో రోజు మొదటి రేసును ప్రారంభించిన టీనేజర్ చందారియా 26 నిమిషాల, 23.059 సెకన్లలో 23 ల్యాప్‌లను పూర్తి చేశాడు. 26:22.674 సమయంతో కిచ్చా కింగ్స్ బెంగళూరుకు చెందిన సాచెల్ రోట్జ్ కంటే అతను రెండవ స్థానంలో నిలిచినప్పటికీ, టాప్ 2 ఫినిషింగ్ టైటిల్‌ను ఖాయం చేసుకుంది. ఫ్రెంచ్‌కు చెందిన రోట్జ్, చందారియా రేస్ 2లో మరోసారి పోటీలో పడ్డారు. 2025 ఇండియన్ ఎఫ్4 ఛాంపియన్‌షిప్‌లో చందారియా మరియు రోట్జ్ వరుసగా మొదటి మరియు రెండవ స్థానాల్లో నిలిచి ఆధిపత్యం చెలాయించారు. మూడవ స్థానాన్ని ఏడుసార్లు ఇండియన్ నేషనల్ కార్టింగ్ ఛాంపియన్ ఇషాన్ మాదేష్ కైవసం చేసుకున్నాడు. భారతీయ వారసత్వం కలిగిన ఈ కెన్యా రైడర్ చందారియా కెన్యా నేషనల్ కార్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆధిపత్యం చెలాయించాడు. 2021లో రూకీ ఆఫ్ ది ఇయర్ గౌరవాన్ని, 2022లో నేషనల్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకున్నాడు.

ఆట

# నేడు మినీ వేలం

## కెకెఆర్ వద్ద కోట్లు.. ముంబయి వద్ద చిల్లర



**న్యూఢిల్లీ:** 2026 ఐపీఎల్ మినీ వేలానికి వేళ అయ్యింది. రాబోయే ఐపీఎల్ సీజన్‌కు ఈ నెల 16న వేలం జరగనుంది. ఈ క్రమంలో ఫ్రాంచైజీలు తమ జట్లలోకి ఉత్తమ ఆటగాళ్లను చేర్చుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే చాలా వరకు ఒప్పందాలు జరిగాయి. ఇక పర్స్ వాల్యూలో కోల్‌కతా నైట్‌రైడర్స్ తొలి స్థానంలో ఉంది. మినీ వేలంలో పాల్గొనేందుకు రూ.64.3 కోట్ల పర్స్ వ్యాల్యూ ఉంది. బ్యాటర్ వెంకటేష్ అయ్యర్‌ను రిలీజ్ చేయడం ద్వారా ఆ జట్టుకు రూ.23 కోట్లు ఒకేసారి యాడ్ అయ్యాయి. అలాగే చెన్నై సూపర్ కింగ్స్ వద్ద రూ. 43.4 కోట్ల పర్స్ వ్యాల్యూ ఉంది. ఈ టీమ్ ఇప్పటికే సంజూ శాంసన్‌ను ట్రేడింగ్ ద్వారా దక్కించుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ వద్దరూ.25.5 కోట్ల పర్స్ వాల్యూ అందుబాటులో ఉంది. ఈ టీమ్‌లో రెండు విదేశీ స్లాట్‌లు మిగిలున్నాయి. లక్నో సూపర్ జైయింట్స్ రూ.22.95 కోట్లు కలిగి ఉంది. అయితే ఈ టీమ్‌లో కేవలం ఆరుగురు ఆటగాళ్ల కోసం మాత్రమే ఖాళీ ఉంది. ట్రేడింగ్ సమయంలో మహమ్మద్ షమీ చేరడం వల్ల ఈ టీమ్ ఇప్పుడు ఫినిషర్, బ్యాకప్ పేసర్ గా విదేశీ బ్యాటర్‌ను చూస్తున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ వద్ద రూ.21.8 కోట్ల కొనుగోలుకు అవకాశం ఉంది. గత సీజన్‌లో ఫాఫ్ డుప్లెసిస్ అలరించగా ఈ సీజన్‌లో తప్పుకున్నాడు. జేక్ ఫ్రేజర్ మెక్‌కిర్క్‌ను కూడా విడుదల చేశారు. ఈ టీమ్‌లో ఇప్పటికే 8 స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. ఇక 2025లో ఐపీఎల్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇప్పుడు అదే ఉత్సాహంతో 2026లోకి అడుగుపెడుతుంది. అయితే కేవలం రూ.16.4 కోట్ల పర్స్ వాల్యూతో మినీ వేలంలో అడుగుపెడుతున్నారు. రాజస్థాన్ రాయల్స్ రూ.16.05 కోట్ల బిడ్‌తో వేలలోకి అడుగుపెడుతోంది. సంజు సామ్సన్‌ను చెన్నై సూపర్ కింగ్స్‌కు ట్రేడ్ చేసిన తర్వాత అదే ట్రేడింగ్‌లో రవీంద్ర జడేజాను జట్టులోకి తీసుకున్నారు. రూ.12.9 కోట్ల పర్స్ వాల్యూతో ఈసారి వేలంలోకి అడుగుపెడుతున్న గుజరాత్ టైటాన్స్ ఇప్పుడు 5 ఖాళీలను భర్తీ చేయాల్సి ఉంది. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్సీలో గత సీజన్‌లో పంజాబ్ కింగ్స్ ఫైనల్‌కు చేరుకుంది. ఇప్పుడు అదే ఉత్సాహంతో ఈసారి ట్రోఫీని దక్కించుకోవాలని ప్రణాళికలు రచిస్తుంది. ఈ టీమ్ వద్ద రూ.11.5 కోట్ల పర్స్ వాల్యూ ఉంది. ముంబయి ఇండియన్స్ ఈ జాబితాలో చివర్లో ఉంది. ఈ జట్టు రూ.2.75 కోట్ల విలువైన పర్స్ కలిగి ఉండగా, ఈ సొమ్ముతో ఐదుగురు ఆటగాళ్లను కొనుగోలు చేయాల్సి ఉంది.

## ఉమన్ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా షఫాలీ



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరిగిన ఒడిఐ ప్రపంచ కప్ ఫైనల్‌లో నిర్ణయాత్మక ప్రదర్శన తర్వాత భారత్ ఓపెనర్ షఫాలి వర్మ నవంబర్ 2025 సంవత్సరానికి ది ఉమెన్ ప్లేయర్ ఆఫ్ ది మంత్‌గా ఎంపికైంది. ఈ మేరకు సోమవారం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించింది. గాయపడిన ప్రతికా రావల్ స్థానంలో ఆలస్యంగా ఎంపికైన షఫాలి దక్షిణాఫ్రికా మ్యాచ్‌లో 78 బంతుల్లో 87 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రపంచ కప్ ఫైనల్‌లో ఒక భారత ఓపెనర్ చేసిన అత్యధిక స్కోరు ఇది. ఆమె దూకుడుగా ఆరంభించడం, భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధానతో కలిసి రికార్డు స్థాయిలో 100 పరుగుల భాగస్వామ్యంతో భారత్ 298/7 స్కోరు సాధించడానికి దోహదపడింది. షఫాలి ప్రభావం ఆమె బ్యాటింగ్‌ను మించిపోయింది. వరుసగా రెండుసార్లు స్ట్రైకింగ్ చేసి సునే లూస్, మారిజాన్ కాప్‌లను అవుట్ చేసి దక్షిణాఫ్రికా జోరును బద్దలు కొట్టింది. షఫాలి ఏడు ఓవర్లలో 236 గణాంకాలతో ముగించింది. కాగా "నవంబర్ నెలలో మహిళా క్రీడాకారిణిగా ఎంపిక కావడం నాకు నిజంగా గౌరవంగా ఉంది. ఈ అవార్డును నా సహచరులు, కోచ్‌లు, కుటుంబం, ఇప్పటివరకు నా ప్రయాణానికి మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ అంకితం చేస్తున్నాను. మేము ఒక జట్టుగా గెలిచాము. ఈ అవార్డుకు కూడా అదే వర్తిస్తుంది" అని షఫాలి సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది.

## స్క్వాష్ ప్రపంచ కప్ ఛాంపియన్‌గా భారత్

**న్యూఢిల్లీ:** భారత స్క్వాష్ జట్టు చరిత్ర సృష్టించి స్క్వాష్ ప్రపంచ కప్ ఛాంపియన్‌గా నిలిచింది. జోష్నా చినప్ప, అభయ్ సింగ్, అనహత్ సింగ్ విజయాల కారణంగా, టోర్నమెంట్ యొక్క ఆధిపత్య చివరి టైలో టాప్ సీడ్ హాంకాంగ్‌ను 3-0 తేడాతో ఓడించారు. ప్రపంచకప్‌లో భారత్ సాధించిన రెండోపతకం ఇది. 2023లో కాంస్య పతకాన్ని సాధించింది. భారత అనుభవజ్ఞురాలు జోష్నాచిన్నప్ప, ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 27వ స్థానంలో ఉన్న కాయి లీతో తలపడటంతో ఈ తొలి మ్యాచ్‌లో టై ప్రారంభమైంది. 39 ఏళ్ల ఆమె తన క్లాస్ మరియు అనుభవాన్ని ప్రదర్శించి నాలుగు ఆటలలో, 7-3, 2-7, 7-5, 7-1 తో మ్యాచ్ గెలిచింది, కాయితో జరిగిన



తన హెడ్‌టుహెడ్ రికార్డును 3-0 కి మెరుగుపరిచి భారత్‌కు ప్రారంభ ఆధిక్యాన్ని ఇచ్చింది. ఆ తర్వాత, భారత నంబర్ 1 అభయ్ సింగ్ తన ప్రత్యర్థి క్వాన్ లావుతో జరిగిన మొదటి పురుషుల సింగిల్స్ మ్యాచ్‌లో కేంద్ర బిందువుగా నిలిచాడు. అభయ్ ప్రత్యర్థిపై వరుస గేమ్‌ల విజయాన్ని (7-1, 7-4, 7-4) సాధించాడు. ఆ తర్వాత, టీనేజర్ అనాహత్ సింగ్ ప్రస్తుత ఆసియా ఛాంపియన్ హో త్జే లోక్‌పై 7-2, 7-2, 7-5 తేడాతో 3-0 తేడాతో విజయం సాధించి, చివరి గోల్ చేసింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.